30-08Pg1exHMNWJQE ONG_30-08Pg1exHMNWJQE.qxd 8/30/2025 12:19 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50

నేతాజీ అస్థికలను భారత్‌కు రప్పించాలి: బోస్ కుమార్తె

9లో

పాట్నాలో బిజెపి, కాంగ్రెస్ బాహా బాహీ


శుక్రవారం పోలవరం వద్ద గోదావరి ఉధృతి


విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరవళ్లు


చందాపురం రోడ్డులో కాజ్‌వేపై పొంగుతున్న నల్లవాగు

## వరద బీభత్సం
# భారీగా పంట నష్టం

ఇంకా ముంపులో కాజ్‌వేలు, రవాణా బంద్

ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ

వాగుల నుంచి వరదనీటితో దెబ్బతిన్న పంటలు

తెలంగాణ, గుంటూరు మధ్య స్తంభించిన రాకపోకలు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు నదులు,ఉపనదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి.ప్రస్తుతానికి వానలు తెరపి ఇచ్చినా అక్కడ కురుస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలు అనుహ్యంగా పంటలు దెబ్బతిన్నాయి.పెసర, మినుము, కంది,పూత దశలో ఉన్న మిర్చి,పత్తి, వేరుశనగా తుడిచిపెట్టుకుని పోయాయి. పొలాల్లో వాన నీరు ఇంకా నిలిచివుంది. ఎన్టీఆర్ ,కృష్ణా,గుంటూరు జిల్లాలో వర్షం నీరును తొలిగించే పరిస్థితి లేకుండా పోయింది.వాగుల నుంచి నీరు ఇంకా పొలాల్లో చేరుతుంది. కృష్ణానది ఎగువ దిగువ వరద నీరుచేరి పంట నష్టం వాటిల్లింది.విజయవాడ-హైదారాబాద్ జాతీయ రహదారిలో వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి.ఈ క్రమంలో జాతీయ రహదారుల అధికృత సంస్థ యుద్ధ ప్రతిపాదికన గతుకులు,గుంతలు సరిచేస్తుంది. విజయవాడ-ఛతీస్‌గడ్ జాతీయ రహదారిలో మైలవరం దగ్గర భారీగా గతుకులు పడి,వాహనాలు వెళ్ళలేని పరిస్థితి.ఈ దారి ఎండ్ల తరబడి గతుకులు పడి వున్నా,ప్రస్తుత వానలకు దారుణంగా దెబ్బతిన్నది, కృష్ణానది ఉప నది మున్నేరుకు వరద ప్రవాహం స్థిరంగానే ఉంది.ఈ నది ముంపుకు భారీగా కూరగాయల తోటలు, ఏటూరు తీరంలో భారీగా పత్తి, మిర్చి, పునాస,అక్కడక్కడ పసుపు దెబ్బతిన్నాయి.నీరు తీసాక మళ్ళీ సాగు ప్రారంభించాల్సిందేనని రైతులు వాపోతున్నారు.నల్లవాగుపై వరద కొనసాగుతుంది. కట్టలేరు కాజ్‌వేపై వరద నీరు తీయలేదు,దాంతో ఎన్టీఆర్, గుంటూరుజిల్లా,తెలంగాణ జిల్లాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసాయి, ఎడతెరిపి లేని వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.శుక్రవారం వానలు తగ్గినా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇంకా తగ్గలేదు.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపిల్లిని వర్షాల కారణంగా జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. చవితి ఉత్సవాలు వర్షాల్లో జరుపుకుంటున్నారు. వర్షాలు నేపథ్యంలో అమలాపురం కలెక్టరేట్‌తో సహా అమలాపురం, రామచంద్రపురం కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. **ఎక్కడికక్కడే చెత్త:** కాకినాడ జిల్లాలోని కేంద్ర పాలిత యానాంలో ఏకధాటిగా పడిన వర్షానికి ప్రధాన రహదారులు, పట్టణంలోని వీధులు, గణేష్ మండపాలు జలమయమయ్యాయి. ఉదయంనుండి చిన్న చిన్నగా ఉన్న వర్షం 12గంటల నుంచి 2 గంటల వరకు >>2



# ప్రపంచం ఆశలు భారత్ పైనే..

ఇండియా అభివృద్ధిలో జపాన్ భాగస్వామ్యం

టోక్యోలో జరిగిన ఇండో-జపాన్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రధాని మోడీ

గాయత్రి మంత్రం పఠిస్తూ మోడీకి స్వాగతం

## జపాన్ పెట్టుబడులు 40 బిలియన్ డాలర్లు పైనే

**టోక్యో, ఆగస్టు 29:** ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం పెరిగిందని, పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా రెట్టింపు అవుతుందని అన్నారు. భారత్ జపాన్ వార్షిక సదస్సు కోసం ఆ దేశంలో పర్యటిస్తున్న ప్రధాని టోక్యోలో ఇండియా జపాన్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్నారు. జపాన్ వ్యాపార దిగ్గజాలు హాజరైన ఆ సదస్సుకు మోడీని, జపనీయులు గాయత్రి మంత్రం పఠిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాన మంత్రి భారత్ జపాన్ మధ్య లోతైన భాగస్వామ్యాన్ని ప్రస్తావించారు. భారత అభివృద్ధి ప్రయాణంలో జపాన్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. మెట్రోలు, సెమీకండక్టర్స్, స్టార్టప్‌లు, మాన్యుఫక్చరింగ్‌లు ఇలా అనేకరంగాల్లో తోడ్పాటు అందించిందన్నారు. ఇప్పటికే జపాన్‌సంస్థలు భారత్‌లో 40బిలియన్ డాలర్లకన్నా ఎక్కువ పెట్టు బడులు పెట్టినట్లు చెప్పారు. భారత్‌లో ఆర్థిక, రాజకీయ స్థిరత్వం నెలకొందన్న మోడీ ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతోందని వివరించారు. >>2



# ఉరకలేస్తున్న గోదావరి ఉపనదులు..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:** అల్పపీడన ప్రభావంతో ఎగువన కురు స్తున్న వర్షాలకు గోదావరికి భారీగా వరదనీరు చేర డంతో గోదావరి ఉపనదులు >>2



# వచ్చేస్తోంది బుల్లెట్ రైలు

హైదరాబాద్-చెన్నై కారిడార్ వయా సిఆర్డీయే మీదుగా అమరావతికి రైలు

ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి మీదుగా బుల్లెట్ రైళ్ళు దూసుకువెళ్తాయి. ఈ రైళ్ళు పరుగులు పెట్టేందుకు వీలుగా హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్‌నిర్మాణం చేపట్టనున్నారు. దీని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఇది సీఆర్డీయే >>2

## 2.4 ట్రిలియన్ డాలర్ల
# ఆర్థిక వ్యవస్థ సర్కార్ లక్ష్యం

నాలెడ్జ్ ఎకానమీలో చార్టర్డ్ అకౌంటెంట్లు భాగస్వాములు కావాలి

ఎఐ విప్లవంతో ఎన్నో అవకాశాలు, ఈజ్‌ఆఫ్ లివింగ్‌కు ప్రాధాన్యత: మంత్రి లోకేష్


శుక్రవారం విశాఖలో అర్థసమృద్ధి-2025ను ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

**విశాఖపట్నం, ప్రభాతవార్త:** దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎపిలోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2047నాటికి 2.4ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నది మా లక్ష్యం. ఈ ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కంట్రి బ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఐసిఎఐ (Institute of Chartered Accountants of India) ఆధ్వర్యాన అర్థసమృద్ధి-2025 పేరిట వైజాగ్ కన్వెన్షన్స్‌లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయి, ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం >>2



## విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్లు

బస్సులను జెండా ఊపి ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ - హాప్ అఫ్‌డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటలపాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. టికెట్ ఛార్జీ రూ. 500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250/లకే 24 గంటల పాటు హాప్ ఆన్ -హాప్‌ఆఫ్ బస్సులో >>2

# సమష్టిగా సైబర్ నేరాల కట్టడి

తీరప్రాంత భద్రత పటిష్టతపై దృష్టి

దక్షిణ భారత ఐపిఎస్ అధికారుల సమావేశంలో పలు తీర్మానాలు




**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తీవ్రమవుతున్న సైబర్‌నేరాలు, ఆర్థిక మోసాల నియంత్రణపై పోలీసుశాఖ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని అన్ని రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త సూచించారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసుయంత్రాంగం ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని అన్నారు. మరీ ప్రధానంగా సహకార ఫెడలరిజం ద్వారా >>2



## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

జంట హత్యల కేసు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి సోదరులకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.జంట హత్య కేసులో రామకృష్ణా రెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్య ఘటనలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏ6 ,వెంకట్రామిరెడ్డి ఏ7 నిందితులుగా ఉన్నారు. ఈ ఘటనలో పిన్నెల్లి సోదరుల పాత్ర ఉందని పోలీసుల తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపించారు. హత్య ఘటనలో పిన్నెల్లి సోదరుల కుట్ర, ప్రోద్భలం ఉందన్నారు. >>2


శుక్రవారం విశాఖ పర్యటనలో భాగంగా రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన డి.సిఎం పవన్, తదితరులు

'రుషికొండ' నుంచి టూరిజానికి
# లబ్ధి చేకూర్చాలి

ఆదాయ మార్గాన్ని వెతకాలి: డి.సిఎం పవన్

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** విశాఖ పర్యటనలో ఉన్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను పరిశీలించారు. జనసేనకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది పోద్ది ఇదే నిదర్శనం >>2



## రక్తహీనత నివారణలో రాష్ట్రానికి జాతీయ స్థాయి ప్రథమ స్థానం

మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రక్తహీనత (ఎనీమియా)నివారణ చర్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది. ఆరునెలల శిశువునుంచి చిన్న పిల్లలు, యువత, గర్భిణులు, బాలింతల్లో >>2

రూ.2,600 కోట్లతో విజయవాడ-బందరు మధ్య
# 6లేన్ల రహదారి నిర్మాణం

మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైనందుకు శుక్రవారం ఉదయం నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు గిడుగు వెంకట రామమూర్తి పంతులుజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర మంత్రి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిడుగు తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవలను వారు కొనియాడారు.మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆడబిడ్డల్లో చైతన్యం తెచ్చి, మహిళలకు పద్మావతి విశ్వవిద్యాలయం నెలకొల్పి, రిజర్వేషన్లు, ఆస్తి హక్కును కల్పించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఆడబిడ్డలను మరింత ముందుకు తీసుకుపోయిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుం దన్నారు. డ్వాక్రా సంఘాలను పెట్టడం, సాఫ్ట్వేర్ రంగంలో మహిళలకు ప్రోత్సహించి విదేశాలకు పంపడం, ఆడబిడ్డలు ఇబ్బంది పడ కుండా దీపంపథకం కింద సంవత్సరానికి >>2


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర



శుక్రవారం టోక్యోలో ప్రధాని మోడీకి ఓ ఆలయ పూజారి 'దరూమా డాల్'ను కానుకగా అందిస్తున్న దృశ్యం

## ప్రధానిమోడీకి 'దరూమా డాల్' బహుమతి!

**టోక్యో, ఆగస్టు 29:** భారత్‌జపాన్ వార్షిక శిఖరాగ్రసదస్సులో పాల్గొనేందుకు ప్రస్తుతం జపాన్ రాజధాని టోక్యోలో ఉన్న ప్రదాని మోడీకి ఒక ఆలయ పూజారి 'దరూమా డాల్'ను కానుకగా అందించారు. జపాన్ సాంప్రదాయంలో అదృష్టం పట్టుదలకు చిహ్నంగా భావించే ఈ బొమ్మను ఇరుదేశాలమధ్య సుహృద్భావానికి ప్రతీకగా అందించినట్లు తేలింది. జపాన్ సాంస్కృతిక చిహ్నాల్లో దరూమా డాల్‌కూడా ఒకటి. అదృష్టం, పట్టుదల, స్థిరత్వానికి ప్రతీకగా ఈ బొమ్మ ఉంటుంది. గుండ్రటి ఆకారంలో కనిపించే ఈ ప్రతిమ ప్రకాశవంతమైన రంగులో ఉంటుంది. చాన్‌బద్ధమత స్థాపకుడిగా పేర్కొంటున్న బోదిధర్మ ఆధారంగా రూపొందించారని చెపుతారు. దాన్ని నెట్టినా నిటారుగా నిలబడటం దీని లక్షణం. ఇందుకు అనువైన బరువులోనే రూపొందిస్తారు. ఏడుసార్లు కిందపడినా ఎనిమిదోసారి లేచి నిలబడాలనే అర్థం వచ్చే ఓ జపనీస్ సామెతను ఈ బొమ్మ ప్రతిబింబిస్తుందని జపనీయులు భావిస్తారు. ఈప్రతిమను కొనుగోలుచేసినపుడు దాని రెండుకళ్లు తెలుపురంగులోనే వదిలేసి ఉంటాయి. కొనుగోలుచేసిన వ్యక్తిఏదైనా కోరిక లేదా లక్ష్యం నిర్దేశించుకుంటే తొలుత ఆ బొమ్మ ఎడమ కన్నును నల్లటిసిరాతో నింపాలి. ఆకోరిక లేదా లక్ష్యం నెరవేరినపుడు మాత్రమే కుడికన్నును సిరాతోపూర్తిచేయాలి. దీనివల్ల నిబద్ధత లక్ష్యఛేదనకు సజీవ సాక్ష్యంగా ఈప్రతిమ నిలుస్తుందనిభావిస్తారు. కుటుంబాలు, వ్యాపారులుతోపాటు రాజకీయ నేతలుకూడా తమ అభివృద్ధికి చిహ్నంగా దరూమా డాల్‌ను ఉపయోగిస్తారు.

# ఆర్థిక వ్యవస్థ సర్కార్ లక్ష్యం

>> అత్యధికంగా లబ్ధిపొందింది, అదేతరహాలో ప్రస్తుతం ఎఐ విప్లవంతో లబ్ధిపొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక సమాచారం కోసం ఎఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఎఐ టూల్‌ను ఉపయోగిస్తాం. ఎఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తున్నాం ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు!! కృష్ణా జిల్లాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం. దితి లు (చార్టర్డ్ అకౌంటెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందించాలి. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి. సిఎలు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసడర్‌గా నిలవాలన్నారు. టారిఫ్ వార్ కారణంగా భారత్ నష్టపోకుండా కొత్త మార్కెట్లను అన్వేషించాలి. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తూ మనమిత్ర ద్వారా 700రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. పరిపాలన వ్యవహారాల్లో ఎఐ వినియోగానికి సంబంధించి టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం చేసుకున్నాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మేం ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులో చేరి మీవంతు సూచనలు, సలహాలు అందించాలన్నారు. ప్రస్తుత శాసనసభలో 50శాతం మంది కొత్తవారు, మంత్రివర్గంలో కూడా 17మంది కొత్తవారే. ఆంధ్రప్రదేశ్ ను నెం.1గా తీర్చిదిద్దేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రాభివృద్ధిలో సిఎలు ప్రముఖ పాత్ర పోషించాలి. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసేందుకు ఐసిఎఐ చొరవచూపాలి. సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు...మీరు కేవలం రికార్డు కీపర్లు మాత్రమే కాదు... భారతదేశ నిర్మాణ రూపశిల్పులు. విశ్వసనీయమైన గణాంకాలు ఉన్న దేశం అన్నివిధాల అభివృద్ధి సాధిస్తుందన్నారు. సంపదను పరిరక్షి ంచడమే కాదు దానిని సృష్టించే మార్గాలను అన్వేషించాలన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శకత, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోంది. ఐటి, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రాభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. రాబోయే నాలుగేళ్లలో విశాఖనగరం రూపురేఖలు మార్చేసి మీ రుణం తీర్చుకుంటామని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసిఎఐ ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ళ సుబ్బారావు,ఐసిఎఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు అందవరపు శ్రీధర్, రామానాయుడు, పట్నాల లోకేష్,ఉజ్వల, లీలా వరప్రసాద్, గురుమూర్తి, రాంబాబు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు.

# భారీగా పంట నష్టం

>> ఏకధాటిగా కురవడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. జనాలు ఇంటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేకుండా ఉండడంతో తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు.అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు స్తంభించాయి. పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఇనుపతీగల వద్ద కొండచరియ విరిగిపడింది. కొండచరియలు విరిగి పడటం వల్ల గిన్నెలకొట్ట -ఇనుపతీగల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.వాటిని పునరుద్ధరించే పనిలో అధికార యంత్రాంగం పడింది.హుకుంపేట మండల కేంద్రంలో ఓ భారీ వృక్షం పాఠశాలపై పడింది.విద్యార్థులు సెలవు కారణంగా ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మారేడుమిల్లి మండలం బొడ్లంక వద్ద పెళ్లిరేవు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాదాపు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెదబయలు మండలం కిమిడిపల్లి పంచాయతీ వద్ద గేదెగడ్డ పొంగి ప్రవహిస్తోంది. మెట్ట,మాగాణి,వాణిజ్య పంటలకు అనుహ్యంగా దెబ్బతగిలింది.ఎన్నడు లేని రీతిలో ఈ ఖరీఫ్ ఆరంభంలో పునాసను వానలు కారణంగా కొల్పోయిన రైతులు, అనుహ్యంగా మరో పర్యాయం వర్షాలు భారీగా కురవడంతో ఢీలా పడ్డారు.అరటి తోటలు దారుణంగా దెబ్బతిన్నాయి.తమలపాకు,కూరగాయ తోటలు,మిర్చి.పత్తి దారుణంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల మేరకు ఉమ్మడిజిల్లాలో 2000హెక్టారుల్లో మెట్ట,వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. మొక్కజొన్న వేరుశనగ తుడిచి పెట్టుకుని పోయాయి.గుంటూరు జిల్లాలో 300 హెకార్డుల్లో పంట నష్టం జరిగిందంటున్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో మాగాణి,చెరకు దెబ్బతిన్నాయి. ఉత్తరాంధ్రలో దాదాపు అన్ని రకాల పంటలకు నష్టం వాటిల్లింది.కృష్ణా,గోదావరి ఉమ్మడి జిల్లాల్లో వరదల ప్రభావం ఆక్వారంగంపై తీవ్రంగా ఉంది.

**తగ్గుముఖం పడుతున్న వరద:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ నిన్న మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు. తాజాగా శుక్రవారం కృష్ణానది వరద ప్రవాహం తగ్గటంతో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం బ్యారేజ్‌లోకి 3,94,790 క్యూసెక్కుల నీరు వచ్చిందని తెలిపారు. ఈ వరద నీటిని నియంత్రించేందుకు ప్రకాశం బ్యారేజ్‌లోని 66 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 2.95, ఔట్ ఫ్లో 3.37 లక్షల క్యూసెక్కులు, నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.52, ఔట్ ఫ్లో 2.47 లక్షల క్యూసెక్కులు, పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 2.29, ఔట్ ఫ్లో 2.10 లక్షల క్యూసెక్కులు, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 3.94 లక్షల క్యూసెక్కులు, ధవళేశ్వరం వద్ద ఇన్ ఔట్ ఫ్లో 6.59 లక్షల క్యూసెక్కులుగా ఉన్నట్లు ఎండీ ప్రఖర్ జైన్ చెప్పుకొచ్చారు. భద్రాచలం వద్ద ప్రస్తుతం 35.3 అడుగుల నీటిమట్టం, కూనవరం వద్ద 17.06 మీటర్లు, పోలవరం వద్ద 11.45 మీటర్లు నీటిమట్టం ఉన్నట్లు తెలిపారు. భారీ వర్షాలు, నదుల ప్రవాహం దృష్ట్యా వినాయక నిమజ్జనాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎండీ ప్రఖర్ జైన్ సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెరుగుతున్న గోదావరి, కృష్ణా నదుల ప్రవాహం నేపథ్యంలో నది పరివాహక ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు.. ఏదైనా.. సమస్య ఉంటే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే.. అటవీ ప్రాంతాల ప్రజలు వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఆయన వెల్లడించారు.

## ఉరకలేస్తున్న గోదావరి ఉపనదులు..

>> గౌతమి, వైనతేయ, వశిష్టలు వరద నీటితో ఉరకలెత్తి ప్రవహిస్తున్నాయి. వీటి ప్రభావంతో కోనసీమ మరోసారి వరద గుప్పెట్లో చిక్కుకోనుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గంలో ఈ ఏడాదిలో మూడోసారి వరద పోటు తొంగి చూస్తోంది. దీంతో పశ్చిమగోదావరి జిల్లా కనకాయలంక, కోనసీమ జిల్లా చాకలిపాలెం కాజ్వేల పైకి వరద నీరు చేరడంతో లంక గ్రామాల వాసులు పడవలపై ప్రయాణం సాగిస్తున్నారు. మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్వే,అయినవిల్లి మండలం ఎదురు బిడియం కాజ్వేల పైకి వరద నీరు చేరేందుకు సిద్ధంగా ఉంది.

# ప్రపంచం ఆశలు భారత్‌పైనే..

>> ప్రభుత్వపరంగా పారదర్శకమైన విధానాలను అవలంభిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ మార్కెట్లు భారీ రాబడిని అందిస్తున్నాయని, తమకు బలమైన బ్యాంకింగ్ రంగం, 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని వివరించారు. అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ, ఆటోసెక్టార్‌లో రెండు దేశాలు మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోడీ సూచించారు. జపాన్ ఓ టెక్ పవర్‌హౌస్, భారత్ ప్రతిభకు కేంద్రమని ప్రధాని మోదీ అన్నారు. ఈ రెండు కలిసిపోతే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించగలవని పేర్కొన్నారు. ఏఐ, సెమీకండక్టర్, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారతదేశం సాహసోపేతమైన, ప్రతిష్టాత్మకమైన చర్యలు తీసుకుంది. జపాన్ సాంకేతికత, భారతదేశ ప్రతిభ కలిసి పనిచేస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించగలవు. 2030వరకు 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తి, 2047 కల్లా 100 గిగావాట్ల అణువిద్యుత్ సాధనను లక్ష్యంగా భారత్ నిర్దేశించుకుంది. సోలార్ సెల్స్ అయినా, గ్రీన్ హైడ్రోజన్ అయినా భాగస్వామ్యం కోసం అపార అవకాశాలు ఉన్నాయి. స్వచ్ఛ ఇంధనం, పర్యావరణ అనుకూల భవిష్యత్తుపై సహకారం కోసం జాయింట్ క్రెడిట్ మెకానిజంపై భారత్‌జపాన్ ఒక ఒప్పందంపై సంతకం చేశాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. జపాన్ ఆధునిక సాంకేతికత, భారత ప్రతిభ కలిస్తే రెండు దేశాలు ఆర్థిక సంబంధాలు విస్తృతంగా అభివృద్ధి చెందుతాయని జపాన్ ప్రధాని షిగెరూ ఇషిబా అన్నారు. అనేక జపాన్ కంపెనీలు మేక్ ఇన్ ఇండియాలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ సహకారం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. నేడు సంతకం చేసిన కొత్త ఒప్పందాలు జపాన్ భారత్‌లో పెట్టు బడులు పెంచాలన్న సంకల్పానికి నిదర్శనం.ఇది రెండుదేశాలపై ఆధారపడి ఉన్న బలమైన సరఫరా గొలుసును నిర్మిస్తున్నట్టు స్పష్టం చేస్తోందని అన్నారు. జపాన్ ప్రధాని ఇషిబా ఆహ్వానం దాదాపు ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోడీ ఈపర్యటనకు వచ్చారు.

# వచ్చేస్తోంది బుల్లెట్ రైలు

>> మీదుగా వెళ్ళనుంది. కర్నూలు,నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా కూడా బుల్లెట్ రైళ్ళు పరుగులు పెట్టేలా హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండింటి నిర్మాణంతో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ చిత్రమే మారిపోనుంది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్ళు నడిపేందుకు కేంద్రం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తుండగా,ఇందులో ఏపీ మీదుగా హైదరాబాద్-చెన్నై ,హైదరాబాద్-బెంగుళూరు కారిడార్లకు చోటు కల్పించారు. ఈ రెండు కారిడార్ల లోనూ హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కి.మీ. కామన్‌గా ఉండనుంది. అక్కడి నుండి చెన్నై,బెంగుళూరు వైపు వేర్వేరు కారిడార్లు ఉంటాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 744.57 కి.మీ.,839.5 కి.మీ.,749.5 కి.మీలతో మూడు ఎలైన్‌మెంట్ల్‌ను పరిశీలించి, ఇందులో 744.5కి.మీ ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఖరారు చేశారు.ఇందులో తెలంగాణాలో ఆరు,ఏపీలో ఎనిమిది,తమిళనాడులో ఒక స్టేషన్ నిర్మిస్తారు ఇది హైదరాబాద్ పరిధిలోని...హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ రైలు కారిడార్ నుంచి మొదలై శంషాబాద్,నార్కట్‌పల్లి,సూర్యాపేట,ఖమ్మం,కోదాడ మీదుగా వచ్చి సీఆర్డీయే మీదుగా గుంటూరు వైపు వెళ్తుంది.అక్కడ నుండి చీరాల వైపు వెళ్ళి విజయవాడ-చెన్నై రైల్వేలైన్‌కు సమాంతరంగా చెన్నై వెళుతుంది.తెలంగాణలో 236.48కి.మీ.,ఏపీలో448.11 కి.మీ.తమిళనాడులో 59.98 కి.మీ. వెళ్తుంది.ఇది నేరుగా చెన్నైకి కాకుండా తిరుపతి మీదుగా వెళ్ళేలా ఎలైన్‌మెంట్‌లో మారిస్తే తిరుపతి వెళ్ళే వారికి ప్రయోజనకరమనే చర్చ వచ్చింది.గూడూరు నుంచి తిరుపతి మీదుగా చెన్నై వెళ్ళేలా మారిస్తే...కారిడార్ పొడవు మరో 53.5కి.మీ. పెరగనుంది. అప్పుడు నాయుడుపేట,తడలు ఈ పరిధిలో ఉండవు.ఈ ప్రాజెక్ట్‌లో రెండు వరసల లైన్(డబుల్ ట్రాక్),లూప్‌లైన్లు,సైడింగ్స్ కలిపి మొత్తం 1419.4కి.మీట్రాక్ నిర్మించాలి.హైదరాబాద్-బెంగుళూరు హైవేకి సమాంతరంగా. లైన్ ఉంటుంది, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్‌రైలు కారిడార్‌కు 576.6కి.మీ.,558.2 కి.మీ.,621.8 కి.మీతో మూడు ఎలైన్‌మెంట్‌లు పరిశీలించారు. ఇందులో 576.6 కి.మీ.ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఎంపిక చేశారు. ఇదిచాలా వరకు ప్రస్తుతమున్న హైదరాబాద్-బెంగుళూరు హైవేకి సమాంతరంగా వెళ్తుంది. తెలంగాణలో 4,ఏపీలో 6,కర్ణాటకలో 3స్టేషన్లు నిర్మిస్తారు.శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ సమీపంలో కియా పరిశ్రమ,అనుబంధ పరిశ్రమలు ఉండటంతో అక్కడ దుద్దేబండ వద్ద స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు.ఇందులో తెలంగాణలో 218.5కి.మీ.,ఏపీలో 263.3కి.మీ.,కర్ణాటకలో 94.80 కి.మీ. మేర ట్రాక్ నిర్మిస్తారు.హైదరాబాద్-అమరావతి-చెన్నై,హైదరాబాద్-బెంగుళూరు మధ్య బుల్లెట్ రైళ్ళ కారిడార్లు పూర్తయ్యి.బెంగుళూరు-చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు ప్రాజెక్టులు అందు బాటులోకి వస్తే హైదరాబాద్,అమరావతి,చెన్నై,బెంగుళూరునగరాల మధ్య బుల్లెట్ రైళ్ళ చతుర్భుజి వచ్చినట్లు అవుతుంది. దీనివల్ల ఈ నగరాల మధ్య గంట నుంచి రెండు గంటల్లోనే చేరుకునే అవకాశం కలగనుంది.

## రుషికొండపై మంత్రివర్గ ఉప సంఘం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలోని రిషికొండలో గత ప్రభుత్వం నిర్మించిన రిసార్ట్ వినియోగానికి అధ్యయనం చేసి, సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ ఉపసంఘంలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని నియమించారు. పర్యాటక, యూత్ అడ్వాన్స్‌మెంట్, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మంత్రి వర్గ ఉపసంఘానికి కన్వీనరుగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 6లేన్ల రహదారి నిర్మాణం

>> 3 ఉచిత గ్యాస్ సిలిండర్ ల సరఫరా, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు., తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 68 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద రాష్ట్రంలో ఉన్న బస్సులలో 74 బస్సులను కేటాయించారని, చిన్న చిన్న పనులు చేసుకునే మహిళలు రూ.1500 నుంచి రూ.2000 నెలవారీ ఖర్చులు ఆదా కావాలని, ఆ డబ్బులు వేరే విధంగా ఉపయోగించుకోవాలన్నారు గతంలో మచిలీపట్నం -విజయవాడకు నాలుగు వరుసల జాతీయ రహదారిని నిర్మించేందుకు కృషి చేశామన్నారు. అలాగే నేడు మచిలీపట్నం -విజయవాడకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించేందుకు కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీతో మాట్లాడామన్నారు.రూ. 2600 కోట్ల వ్యయంతో ఆ రహదారి మంజూరు చేయడం జరిగిందన్నారు. మచిలీపట్నం నుండి రేపల్లె వరకు 45 కిలోమీటర్ల రైల్వే లైన్ పొడిగింపు కార్యరూపం దాల్చిందని, ఇందుకోసం 3 నెలల క్రితం కేంద్ర మంత్రితో మాట్లాడామని అన్ని ప్రయత్నాలు చేశామని 2 సంవత్సరాలలో పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే లైన్ కోసం పోరాటం చేసిన బందరు నివాసి కొక్కిలిగడ్డ కోదండరామయ్య నేడు చనిపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. రాష్ట్రంలో 10,500 బస్సులు ఉండగా అందులో 75 8,500 బస్సులను మహిళల కోసం ఉచిత బస్సు పథకానికి కేటాయించామన్నారు. అనంతరం మహిళా లబ్ధిదారులకు మంత్రివర్యులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఆర్టిసి ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిఎం పెద్దిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు అనిత, సమతాకీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు గొర్రెపాటి గోపీచంద్, రొండి కృష్ణ,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథ్, పలువురు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

>> నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారన్నారు. హత్య ఘటనలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్‌లో మాట్లాడారని, వాటికి సంబంధించి సాంకేతిక ఆధారాలున్నాయన్నారు. సర్పంచ్ పదవికి పోటీ చేస్తే తాము మద్దతిస్తామని ఏ1 నిందితుడికి పిన్నెల్లి సోదరులు హామీ ఇచ్చారన్నారు. వాస్తవాలను వెలికి తీయాలంటే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలను కస్టడీలోకి తీసుకొని విచారించాల్సి ఉందన్నారు. బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయాలని కోరారు. ఫిర్యాదు దారుడు తోట ఆంజనేయులు తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను పగలగొట్టిన చరిత్ర పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గండ్లపాడు గ్రామంలో 2022లో చోటు చేసుకున్న ఓహత్య కేసులో పిటిషనర్ల పాత్ర ఉందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎఫ్ఐఆర్ లతో పేర్లు లేకుండా చేసుకున్నారన్నారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సార్వత్రిక ఎన్నికల తర్వాత పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయండి అని కోరారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసులో పిటీషనర్లలను ఇరికించారని పిటీషనర్ల తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న అనంతరం పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## రక్తహీనత నివారణలో రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం

>> రక్తహీనత తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా తీసుకున్న చర్యలతో ఏపీకి జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు లభించింది.జాతీయ స్థాయిలో తొలి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే,జూన్‌నెల (తొలి త్రైమాసికం)ల్లో రక్తహీనత నియంత్రణకు రాష్ట్ర ప్రభు త్వాలు, కేంద్రపాలిత రాష్ట్రాలు తీసుకున్న చర్యలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సమీక్షించింది.ఐఎఫ్ ఏమాత్రలు, సిరప్ పంపిణీ ప్రాతిపదికన రాష్ట్రాల వారీగా ర్యాంకులను ప్రకటిం చింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు లభించాయి.



శుక్రవారం తిరుపతిలో జరిగిన సదస్సులో పాల్గొన్న దక్షిణభారత ఐపిఎస్ అధికారులు

# సమష్టిగా సైబర్ నేరాల కట్టడి

>> తీరప్రాంత భద్రతను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రధాన మౌళిక సదుపాయాలు కల్పించుకుని తీరప్రాంత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిద్దామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలమేరకు ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఆర్‌పిసిసి)సమావేశం తిరుపతిలో శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. తెలుగురాష్ట్రాల డిజిపిలు, అదనపు డిజిలతోబాటు తమిళనాడు, కర్నాటక, కేరళ, కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ,లక్షద్వీప్, పుదచ్చేరిలకు చెందిన సీనియర్ పోలీసు అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, సిబిఐ, ఎన్ఐఎ,ఎన్‌సిబి, ఇడి,ఎఫ్ఆర్ఆర్ఒ, ఐడి,డిఆర్ఐ,ఐ4సిలకు సంబంధించిన పోలీసు అధికారులు, అనంతపురం రేంజి డిఐజి షీముషి భాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి డిజిపి హరీష్‌కుమార్‌గుప్త మాట్లాడుతూ పోలీసు నేర కేసులకు సంబంధించి విచారణ,దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేయడానికి ఫోరెన్సిక్ పరిశోధనలు ప్రాధాన్యత ఉందన్నారు. నేడు సమాజంలో ప్రజలను అమాయకులను పీడిస్తున్న సులభంగా మోసంచేస్తున్న సైబర్ నేరస్థులు, మోసాలపై పోలీసుశాఖ సాంకేతికతను వినియోగించుకుని ప్రజలకు న్యాయం చేయడంతోబాటు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. పలు రకాల నేరాలపై అంతర్‌రాష్ట్రంలోని పోలీసు అధికారులు సమన్వయంగా సమాచారాన్ని అందిపుచ్చుకుని పనిచేయాలని, అప్పుడు అనుకున్న ఫలితాలను రాబట్టవచ్చన్నారు. దక్షిణభారతదేశంలో ఎదుర్కొంటున్న సవాళ్ళను పోలీసుశాఖ ధీటుగా పనిచేయాలన్నారు. అనంతరం ఆయా రాష్ట్రాల డిజిపిలు తమతమ రాష్ట్రాల పరిధిలో నేరాల కట్టడి, నేరస్థులకు చెక్ పెట్టడం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి సమావేశాల ద్వారా భవిష్యత్తులో రాష్ట్రాల మధ్య సహకారం మరింత బలోపేతం అవుతుందని ,ప్రజల భద్రత పట్ల స్వస్థత,పరిరక్షణలో సమగ్ర ఫలితాలు సాధ్యమవుతాయని డిజిపి గుప్త తెలిపారు. ఈ సమావేశంలో కేరళ డిజిపి రావాడ చంద్రశేఖర్, పుదుచ్చేరి కేంద్రపాలిత డిజిపి శాలినీసింగ్, 8మంది అదనపు డిజిపిలు, 9మంది ఐజిలు, 12మంది డిఐజిలు,16మంది ఎస్పీలు పాల్గొన్నారు.

# విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్లు

>> పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు.మహిళలకు సురక్షిత నగరంగా విశామహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, టూరిజం శాఖ మాత్యులు కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై లోకేష్ హామీ

**మధురవాడ, ఆగస్టు 29:** వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ భూ కేటాయింపు దస్త్రంలో దొర్లిన పొరపాటు సరి చేస్తామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మధురవాడ వి కన్వెన్షన్‌లో ఫిల్మ్ నగర్ ప్రతినిధులు శుక్రవారం లోకేష్‌ను కలిశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ విశాఖ రావాలనే ఉద్దేశంతో 2015లో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని చెప్పారు. తిమ్మాపురం రామానాయుడు స్టూడియో వద్ద 5ఎకరాల భూమిని లీజు పద్ధతిన ఏడాదికి రూ.10లక్షలకు కేటాయించారు. అయితే లీజు గడువును ఆ ఉత్తర్వుల్లో ఎక్కడా పేర్కొనకపోవడంతో సాంకేతక సమస్య వచ్చింది. దీనిపైభీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇప్పటికే తనతో మాట్లాడారని లీజు గడువును నిర్దేశిస్తూ 5 ఎకరాల భూమిని కేటాయిస్తామని లోకేష్ ప్రకటించారు. లోకేష్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు చంద్రమోళి ప్రసాద్ (కిన్ను), కోశాధికారి బాలాజీ, కమిటీ ప్రతినిధులు శ్రీహరి, హరివర్మ ఉన్నారు.

# లబ్ధి చేకూర్చాలి

>>అన్నారు. సంవత్సరానికి 7కోట్లు రాష్ట్రానికి ఆదాయం వచ్చే రుషికొండపై కోటి రూపాయలు కేవలం కరెంటుకే వెచ్చించే స్థితికి తెచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్యాలెస్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయిని తెలుగుదేశం, జనసేన పార్టీలు గతంలో ఆరోపణలు చేశాయన్నారు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భవనంలోని బెడ్‌రూమ్స్ బాత్‌రూమ్‌లను ఆయన పరిశీలించారు. గతంలో హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు రూ.7కోట్ల ఆదాయం వచ్చేదని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిర్వహణ కింద రూ.కోటి బకాయిలున్నాయన్నారు. ఎన్జీటీలో కేసు నడుస్తుందని అధికారులు తెలిపారు. రుషికొండ భవనంపై అసెంబ్లీలో చర్చ జరగాలని పవన్ సూచించారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా పరిశీలించాలన్నారు. ప్యాలెస్‌ను అలాగే వదిలేస్తే ప్పాడైపోతుందన్నారు. సాధ్యమైనంత త్వరలో దీనిని వినియెగం లోకి తీసుకు వస్తామన్నారు. నిర్మాణం పూర్తయింది. కనుక దీనియోగిస్తే మంచిదన్నారు. రూ.450 కోట్లు దీనికి వెచ్చించారు.దానికి తగినట్లుగా వచ్చే ఆదాయమార్గాన్ని వెతకాలన్నారు.దీని ద్వారా టూరిజానికి ఆదాయం రావాలని తెలిపారు.

## తాడిపత్రి మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తాడిపత్రి మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది.తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు కొనసాగుతాయని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది సుప్రీంకోర్టు. కేతిరెడ్డి పెద్దారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం. విచారణ చేపట్టింది ఈ సందర్భంగా పెద్దారెడ్డి పిటిషన్‌పై విచారణను ముగించింది సుప్రీంకోర్టు. పెద్దారెడ్డి భద్రతకు అవసరమైన అన్ని ఖర్చులు తామే భరిస్తామని కోర్టుకు చెప్పారు పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు. ఈ విషయాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకున్నది. పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఈ విచారణ ముగించింది.

## వారం - వర్జ్యం

30-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
సప్తమి రా.10.46
విశాఖ మ.2.36
వర్జ్యం : రా.7.07-8.51
దు.తె.5.57-7.33
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగిన ఫలితాలు ఎక్కువగా చేతికి అందుతాయి. వాహనయోగం.

**వృషభం :** స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు.

**మిథునం:** చెప్పుకోదగిన మార్పు ఆలోచనాధోరణిలో ఏర్పడుతారు. వృత్తి, ఉద్యోగపరంగా రాణిస్తారు.

**కర్కాటకం :** ఎదుటివారిని బాగా అంచనా వేయగలుగుతారు. తద్వారా లాభపడతారు.

**సింహం:** జీవితభాగస్వామితో రాజీ ధోరణి అవలంభించడం మేలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల :** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**వృశ్చికం:** ఆస్తి వ్యవహారాలు మీకు అనుకూలంగా మారే అవకాశాలు సూచిస్తున్నాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో స్తబ్ధత ఏర్పడినా చెప్పుకోదగ్గ నష్టం వాటిల్లదు.

**మకరం:** కోర్టుకేసులనుండి బయట పడతారు. దీర్ఘకాలిక సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**కుంభం:** సంఘసేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. వివాదాలకు, కోప తాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** భవిష్యత్తులో వాటి తాలూకా లాభాలు అందుతాయి. వాహనాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

MN ONG 3_30-08Pg3exHMNWJQER.qxd 8/29/2025 11:22 PM Page 1



# తెలుగు వారిగా గిడుగు రామ్మూర్తికి రుణపడి ఉన్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారిగా మనమంతా గిడుగు రామ్మూర్తి పంతులు భాషాభ్యుతికి చేసిన సేవలు మరువలేని ఏపీ సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.,'ఎక్స్' వేదికగా తెలుగు వారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సామాన్యుల వాడుక భాషలో గ్రంథ రచన జరగాలని ఉద్యమించిన గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆ మహానుభావుని కారణంగానే ఈ రోజు మనం ఎన్నో పుస్తకాలు,పత్రికలను మనకు అర్థమయ్యే తెలుగులో చదవగలుగుతున్నామన్నారు. తెలుగు వారిగా మనందరం ఆయనకు రుణపడి ఉన్నామని చెప్పారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవాలన్నారు.

### తెలుగు వెలగాలి, తెలుగు భాష వర్ధిల్లాలి : నారా లోకేష్

తెలుగు వెలగాలి,తెలుగు భాష వర్థిల్లాలి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగు భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు వికాసానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కామన్వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అజయ్‌బాబుకు బంగారు పతకం



వల్లూరు అజయ్ బాబు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), ఆగస్టు 29 ప్రభాతవార్త:** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరుగుతున్న కామన్వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన వల్లూరు అజయ్ బాబు బంగారు పతకం సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచాడు. అజయ్‌బాబు ఈ పోటీలలో 79 కిలోల కేటగిరిలో పాల్గొని స్నాచ్‌లో 152 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 183 కేజీలు మొత్తంగా 335 కిలోలు బరువు ఎత్తి ఈ బంగారు పతకం సాధించాడు. బంగారు పతకం సాధించిన అజయ్ బాబును గ్రామ పెద్దలు దంతులూరి అజయ్ బాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను), గదల సన్యాసినాయుడు, బంగారమ్మ, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు బెల్లాన లక్ష్మి, చల్లా రాము, సీనియర్ క్రీడాకారుడు, అంతర్జాతీయ పతక విజేత వల్లూరు శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.



## ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం

### - మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

**రాజాం (విజయనగరం జిల్లా), ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాజాం ప్రాంతీయ ప్రెస్ క్లబ్‌లో ఎస్సీలు వర్గీకరణ అంశంపై శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఎస్సీలను వర్గీకరించడం రాజ్యాంగ విరుద్ధమని, అవేమి లెక్కచేయకుండా రాజకీయ సౌలభ్యం కోసం వారికి ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాంగ సవరణ చేస్తూ ఎస్సీ ఉప కులాలుగా విభజించి వారి మధ్య చిచ్చుపెట్టే పరిస్థితులను సృష్టిస్తున్నారని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ ఎస్సీ వర్గీకరణ కుట్రలో భాగంగా కేవలం మాల కులస్తులు మాత్రమే నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్య పాత్ర పోషించిన బిజెపి ముఖ్య నేతలు కక్ష కట్టి ఈ విధంగా చేస్తుండడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు.తక్షణమే ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వర్గీకరణ ఆపకపోతే రాష్ట్రంలో వాడవాడలా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాలకు అల్టిమేటం జారీ చేశారు. ఈ సమావేశంలో దళిత సంఘ నాయకులు జరజాన నీలయ్య, రామప్పడు, తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల ఖాతాల్లో త్వరలో రూ.1,121కోట్లు ఆర్థిక సంఘం నిధులు

### - గౌరవవేతనం పెంపునకు సిఎం చంద్రబాబు హామీ

**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులను రూపాయి కూడా విడుదల చేయకుండా పక్కదారి పట్టించిందని, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రెండవ విడతగా 1,121 కోట్లరూపాయలు నిధులు సర్పంచ్‌ల ఖాతాల్లో జమకానుందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవి బాబూ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అంతేగాక సర్పంచ్‌లకు త్వరలోనే గౌరవవేతనం కూడా పెంచుతామని సిఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్రంనుండి ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘంద్వారా పంపిన నిధులు గత ప్రభుత్వం రూపాయి కూడా సర్పంచుల ఖాతాల్లో జమచేయలేదన్నారు. 8,669కోట్ల రూపాయలు దారిమళ్ళించి పంచాయతీలను ,సర్పంచ్‌లను భ్రష్టుపట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలివిడతగా 991కోట్ల రూపాయలు నిధులను సర్పంచుల ఖాతాల్లో జమచేసిందన్నారు. రెండోవిడతగా త్వరలోనే 1,121 కోట్ల రూపాయలు సర్పంచుల ఖాతాల్లో జమకానుందని రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, ఎంపిపిలు, జడ్పీఛైర్మన్‌లు గౌరవ వేతనం కూడా పెంచేందుకు సిఎం హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిధులు విడుదల చేసే వరకు పంచాయతీరాజ్ ఛాంబర్ ,సర్పంచుల సంఘం కృషి చేస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 4,600కోట్ల రూపాయలతో గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీ పనులుకు నిధులువిడుదల చేయడం పట్ల సిఎం చంద్రబాబుకు,

డిసిఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్య నారాయణరెడ్డి తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు పునులూరు నరేంద్ర, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మురళి, చుక్కా ధనంజయ్‌యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

## తెలుగువారందరికి చిరస్మరణీయుడు గిడుగు

### - కథల సంపుటిని ఆవిష్కరించిన ఎపి ఎన్జీఒ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్



అరవింద కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

**విజయవాడ, ఆగస్టు29,ప్రభాత వార్తప్రతినిధి:** గ్రాంధిక భాషను సరళ భాషగా, జనం వాడుక భాషగా తీర్చిదిద్దిన వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి తెలుగువారందరికీ చిరస్మరణీయుడేనని ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గిడుగు జయంతి కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యాసాగర్ గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లో వున్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని ఎన్నో చారిత్రక అంశాల్ని వెలికి తీసిన భాషాపండితుడు గిడుగు అన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ తెలుగు మాసపత్రికను స్థాపించి శాస్త్రీయ వ్యాసాలతో నడిపి, వీరేశలింగం, చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి వంటి ఉద్దండ కవుల్ని వ్యావహారిక భాషా ఉద్యమం వైపు నడిపించిన పత్రికా భాషోద్యమ నాయకుడు, సంఘసంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా కనుమరుగవుతున్న అనుబంధాలను ఉమ్మడి కుటుంబాల్లో పునరుజ్జీవింపజేసే 19 కథలతో జ్యోతి మువ్వల రచించిన అరవింద కథల సంపుటిని అలపర్తి విద్యాసాగర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చొప్పా రాఘవేంద్రశేఖర్, ఏపీఎన్జీవో పశ్చిమ కృష్ణా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు భారీగా ప్రోత్సాహకాలు

### : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందచేయనున్నట్లు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రకటించారు. 43 మంది క్రీడాకారులకు రూ.4.09 కోట్ల ప్రోత్సాహకాలు ప్రభుత్వం ప్రకటించడం పట్ల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల విజయాలకు సిఎం చంద్రబాబునాయుడు పట్టం కట్టాకన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ల క్ష్యమని ఆయన ప్రకటించారు. క్రీడాశాఖ తరపున సిఎం చంద్రబాబుకు ఆయన ధ్యవాదాలుతెలిపారు. ఈ సందర్భంగా క్రీడా కారుల కృషి,ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ వేదికపై తెలుగు రాష్ట్ర ప్రతిభ చాటిన క్రీడాకారులకు దక్కిన గౌరవం ఇదని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల కోసం భవిష్యత్తులో మరింత ప్రోత్సాహక చర్యలను ప్రభుత్వం చేపడుతుందని ఆయన ప్రకటించారు.

# చంద్రబాబు లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమలు: నారా లోకేష్

**విశాఖపట్నం, ఆగస్టు 29:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్స్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విడిభాగాల నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్‌ఓ రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (ది॥), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవా టెల్ హోటల్ జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ (వీనిల్బీ), ఎంఎస్‌ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు గారు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలుచేశారు, ఈరోజు తెలంగా రాష్ట్ర జీఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబుగారి విజన్, సమర్థ నాయకత్వంలో ఎపి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఎపి ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్ రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఎఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షి స్తున్నారు.

భారతదేశ చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన రామ్మోహన్ నాయుడు లాంటి యువనాయకత్వం ఎపిలో ఉంది. అక్టోబర్ లో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియా లోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం.

## అభిమాని రాజేశ్వరి పట్ల మెగాస్టార్ చిరంజీవి ఆత్మీయ స్పందన



**ఆదోని ఆగస్టు 29 ప్రభాతవార్త :** మహోన్నతమైన వ్యక్తిత్వం, యెనలేని సేవాతత్వంతో కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవత్వాన్ని చాటారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని పట్టణానికి చెందిన చిరంజీవి వీరాభిమాని రాజేశ్వరి, మెగాస్టార్ ని కలవాలనే కలతో సైకిల్‌పై హైదరాబాద్‌కు సాహసోపేత ప్రయాణం మొదలుపెట్టారు. ఎన్నో శారీరక, మానసిక సవాళ్ల ఎదురైనా చిరంజీవిపై వున్న అపారమైన అభిమానమే ఆమెను విజయవంతంగా ముందుకు నడిపింది. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి, రాజేశ్వరిని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఆమె అంకితభావానికి, తనను చేరుకోవడానికి చేసిన కృషికి చలించిపోయిన చిరు, ఒక చిరస్మరణీయ జ్ఞాపకాన్ని ఇచ్చారు.

ఆ సందర్భంలో రాజేశ్వరి, మెగాస్టార్ కి రాఖీ కట్టగా, ఆమెకు ఆశీస్సులు అందించి అందమైన సాంప్రదాయ చీరను బహుమతిగా ఇచ్చారు.ఈ సమావేశంలో ప్రధాన ఘట్టం చిరంజీవి తన మానవతా విలువలను చాటిన విధానం. రాజేశ్వరి పిల్లల విద్య కోసం, వారి భవిష్యత్ లో వెలుగునింపడం కోసం పూర్తి స్థాయి ఆర్థిక సహాయం అందించనున్నట్లు హామీ ఇచ్చారు చిరు. తన అభిమానులను కేవలం అభిమానులుగానే కాక, కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరొక ఉదాహరణగా నిలిచింది. సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా చిరంజీవి మెగాస్టార్ అని చాటి చెప్పింది.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధుల నియామకం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులను నియమించిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జాబితాను విడుదల చేశారు. వాకాటి నారాయణరెడ్డి(నెల్లూరు),పూడి తిరుపతిరావు(శ్రీకాకుళం),సాదినేని యామినీశర్మ,షేక్ బాజీ(ఎన్టీఆర్), పెద్దిరెడ్డి రవికిరణ్(కాకినాడ),ముళ్ళపూడి రేణుక(పశ్చిమ గోదావరి), వినూషారెడ్డి(కర్నూలు) కె.సుహాసినీ ఆనంద్(విశాఖపట్నం,నల్లా పవన్‌కుమార్(అంబేద్కర్ కోనసీమ),జల్లి మధుసూధన్(తిరుపతి),కెబీఎన్‌బీ నరసింగరావు(కర్నూలు),డి.శ్రీనివాస్(గుంటూరు),వంగల శశిభూషణ్‌రెడ్డి (కడప), చిరువోలు బుచ్చిరాజు(మచిలీపట్నం)లను నియమించినట్లు ప్రకటించారు.

## మాజీ మంత్రి, దివంగత నందమూరి హరికృష్ణకు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి దివంగత నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఏపీ సిఎం చంద్రబాబు నివాళు లర్పించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. 'నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. కేవలం బంధుత్వం మాత్రమే కాదు...అంత కంటే ఎక్కువగా ఆత్మీయతను,స్నేహాన్ని మేమిద్దరం పంచుకున్నాం. కుటుంబ సభ్యులకే కాదు... పార్టీ కార్యకర్తలు,ప్రజలు,నందమూరి అభిమా నులకు కూడా ఆత్మీయతను పంచిన మంచి మనిషి హరికృష్ణ' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వం,నిక్కచ్చితనం మరువ లేని వన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టీ నిర్మాణంలో నందమూరి తారక రామారావుకు హరికృష్ణ ఎంతగానో సహకరించారన్నారు.

## నేటి నుంచి సీమలో డబ్లింగ్ రైలు మార్గం అనుసంధాన పనులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని పాణ్యం-నంద్యాల మధ్య పూర్తి చేసిన 14.53కి.మీల డబ్లింగ్, విద్యుత్ రైలుమార్గానికి రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానపరిచే సాంకేతిక పనులను శనివారం నుంచి ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి.

గుంటూరు- గుంతకల్లు డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గంలో అంతర్భాగమైన ప్రీ-ఎన్ఐ,నాన్ ఇంటర్లాకింగ్ పనులను ఈ నెల 30న శనివారం నుండి సెప్టెంబరు 4వరకు నిర్వహించనున్నట్లు

# తిరుమల సమాచారం

## శేషాచలంలో ఔషధ వనాల అభివృద్ధి

### - యేడాదిలో 20వేల మొక్కలు నాటడం లక్ష్యం



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతాన్ని పూర్తిగా పచ్చదనం పెంపొందించడంతోబాటు పర్యావరణం పరిరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో శేషాచలంఅడవిని, తిరుమల అటవీప్రాంతాన్ని మరింత పచ్చదనం పెంపొందించే చర్యలు చేపడుతున్నారు. తిరుమలలో అటవీ వృక్షసంపద,మానవ వన్యప్రాణుల సంఘర్షణ నివారణ చర్యలపై టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడుతో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. గత ఏడాది తిరుమలలో చేపట్టిన వృక్షారోహణ కార్యక్రమాలు, అకేసియా ఆరికులిఫార్మిస్ వృక్షాల స్థానంలో స్థానిక వృక్షజాతుల పెంపకం, ఔషధవనాల వృద్ధి, సుస్థిర అటవీపునరుద్ధరణ చర్యలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. గత ఏడాదిలో లక్ష్యంగా పెట్టుకున్న 20వేల మొక్కల్లో ఇప్పటివరకు రావి, తాండ్ర, ఉసిరి,వెలగ,జువ్వి, మర్రి,నేరేడు,ఎర్రచందనం వంటి జాతులు 7వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. వన్యప్రాణుల కదలికల్లో భాగంగా అలిపిరి-తిరుమల మార్గాల ఇరువైపులా 60 ట్రాప్‌కెమెరాలు, 31 సౌరశక్తితోనడిచే యాక్టివ్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలపై పర్యవేక్షణ ఉందన్నారు. తిరుమలకు సమగ్ర పర్యావరణ సుస్థిర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి - వెంకట జ్యోతిర్మయి ప్రతాప



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి శుక్రవారం ఉదయం నైవేద్య విరామసమయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం కేరళ డిజిపి రవాడ ఎచంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్రమంత్రి లక్ష్మణకుమార్, సినీనటి ఐశ్వర్యరాజేశ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు

### - గ్యాలరీల్లో సకల సదుపాయాలు



**తిరుమల,ఆగస్టు 29ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మరో ఇరవైరోజుల్లో ఆరంభంకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయనున్న సామాన్యభక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లుచేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒవెంకయ్యచౌదరి తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సమయంలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు జరుగుతోందని ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. ఉదయం,రాత్రి వాహనసేవలసమయంలో గ్యాలరీల్లో, మాఢవీధుల్లో వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా అన్ని విధాలా సదుపాయాలు ఉంటాయన్నారు. వైద్యసేవలు, మరుగుదొడ్లు, తాగునీరు. అన్నప్రసాదాలు, కాఫీ, పాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆలయ మాఢవీధుల్లో, ఆలయం ముందు, వాహనమండపం ప్రాంతాల్లో ఆధ్యాత్మికతతో రంగవల్లులు తీర్చిదిద్దడం, బారికేడ్లు, గ్యాలరీలు ఏర్పాటు, వంటి పనులు పూర్తిదశకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం ఆలయ మాఢవీధుల్లో పనులను టిటిడి అదనపు ఇఒ చిరామామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, ఇఇ సుబ్రమణ్యం, సివిఎస్ఒ మురళీకృష్ణ, విఎస్ఒ రాజశేఖర్, ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలసి చౌదరి తనిఖీ చేశారు. మాఢవీధుల్లో భక్తులకు అసౌకర్యం లేకుండా మరింత ఏర్పాట్లుపై సూచనలు చేశారు. వాహనసేవలు జరిగే సమయంలో భక్తులు గ్యాలరీల్లోకి సులభంగా చేరుకునేలా, తిరిగి వెలుపలకు వెళ్ళేలా సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు.రద్దీ నియంత్రణ, క్రమబద్దీకరణ ప్రశాంతంగా ఉండాలన్నారు.

## జగన్ మోడీకి దత్తపుత్రుడు, అందుకే సిబిఐ గొంతు నొక్కేస్తున్నారు : పిసిసి అధ్యక్షురాలు షర్మిల



**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ మోదీకి దత్తపుత్రుడని అందుకే సీబీఐ ఆయన విషయంలో మెతక వైఖరిని ప్రదర్శిస్తుందని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. మోదీ చేతిలో సీబీఐ కీలు బొమ్మ అని.. జగన్ కోసం మోదీ సీబీఐ గొంతు నొక్కారని అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపైసంచలన కామెంట్స్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకా హత్య విషయంలో మళ్లీ దర్యాప్తు ఎందుకు చేపట్టవద్దని ప్రశ్నించారు. వై నాట్? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒకటే పోరాటం అని.. ఇంత వరకు న్యాయం జరుగలేదన్నారు. సునీత పోరాటంలో న్యాయం ఉందన్నారు. జగన్ కోసం అవినాష్ రెడ్డిని కూడా కాపాడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. నిజంగా సీబీఐ అనుకుంటే ఎప్పుడో దోషులకు శిక్ష పడేదన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నాయని.. గూగుల్ మ్యాప్ లోకేషన్లు కూడా ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు. వైఎస్ వివేకా హత్య జరిగినప్పుడు అవినాష్ రెడ్డి సంఘటనా స్థలంలో ఉన్నాడని.. ఇందుకు సంబంధించి సాక్ష్యాధారాలు కూడా ఉన్నాయని షర్మిల తెలిపారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ.. న్యాయం ఎందుకు జరుగడం లేదని ప్రశ్నించారామె. సీబీఐ విచారణ సరిగా లేదంటూ సునీత చేసిన ఆరోపణల్లో నిజముందన్నారు. మైనార్టీల హక్కుల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి విలువ లేదన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల మధ్య చిచ్చుపెట్టడమే బిజెపి సిద్ధాంతమన్నారు. ఆ చిచ్చులో చలి కాచుకొంటుందన్నారు. సిఎఎ, వక్ఫ్ బిల్లు సవరణ, ఆర్టికల్ 370, అయోధ్య రామమందిరం వంటి వివాదాలతో ముస్లింల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. రాష్ట్రంలో టిపిడి, వైసిపి, జనసేన మూడు బిజెపి పార్టీలేనన్నారు. టిడిపి, జనసేన బహిరంగ పొత్తులో ఉంటే, వైసిపి అధినేత జగన్‌ది అక్రమ పొత్తుగా పేర్కొన్నారు. సెక్యులర్ పార్టీల ముసుగులో మైనార్టీలను టిడిపి, వైసిపిలు మోసం చేస్తున్నాయని తెలిపారు. మైనార్టీల ప్రయోజనాలు దెబ్బతినే అన్ని బిల్లులకు ఈ పార్టీలు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూమైనార్టీ ద్రోహులేనన్నారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని చెప్పారన్నారు.


కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పనీ చేయొద్దు,
అప్పుడు అన్నీ పొరపాట్లే చేస్తావు.

-బల్తజాన్

# సుంకాల 'సమరం'!

భారత దేశ వాణిజ్య రంగంలో సుంకాల ప్రహసనం మొదలైంది. రష్యా చమురుతో ముడిపెట్టి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ ను చిన్నబుచ్చాలని చేస్తున్న ప్రయత్నమే ఈ సంకల మోత. అసలు కారణం ఏదైనా అమెరికా వాదన లోప భూయిష్టంగా ఉంది. ఈ విషయమై భారత్ కార్పొరేట్ వర్గాల్లో అసహనం వ్యక్తమోతోంది. ఇదేదీ తేలికగా తీసుకునే విషయం కానే కాదని ఇంటా బయట నుంచి భారత్ కి సూచనలందుతున్నాయి. అమెరికా భారత్ మీద రుద్దనున్న అనేకానేక సుంకాలు భారతీయ వాణిజ్యానికి పక్కలో బల్లెంలా గుచ్చుకుంటున్న విషయం సర్వులకూ విదితమే. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితికి ట్రంప్ సుంకాల పోటీయే కారణం. ఈ భారీ సుంకాలు స్టాక్ మార్కెట్ ను విపరీతంగా కుదిపేస్తు న్నాయి. నిన్న మొన్నటి వరకు భారత్ ఎగుమతులపై 25 సరిపెట్టుకున్న ట్రంప్ బుధవారం నుంచి మరో 25 శాతం వడ్డించారు. దాంతో గత రెండు రోజులుగా సెన్సెక్స్ 1555 పాయింట్లు పతనమయ్యాయి. రూ69 లక్షల కోట్లు మార్కెట్ సంపద ఆవిరైంది. ట్రంప్ టారిఫ్ ల ప్రభావంతో ప్రస్తుతం మార్కెట్లో అన్నీ ప్రతికూలతలతే ఎదురవుతున్న తరుణంలో కార్పొరేట్ వర్గాలను నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ చౌహాన్ ఊరడించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా అమెరికా సుంకాల పోటుతో రొయ్యలు, తోలు, జెమ్స్, జ్యువెలరీ కంపెనీల షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. త్వరలో భారత్ ప్రపంచం లోనే మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న తరుణంలో అమెరికా సుంకాలు ఆశనిపాతంలా పరిణమించాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్పొరేట్ కంపెనీలు అమెరికా సుంకాలను తట్టుకుని నిలబడగలమన్న భరోసాతో ఉన్నాయి. అమెరికా భారత్ ఎగుమతులపై సుంకాలు వేసి ఇబ్బంది పెట్టడం ఒక విధంగా భారత మేలుకొలుపు అని రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వ్యక్తం చేశారు . ఏ ఒక్క దేశం మీద అతిగా ఆధారపడ కూడదని ఈ ఉదంతం సూచిస్తోందని ఆయన అభిప్రాయం. అందుకే కేవలం భారత్‌నే సుంకాలతో వేధించడం అమెరికా అవివేకాన్ని తెలియ చేస్తోందని పలువురు ఆర్థిక శాస్త్రవేత్తలు సైతం వ్యాఖ్యా నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చైనా, జపాన్, యూరప్ , వంటి అన్ని దేశాల్లోనూ సమాన స్థాయిలో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా భారత్ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంతుంతుందన్నది వారి విశ్వా సం. మాస్కో యుద్ధానికి భారత్ పరోక్ష సహకారం అందిస్తోందని ట్రంప్ ప్రధాన సలహాదారు, ప్రముఖ ఆర్థిక వేత నవారో వ్యాఖ్యానించడాన్ని చూస్తే భారత విస్మయం చెందుతోంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం భారత అండదండలతోనే జరుగుతోందన్న అపవాదు కూడా ఆశ్చర్యపరుస్తోంది. రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తూ రష్యాకు భారత్ ఆర్థిక అవసరాలు తీరుస్తోందని అమెరికా ఆరోపణ.అందుచేతనే రష్యా అధ్యక్షుడు పుతిన్ దిగి రావడం లేదని ,ట్రంప్ వంది మాగదులు అమెరికన్లలో విస్తృత వ్యాప్తి చేస్తున్నారు. రష్యా నుంచి భారత చమురు కొనడం ఆపివేస్తే భారత పై ట్రంప్ వడ్డించిన సుంకాలు ఉపసంహరణకుఅవకాశం ఉందని వారు భారత్ కు సూచిస్తున్నారు. ఈ టారిఫ్ ల సమస్య పరిష్కారానికి ఇరు దేశాల మధ్య సంప్రదింపులకు ఇప్పటికీ మార్గాలు తెరిచే ఉన్నాయని అమెరికన్ చట్టసభ విదేశీ వ్యవహారాల కమిటీ పేర్కొంది. రష్యా నుంచి చౌకగా చమురు లభిస్తున్నందునే కొనుగోలు చేస్తున్నామని భారత్ వివరించిన అమెరికా వితండ వాదం తగ్గనే లేదు.అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందం పేరిట వాణిజ్య ఒప్పందం ఖరారైనా అందులో వినాశకర అంశాలుండవన్న గ్యారంటీ ఏమీ లేదు. ఆ ఒప్పందంలో భారతీయ రైతాంగానికి నష్టం చేసే అంశాలను అనుమతించేదిలేదని ప్రధాని నరేంద్ర మోదీ ఏనాడో స్పష్టం చేశారు. అమెరికాకు రైతన్న ప్రయోజనాలు తాకట్టు పెట్టబోమని చెప్పారు. ఇదిలా ఉండగా అందుకే దేశ గౌరవం మర్యాదలే ముఖ్యమని,దౌత్య విధానాలను పాటించకుండా ట్రంపు సుంకాల వడ్డింపు ఆయుధాన్ని ఎన్నుకోవడం తప్పని మారుతి సుజుకి ఇండియా ఛైర్మన్ ఆర్ సి భార్గవ్ విమర్శించారు . ట్రంపు సుంకాలతో దెబ్బతిన్న నఎగుమతి కంపెనీలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దమవడం ఆహ్వానించదగిన పరిణామం. దీనికోసం ఆరేళ్ల పాటు అమలులో ఉండే విధంగా రూ. 25 వేల కోట్ల నిధులతో ఎగుమతుల ప్రోత్సాహక కమిషన్ ను ఏర్పాటు చేయబోతున్నారు. ఒకపక్క పాకిస్థాన్‌కు సర్వవేళలా అభయహస్త మందిస్తూ భారతను చీకాకు పెట్టడంలో అమెరికా పాత్ర తక్కువేమీ కాదు.రష్యా చమురుకూ ,ఉక్రెయిన్ యుద్ధానికి మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లు బ్లాక్ మెయిలింగ్, బెదిరింపు ధోరణిని అవలంబిస్తున్న ట్రంప్ మార్గాన్ని ఎవరూ హర్షించడం లేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు భారత్ ఆపనూ లేదు. అమెరికాకు తలొగ్గి భారత మార్కెట్ కు అత్యంత వినాశకర వాణిజ్య ఒప్పందాన్ని అంగీకరించను లేదు. దౌత్యపర సంబంధాల ద్వారానే అమెరికాను ఒప్పించగల చాణక్యాన్ని ప్రదర్శించి సానుకూల ఫలితాలను దేశానికి అందివ్వగలుగుతుంది. ట్రంప్ ధోరణి ఆత్మహత్య సదృశ మని అమెరికన్ ఆర్థిక వేత్త రిచర్డ్ వోల్ఫ్ కూడా హెచ్చరిం చారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికా మైత్రి కొనసాగించే దౌత్యవేత్తలను రంగంలోకి దింపాల్సిన అవసరం ఉంది.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందు చూపు ఎంతో అవసరం.



వి.జాన్సన్

ధైర్యం ఒక ఆయుధం. దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలౌతాయి.



జార్జి. ఎలియట్

# ప్రజావాక్కు



### మార్వాడీ గోబ్యాక్ నినాదం సరికాదు

దేశంలో ప్రజలు, వ్యాపారులు ఏ రాష్ట్రంలోనైనా ఉపాధి పొందే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. భారత పౌర సత్వం కలిగిన వారు తిరిగి ఏ రాష్ట్రంలో కూడా స్థానిక పౌరసత్యం పొందవలసిన అవసరం లేదు. నిరుద్యోగులు, వ్యాపారులు, సాంకేతిక నిపుణులు తమకు ఎక్కడైతే మెరుగైన ఉపాధి లభిస్తుందో అక్కడికి వెళ్లి చట్టాలకు లోబడి తమ కార్య కలాపాలను కొనసాగించుకోవచ్చు. ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. అయితే ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీ గోబ్యాక్ అనే నినాదం పుట్టుకువచ్చింది. ఈ నినాదానికి రాజకీయాలు తోడు కావడంతో ప్రస్తుతం ఈ అంశం ఎక్కువగా అం దరి ప్రచారంలో ఉంది. గతంలో ఒక మాజీ న్యాయ మూర్తి వైశ్యులు స్మగ్లర్లుగా పేర్కొన్నారు. అప్పట్లో ఈ అంశం తెగ వైరల్ అయ్యింది. కొందరు వైశ్యులు తమ వ్యాపారాల విషయంలో కొంత భయాం దోళనలకు గురైయ్యారు. కొంతకాలానికి ఇది సద్దుమణిగింది. ప్రస్తుతం అదే వైశ్యులను రెచ్చగొడుతూ మార్వాడీలపై గోబ్యాక్ నినాదాన్ని లేవనెత్తారు. ఇటు వైశ్యులు కాని, అటు మార్వాడీలు కాని నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారాలు నిర్వహించినా, వ్యవహరించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అనేక దర్యాప్తు సంస్థలు ఉన్నాయి. న్యాయస్థానాలు ఉన్నాయి. ఇటు మార్వాడీల్లో, అటు వైశ్యులు ఒకరిద్దరు అక్రమాలకు పాల్పడి ఉండవచ్చు. అయితే దీనిని మొత్తం ఆయా కులాలకు వర్తింపచేయడం సరికాదు. వ్యాపారులు ప్రజలకు మోసం చేసే విధంగా వ్యాపారం చేస్తే కనుక్కోలేని అమాయకత్వం ప్రస్తుతం ప్రజల్లో లేదు. ఎక్కడైతే తక్కువ ధరలకు, నాణ్యత కలిగిన వస్తువులు దొరుకుతాయో ప్రజలు అక్కడికి వెళతారు. డీమార్ట్, రిలయన్స్, అమేజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఎన్ని కార్పొరేట్ సంస్థలు వచ్చిన స్థానిక వ్యాపారులను దెబ్బతీసిన సందర్భాలు లేవు. ఎవరి వ్యాపారం వారిది. వ్యాపారాల్లో ముఖ్యంగా కావాల్సింది నాణ్యత, ప్రజల నమ్మకం. దీనిని ప్రామాణికంగా తీసుకుని చేసే ఏ వ్యాపారమైనా, కార్యకలాపాలైనా ఏ ఒక్కరూ అడ్డుకోలేరు. ఇది చరిత్ర చెప్పిన సత్యం.

- మోహన్‌రాయ్, హైదరాబాద్

### టివిలు కట్టైయవలసి వస్తోంది

టి.వి. లలో ప్రసారమయ్యే డిబేట్లలో అన్ని పార్టీల ప్రతినిధులు, రాజకీయ విశ్లేషకులు పాల్గొంటారు. యాంకర్లు అడిగే ప్రశ్నలకు వారు సమాధానం చెప్పాలి. కానీ వారిలో క్రమశిక్షణ లోపిస్తోంది. ఒకరు మాట్లాడుతుంటే మరోకరు అనవసరంగా కలగజేసుకుని గట్టిగా మాట్లాడుతుంటారు. అప్పుడప్పుడు మూడో వ్యక్తి కూడా తన అభిప్రాయాన్ని వెలుబుచ్చు తుంటారు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలని తాను వారికి మరల అవకాశమిస్తానని యాంకర్లు మర్యాదగా మందలిస్తున్నా వినిపించుకోరు. టి.వి.ల ముందు కూర్చుని వినేవారికి ఈ గోల భరించ లేనంతగా ఉన్నది. టి.వి.లు కట్టైయవలసి వస్తోంది. వినేవారి మనోభావాలు యిలా ఉన్నాయని యాంకర్లు ముందుగా యీ లేఖను వారికి చదివి చెప్పి దారిలోకి తేవటానికి ప్రయత్నించవలెను.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### రైళ్ల సంఖ్యను పెంచాలి

ప్రపంచంలో ఎక్కువ జనాభా కలిగిన దేశం మన భారతదేశం 1853 వ సంవత్సరంలో భారతదేశంలో రైలు ప్రయా ణం ప్రారంభం అయినది . 140 కోట్లకు పైగా జనాభా కలిగిన దేశంలోని ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రయాణ సాధనాలలో ప్రధానమైన రైలు మార్గం ముఖ్యమైనది . జనాభా పెరిగిన నిష్పత్తిలో వారి ప్రయాణాల అవసరాల నిమిత్తం ప్రస్తుతం ఉన్న రైళ్ల సంఖ్యతో పాటుగా మరికొన్ని రైళ్లను ప్రారంభించాలి . ప్రతి రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం ఆగుతున్న రైళ్లతోపాటుగా ప్రజల యొక్క ప్రయాణ అవస రాల నిమిత్తం నూతన రైళ్లకు ప్రతి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఉండాలి. ప్రతి రైళ్లకు రైలు భోల సంఖ్య కూడా పెంచాలి. గ్రామాల విస్తీర్ణాన్ని బట్టి రైల్వే ట్రాక్ కు సమీపంలో ఉన్న గ్రామాలలో కొన్ని చోట్ల కూడా నూతనంగా రైల్వే స్టేషన్ లను ఏర్పాటు చేసి మరికొన్ని గ్రామాలకు రైలు ప్రయాణ సౌకర్యం కల్పించాలి .

-డా. ఈ. వెంకటేశ్వర్లు . నెక్కొండ

### సమస్యలను తక్షణం పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రతీసోమవారం కలెక్టర్‌లు,ఎస్పీలు నిర్వ హించే స్పందనకు వచ్చే సమస్యలను తక్షణం తక్కువ సమ యంలో పరిష్కరించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకో వాలి.ప్రజలు వారివారి ఎన్నో సమస్యలను పరిష్కరించుకునేందుకు స్పందనకు వస్తూ ఉంటారు.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# ప్రకృతితో పరాచికాలు వద్దు

మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పవచ్చు. సాంకేతికంగా, ఆర్థికంగా, ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవచక తప్పలేదు. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నా చితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల భారి నుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళాఖాతలంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు.

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్విట్లంటే తలుపు చెక్కతో నేనట్లంటా అన్నట్టుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి.

విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తుల నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. గత నెల రోజులుగా భారత్‌లో కురుస్తున్న కుండపోత వర్షాలు దేశంలోని కొన్ని ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరభారత్‌లోని జమ్ము కశ్మీర్, హిమాచలప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలతోపాటు తెలుగురాష్ట్రాల్లో కూడా బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడుతుండంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్థంబించిపోతున్నది. పురాతన భవనాలు కూలిపోతున్నాయి. ఎందరి ప్రాణాలో నీటిలో కలిసిపోతున్నాయి. మరెందరో గల్లంతైపోతున్నారు. వ్యవసాయ రంగానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతాకాదు. ఇక తెలుగు రాష్ట్రాల్లో గత వారం పది రోజులుగా కురిసిన, కురుస్తున్న కుంభవృష్టి తెలంగాణాలో కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, మెదక్ తదితర జిల్లాలలో జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ముఖ్యంగా కామారెడి, నిర్మల్, అదిలాబాద్ ప్రాంతాల్లో బుధ, గురువారాల్లో ఇటీవల కాలంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో నలభైఅయిదు సెంటీమీటర్లుకు పైగా వర్షపాతం నమోదు అయింది. ఆయా ప్రాంతాల్లో ప్రజాజీవనం స్థంభించి పోయింది. కొన్ని గ్రామాలకు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ప్రకృతి పగబట్టితే ఎంతటి విధ్వంసం సృష్టించగలదో చూపిస్తున్నది. ఇంకా వర్షాకాలం మరో మూడు నెలలు వరకు ఉంది. మరెన్ని వాయు గుండాలు, తుఫాన్లు రానున్నాయో చెప్పలేం. ఇప్పటికే భారీ ప్రాజెక్టులతో సహ చిన్ననీటి వనరులన్నీ పొంగిపొర్లుతున్నాయి. మరికొన్ని ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి. పర్యావరణానికి మానవుడు చేస్తున్న చేటుతోనే ఈ పరిస్థితి దాపురిస్తున్నదనీ, ఇదే కానసాగితే అసలు మానవుడి జీవనమే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, దశాబ్దాల తరబడి పదేపదే హెచ్చరిస్తున్నా, వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండా పోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యావరణ పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతున్నది. ముఖ్యంగా అడవులు తరిగిపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. వాస్తవంగా భూమ్మీద ముప్పై శాతానికి పైగా అడవులు విస్తరించి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో మూడోవంతు ప్రజలు వంటచెరుకు కోసం ఇప్పటికీ అడవుల మీదనే ఆధారపడుతున్నారు. అంతేకాదు అటవీరంగంపై ప్రత్యక్షంగానో, పరక్షంగానో ఉపాధి పొందుతున్నవారు భారీ ఎత్తునే ఉన్నారు. అటవీ ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో నాలుగోవంతు ప్రజలు వాటి నుంచే ఆదాయాన్ని పొందుతూ జీవనం సాగిస్తున్నారు. కోట్లాది వన్యప్రాణులకు అడవులు ఆవాసం కల్పిస్తున్నాయి. మానవాళికే కాదు సమస్త జీవకోటికి వివిధ రకాలుగా ఉపయుక్తమవుతున్న అటవీ సంపద అంతకంతకు తరిగిపోతున్నది. రెండేళ్ల క్రితం నాటి ప్రపంచ అడవుల స్థితిగతుల నివేదిక ప్రకారం గత రెండున్నర శతాబ్దాల కాలంలో నూటనాలుగు కోట్ల

## ఒక్క మాట

ఎకరాలకుపైగా అడవులు కనుమరుగైనట్లు వెల్లడయింది. ఇక భారతదేశానికి సంబంధించి 2021 నివేదిక ప్రకారం దేశంలో దట్టమైన ఈ అరణ్యాలు కొంతమేరకు పెరిగినప్పటికీ మధ్యస్థసాంద్రమైన అడవులు క్షీణిస్తున్నాయి. భారత్‌లో ముప్పైశాతం మేర కార్చిచ్చులకు గురవుతున్నాయి. ఈశాన్య ప్రాంతాలు పశ్చిమ, మహారాష్ట్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో వివిధ జిల్లాల పరిధిలో ఉన్న అడవుల్లో కారుచిచ్చుల ముప్పు అధికంగా ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇకపోతే అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెట్టి కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు పంట పొలాలు జనావాసాలుగా మార్చడం ఇలా ఒక్కటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతున్నారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా నూట నలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా హరించుకు పోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో రోజుకూ దాదాపు మూడువందల ముప్పై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో స్పష్టం చేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులు నరికివేస్తున్నారు. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అయినా ఆ రహదారులే అడవులను అక్రమంగా నరికివేసి రవాణా చేసేందుకు స్మగ్లర్లకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేక పోతున్నాం. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసి పోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రములు వదులుతున్న పొగ అన్నీ కలిపి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇలా ప్రకృతితో ఎన్నో రకాలుగా మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతో పాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు తరచుగా మాన వాళిపైదాడి చేస్తున్నాయి. యేటా దాదాపు ప్రపంచ వ్యాప్తంగా మూడువందల ఎనభైకిపైగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుకుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో అనారోగ్యం పాలవుతున్నారు. ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటే ముందు జాగ్రత్త చర్యల వల్ల ప్రాణ, ఆస్తుల నష్టం కొంతమేరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్నకారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంత పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి మానవుడు బయటపడలేక పోతున్నారు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పవచ్చు. సాంకేతికంగా, ఆర్థికంగా, ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవచక తప్పలేదు. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల భారి నుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళాఖాతలంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు. 1993లో మహారాష్ట్ర లాతూర్‌లో సంభవించిన భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. 2004లో సునామీ, ఇటీవల తరచుగా వస్తున్న భూకంపాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరాఖండ్ పరిస్థితి అయితే అంచనాలకు అందదు. ఎప్పుడు ఏ రూపంలో వరదలు, భూకంపాలు ముంచుకు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా భారీమూల్యం చెల్లించక తప్పదు.

# ఉపాధ్యాయుల 'దండన ధోరణులు' మారాలి


శ్రీ శ్రీకుమార్

ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులౌతారు. వారి జీవితాలను తీర్చిదిద్ది, వారికి బంగారు భవిష్యత్తు కల్పించడానికి తమ వంతు కృషి చేసే ఆదర్శవంతులూ వారే! అన్ని సందర్భాలలో తల్లిదండ్రులతో సంప్రదించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది. మరపు రానిది. అం దుకే తల్లి, తండ్రీ , గురువు ,దైవం అంటూ తల్లి తండ్రుల తర్వాత గురువుకు ప్రధాన స్థానం కల్పించ బడింది. ప్రతి జీవితానికి బలమైన పునాది వేయగల సౌజన్యశీలురుగా ఉపాధ్యాయుల సేవలు ప్రశస్యమైనవి. తద్వారా సమాజానికి, దేశానికి ఉపయోగకరమైన పౌరులను తయారు చేస్తారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను విద్యార్థుల ఆశయాలను సాకారం చేయడంలో వారికి వారే సాటి. పరిస్థితులు ఎన్ని మారినా ఉపాధ్యాయులకు అందే గౌరవం , గుర్తింపు తరతరాలుగా చెక్కుచెదరడం లేదు. అంతటి గౌరవప్రదమైన వృత్తి జీవితంలోనూ నేడు అక్క డక్కడ వింత ధోరణులు, విచిత్ర పోకడలు పొడసూపుతు న్నాయి. తమ విద్యార్థులు తప్పు చేస్తే మందలించడం సహజం. తప్పు చెప్పడం ఉపాధ్యాయుని బాధ్యత. తప్పని సరి అయితేనే వారిని మందలిస్తుంటారు. అవసరాన్ని బట్టి ఒక దెబ్బ వేస్తారు. ఇలాంటి చర్యలు కేవలం విద్యార్థిని సక్రమ మార్గంలో నడపడానికి మాత్రమే. అంటే దిద్దుబాటు చర్యగానే భావించాలి. తల్లి తండ్రుల తర్వాత ఆ బాధ్యత తనదేనన్న మమకారంతో విద్యార్థులను సత్ప్రవర్తన దారిలోకి మళ్ళిస్తారు. ఇవన్నీ సమంజసమే! కానీ అవి కొన్ని సార్లు దారి తప్పుతున్నాయి. హైదరాబాద్లోని ఒక ప్రైవేట్ స్కూల్లో విద్యార్థిని మనసు మార్చాలి లేదా సరైన దిశగా నడిపించే ఆలోచన చేయడం మంచిది. కానీ ఏ బెత్తంతోనో చూసే చూడకుండా కొట్టబోవడం కరెక్ట్ కాదని ఇటీవల జరిగిన ఒక సంఘటనను పరిశీలిస్తే అర్థమోతుంది. ఒక చర్యలో విద్యార్థికి పొరపాటున కంటికి గాయమైంది.దీనిని చేయడం ఏ రకంగానూ సమర్థించలేం. ఏ విధమైన శిక్షగా మనం పరిగణించాలి? విద్యార్థిని కన్ను కోల్పోతే అది జీవితాంతము నరకమే కదా! తగిలేది, తప్పేది తెలియకుండా, ప్రవర్తించడం దేనికి?. అసలు విద్యార్థులను కొట్టద్దు. తిట్టద్దు. మానసికంగా హింసించవద్దు అంటూ చట్టాలు ఘోషిస్తుంటే ఉపాధ్యాయులు అలాంటి శిక్షలు వేయడం ఆమోదయోగ్యం కాదు. విద్యార్థులను విచక్షణా రహితంగా కొట్టడం ఏ మాత్రం సమంజసం కాదు. చట్టబద్ధం అసలే కాదు. ఆవేశంతో దండించడం కాదు. ఆలోచన ప్రధానం. దేనికైనా ఉపాధ్యాయునికి సహనం అవసరం. ఉపాధ్యాయులు సహనశీలురుగా వర్తించాలి. క్లాసుకు ఆలస్యంగా వచ్చాడనో , హోం వర్క్ చేయలేదనో, తరగతి గదిలో క్రమశిక్షణారాహిత్యంతో అల్లరి చేశాడనో మందలించడం సహజంగా జరిగేది. ఏదైనా కావచ్చు. వీటికి అంత పెద్ద శిక్షలు అవసరం లేదు. ఆ మధ్య ఒక ఉపాధ్యాయురాలు వేడి కత్తితో విద్యార్థినికి వాత పెట్టడం మనం చదివాం. ఎంత అమానుషమైన చర్య? ఇవన్నీ విద్యార్థుల మేలుకోరి ఇచ్చే దండనలైనా, అవి వికటిస్తే పరిస్థితులు దుష్పరిణామాలకు కారకు లౌతాయి. తరగతి గదిలో కులతత్వాన్ని, మతతత్వాన్ని ప్రబోధించే వారు, ఆచరించేవారు, పక్షపాత ధోరణులు ప్రదర్శించే ఉపాధ్యాయులు కూడా ఉంటారని కొన్ని సందర్భాలు చెబుతుంటారు. ఇవన్నీ లౌకిక రాజ్యంలో సహించలేని అంశాలు. తమ పదోన్నతుల కోసం రికార్డులు తారుమారు చేయడం ఉపాధ్యాయులు నీచానికి ఒడిగట్టడం కాదా? వీరేనా రేపటి బాధ్యతగల పౌరులను తయారు చేసేది? వీరేనా దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మిం చేది? ఆలోచించదగిన విషయం. నిన్న మొన్న భూపాల పల్లి జిల్లాలో మరొక దుర్మార్గాన్ని చదివాం. ప్రధానోపాధ్యాయుడిపై కక్షతో విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనంలో విషం కలపడం, ఇందుకు మరి కొంతమంది ఉపాధ్యాయులు, సిబ్బంది సహకరించడం. కథ ఎవరి పైన, శిక్ష ఎవరికి? విద్యార్థుల్లో ఎవరికైనా ప్రాణహాని వాటిల్లితే మొత్తం ఉపాధ్యాయ లోకం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.వీరు మరింత పతనం అయితే అది సామాజిక స్థితిగతులు పాతాళానికి దిగజారడానికి దోహదం చేస్తాయి. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఇలాంటి విషయాలపై ఉపాధ్యాయుల్లో సద్భావనను కలుగచేయగలదు.

# ఉద్యోగాల కల్పనలో ఎఐదే కీలక పాత్ర

ఎస్.సీతారామయ్య

దేశంలో రానున్న కాలంలో ఉద్యోగాల స్వరూపమే అనూహ్యంగా మారిపోయే పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇదివరకు డిగ్రీలుంటేకానీ సరైన ఉద్యోగాలు రాని పరిస్థితి ఉండగా, ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం ముందు డిగ్రీలు చిన్నబోతున్నాయి. దేశంలో ఎఐ(కృత్రిమ మేధ) నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచ స్థాయిలో 88 వరకు ఎఐ ప్రోగ్రాములు అమలవుతున్నాయి,ఉత్పాదక ఆధారిత ఎఐ శిక్షణ నమోదులో అమెరికా, భారత దేశాలు ముందుండడంతో ప్రపంచ వ్యాప్తంగా ఎఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరిగింది. జనరల్ ఏఐ శిక్షణను పెంచడంలో కార్పొరేట్ సంస్థలు ముందుంటున్నాయి. ఈ కార్పొరేట్ సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా 14 మిలియన్ల కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు. జనరల్ ఏఐ వినియోగం ప్రస్తుతం అన్ని రంగాల్లో పెరుగుతోంది. అందుబాటులో ఉన్న సమాచారాన్ని వినియోగించుకుని సరికొత్త చిత్రాలు, పాఠ్యాంశాలు, సంగీతం తదితర అంశాలను సృజించే వ్యవస్థలను జనరేటివ్ ఎఐగా వ్యవహరిస్తున్నారు. ఎఐ నైపుణ్యానికి సంబందించి దేశంలో 67 కంపెనీలు కొత్త విభిన్న నైపుణ్య ప్రతిభపై దృష్టి సారిస్తున్నాయి. 2030 నాటికి దేశంలో 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, మరోవైపు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని, అలాగే ప్రపంచంలో 170 మిలియన్ కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, 92 మిలియన్ ఉద్యోగాలు కోల్పోవడమవుతుందని ఎరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్లుఇఎఫ్) నివేదిక వెల్లడించింది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు: ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి, ఎఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పడుతున్నాయి. దేశంలో బిగడేటా, ఎఐ, మెషిన్ లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు దేశంలో వృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత దేశంలోని ఐటి రంగం ప్రస్తుతం 5.4 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్యను 10 మిలియన్ వరకు రెట్టింపు. చేయాలన్న టార్గెట్ ఉండగా, కేవలం 7.5 మిలియన్ వరకి సాదించగలమని ఆయా రంగ నిపుణులు



చెబుతున్నారు. దీనికి కారణం ఎఐ విస్తరించడం వల్ల ఇప్పుడున్న ఉద్యోగాలు పోతాయన్న భయం వెంటాడుతుండడమే. ప్రస్తుతం ఈ వృద్ధి అంతా డిజిటల్ సాంకేతికత వైపు దూసుకెళ్తాంది, ఎఐ, క్లౌడ్, కంప్యూటింగ్, ఆటోమేషన్ తదితర సాంకేతిక ప్రక్రియలు పారిశ్రామిక, వాణిజ్య సంస్థల ప్రోత్సాహంతో విస్తరిస్తున్నాయి.ఇది వరకటి 10 మిలియన్ ఉద్యోగాల బార్గెట్టు 7.5 మిలియన్ ఉద్యోగాలకు సవరించినప్పటికీ, ఉద్యోగాల రాశి కన్నా నైపుణ్యం, నాణ్యతలకు పట్టం కడుతున్నారు. ఈ ఆధునిక సాంకేతిక నైపుణ్య ప్రక్రియలను అందిపుచ్చుకోగలిగితేనె ఇప్పుడు ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు ఉద్యోగ అవకాశాలు 80 వరకు సాంకేతిక నిపుణులతో 2025 26 వాటికి 20 వరకు పెరుగుతాయని ఐటి రంగ వర్గాలు పేర్కొంటున్నాయి. అత్యంత అధునిక సాంకేతికతల వల్ల 2030 నాటికి దేశంలో 150 బిలియన్ డాలర్ల వరకు ఆర్థిక ప్రయోజనం సిద్ధిస్తుందని అంచనా వేస్తున్నారు. జనరేటివ్ ఎఐ వంటి సాంకేతికతలో ఐటి రంగంలో 2030 నాటికి రెండు మిలియన్ల వరకు కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాయని నివేదికల వల్ల తెలుస్తోంది. దేశంలో ప్రస్తుతం 1700 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఉన్నాయి. వీటి వల్ల 1.9 మిలియన్ మంది ఉద్యోగాలు పొందుతున్నారు. 2030 నాటికి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య 2200 వరకు చేరుకుంటుందని, వాటి ద్వారా 2.5 మిలియన్ నుంచి 2.8 మిలియన్ వరకు ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఐటి నిపుణులు చెబుతున్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు అనేవి ఎదురవుతున్న సవాళ్లకు అనుగుణంగా అనేక రకాల వ్యూహాత్మక విధులను నిర్వహించడానికి బహుళజాతి సంస్థలు స్థాపించే కేంద్రాలు, ఆవిష్కరణ కార్యక్రమాలు, పరిశోధనలు, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను వేగవంతం చేయడం, వనరుల వినియోగాన్ని పెంచడం తదితర విధులను ఈ కేంద్రాలు నిర్వహిస్తుంటాయి. ఐటి రంగంలో ఒప్పందం ప్రకారం ఉద్యోగులను నియమించుకునే విధానంలో 43.5 డిమాండ్తో బెంగళూరు కేంద్ర స్థానంగా ఉన్నప్పటికీ, 13.4 డిమాండ్తో రెండో అత్యధిక స్థానంలో హైదరాబాద్ ఉంది. ఈ ఉద్యోగాల కల్పనలో విద్యార్హతల కన్నా సాంకేతిక నైపుణ్యమే కీలక పాత్ర వహిస్తోందన్నది ఉద్యోగార్థులు గమనించవలసిన కీలకాంశం.

Main tab page 111_Main tab page 111.qxd 8/29/2025 11:55 PM Page 1



## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**కొత్తపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



కొత్తపట్నం బీచ్‌లో వినాయక చవితి సందర్భంగా వినాయక నిమజ్జనానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు చేయాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియజేశారు. అన్ని శాఖలను అందుబాటులో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. వాతావరణం సక్రమంగా లేని కారణంగా సముద్రం లో అలలు ఎగసిపడుతున్నాయని భక్తులు సముద్రం లోపలికి వెళ్లకుండా పోలీసు వారి సహాయంతో నిమజ్జనం చేసుకోవాలని తెలియజేశారు. నిరంతరం ఐదు డ్రోన్ కెమెరాల సహాయంతో నిమజ్జనాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. పారిశుధ్య పనులు నిరంతరం చేయించాలని పంచాయతీ కార్యదర్శి సంపత్ కు తెలిపారు. విలువైన వస్తువులు ధరించుకొని సముద్రానికి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సముద్రం లోపల చిన్నచిన్న గుంటలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకొని నిమర్జన కార్యక్రమాన్ని చేసుకోవాలని సూచనలు చేశారు. శబ్ద కాలుష్యం లేకుండా డీజే లు కొత్తపట్నం వరకే పరిమితం చేయాలని సముద్రం వరకు రాకూడదని హుకుం జారీ చేశారు. ఆదివారం రోజు ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారని ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశ డిఎస్పి రమణ కుమార్, టూ టౌన్ సీఐ మేడ శ్రీనివాసరావు, ఎస్బి సీఐ రాఘవేంద్రరావు, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, చీమకుర్తి ఎస్ఐ కృష్ణయ్య ,మెరైన్ ఎస్ఐ సుబ్బారావు ,పంచాయతీ కార్యదర్శి సంపత్ ,మత్స్యకార నాయకులు పిన్ని దేవప్రసాద్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో ఉత్సాహంగా జాతీయ క్రీడా దినోత్సవం

**- క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు - ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురసరించుకొని ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతకు కళాశాల యాజమాన్యం ప్రోత్సాహకాలు అందజేసింది. ఈ సందర్భంగా కళాశాలలోని క్రీడాకారులు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులంతా ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేశారు. దేశంలోని ఎంతోమంది క్రీడాకారులకి ధ్యాన్ చంద్ స్ఫూర్తి అని ఆయన్ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని దేశానికి పతకాలు సాధించేంత ఎత్తుకు ఎదగాలని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి గారు అన్నారు. క్విస్ విద్యాసంస్థల్లో క్రీడలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని, ఎంతోమంది విద్యార్థులు క్రీడల్లో రానిస్తున్నారని క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాలేజి యాజమాన్యం గిడుగు వెంకట రామ్మూర్తి గారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఫిజికల్ డైరెక్టరీ విభాగానికి చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**





రోజురోజుకు తెలుగు భాషను ఉపయోగించటం తగ్గిపోతూ ఉందని దాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి చంద్రమోలేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఒంగోలు బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జి.కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి తెలుగు భాషా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. గతంలో గల గ్రాంథిక భాష యొక్క ఇబ్బందిని వ్యవహారిక భాష యొక్క అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి మామిల్లపల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొని తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని, తెలుగు భాష యొక్క అవసరాన్ని నొక్కి వక్కాణించారు. ఇతర భాషలను, ఇతర శాస్త్రాలు ఎన్ని నేర్చుకున్నప్పటికీ మాతృభాష మాత్రం విడనాడ రాదని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష పండితులు తెలుగు భాషా దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. విద్యార్థులు తెలుగుభాష యొక్క ఔన్నత్యాన్ని తెలుపుతూ అనేక మంది విద్యార్థులు పాటలు, పద్యాలు, భరతనాట్యము, ఫోక్ డాన్స్, వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డి.చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరక్షరాశులని అక్షరాస్యత వైపు చేయటమే ఉల్లాస్ అక్షరాంధ్ర ఉద్దేశం

**కొత్తపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



కొత్తపట్నం మండల కేంద్రంలోని మహిళా సమైక్య మండల కార్యాలయం నందు ఏపిఎం కె విజయలక్ష్మి అధ్యక్షతన ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వివోఏలు, వాలంటీర్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లు మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ శిక్షణను ఉద్దేశించి వయోజన విద్య డివిజనల్ సూపర్వైజర్ టి పోతురాజు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో బడి మానేసిన వారికి వయస్సు 15 59 సంవత్సరాలు లోపు ఉన్న స్త్రీ ,పురుషులకు ఉపయోగపడే కార్యక్రమం అని ఆయన తెలియజేశారు. అదేవిధంగా వాలంటీర్ టీచరుకు కనీస విద్యా అర్హత పదవ తరగతి నిర్ణయించబడిందని, వారు ఒక్కొక్కరు పది స్వయం సహాయక సంఘాలు, శ్రీశక్తి సంఘాలు లలో నిరక్షరాస్యత నుండి అక్షరాస్యత వైపుకు అడుగులు వేయాలని తెలిపారు .వాలంటీర్ స్వచ్ఛందంగా సేవ చేసే విధంగా ఉండాలని తెలియజేశారు. మహిళలని అక్షరాస్యత వైపు అడుగులు వేయుటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లాలో 1,29497 మంది ని అక్షరాస్యతలుగా అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుందని తెలియజేశారు. ఏపీఎం విజయ్ కుమారి మాట్లాడుతూ మండలంలో 2981 మందిని అక్షరాసులుగా చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగరాజు, వెలుగు సిబ్బంది, సీసీలు, వివోఏలు, వాలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: జేసి

**ఒంగోలు, ప్రభాతవార్త**



మాతృభాష అయిన తెలుగు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్‌తో పాటు డీఆర్వో బి.చిన్న ఓబులేషు, ఇతర అధికారులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాష లోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియచెప్పిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి అని కొనియాడారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అధికారిక కార్యక్రమాలలోనూ, ఉత్తర ప్రత్యుత్తరాల లోనూ తెలుగు భాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన చెప్పారు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని ఆయన పిలుపునిచ్చారు. తాను సివిల్స్ పరీక్షలు సైతం తెలుగులోనే రాసిన విషయాన్ని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రస్తావించారు. కార్యక్రమంలో కలెక్టర్ పరిపాలన అధికారి రవి, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## నేడు జాబ్‌మేళా

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లా ఉపాధి కార్యాలయం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేటు లిమిటెడ్, హీరో మోటోకార్ప్స్, ఎంఆర్ఎఫ్ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, కంపెనీలో మెషిన్ ఆపరేటర్, ప్రొడక్షన్ ట్రైనీ, అసెంబ్లింగ్ ఆపరేటర్ జియో ఫైబర్ ఇంజనీర్ అండ్ మేనేజర్, బిజినెస్ డవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్, సెక్టార్‌లలో వివిధ రకాల ఖాళీలను భర్తీ చేయుటకు ఏదైనా విభాగంలో టెన్త్, ఐటీఐ, ఇంటర్మీడియేట్, డిప్లమో, ఏదైనా డిగ్రీ చదువులు, పూర్తి చేసిన వారికి ఇంటర్వ్యూలు జిల్లా ఉపాధి కార్యాలయం, ఒంగోలు నందు ఈనెల 30వ తేదీన ఉదయం 10గంటల నుండి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్ధులకు జీతం నెలకు రూ.10వేలు నుండి రూ.19,500లు వరకు ప్లస్ పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని, కే.రమాదేవి, జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి తెలిపారు. కావున జిల్లాలోని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య గల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఇంటర్వ్యూకు ఆధార్ కార్డు, సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కే.రమాదేవి,జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్‌టీటీపీఎస్://ఎంప్లాయిమెంట్.ఏపీ.జీవోవీ.ఇన్/ లేదా ఆఫీసు పని సమయాలు 08592-281776లను సంప్రదించగలరు.

# పలు మండలాల్లో జేసీ విస్తృత పర్యటన







**మద్దిపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**

శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మద్దిపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మద్దిపాడు మండలం సీతారామపురం గ్రామాన్ని సందర్శించి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును తనిఖీ చేశారు. కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని బంక్ యాజమానులకు ఆయన తెలియజేశారు. ఈ తనిఖీల్లో భాగంగా బ్యాంకుల్లో నిల్వ ఉంచిన పెట్రోల్, డీజిల్ నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. పెట్రోల్ బంకులో గాలి, నీరు, బాత్‌రూమ్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పెట్రోల్ బంకు యజమానులకు పలు సూచనలు తెలియపరిచారు. తదుపరి మద్దిపాడు మండల కేంద్రంలో పైపాలెం రేషన్ షాపును సందర్శించి రేషన్ స్టాక్ రిజిస్టర్స్‌ను బియ్యం నాణ్యతను, స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయడంలో భాగంగా మద్దిపాడు పైలానికి చెందిన పిన్నిటి నారాయణమ్మ(79) ఇంటికి జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ వెళ్లి రేషన్‌ను అందజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వెల్లంపల్లి గ్రామంలో పర్యటించి జిల్లా వ్యవసాయ శాఖాదికారితో కలిసి నందిని ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులు అమ్మే విధానంను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నకిలీ ఎరువులు, పురుగు మందులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువులను అధిక ధలకు అమ్మే వారిపై అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. ఎరువులు, పురుగుమందుల నిల్వలను తెలియజేస్తూ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఎరువుల దుకాణం దారులకు సూచించారు. అనంతరం జేఎంఆర్ సినిమా థియేటర్‌ను తనిఖీ చేసి ప్రేక్షకులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్యాలయానికి తాళం.. కరెంటు కట్

**నాగులుప్పలపాడు, ఆగష్టు 29, ప్రభాతవార్త**





నాగులుప్పలపాడు మండలంలోని ఉపాధి కార్యాలయానికి తాళం పడింది. దీంతో కరెండు బకాయిలతో విద్యుత్ సిబ్బంది కరెంట్ కట్ చేశారు. దీంతో సిబ్బంది చేసేదేమి లేక స్థానిక ప్రభుత్వ కార్యాలయాల నీడలో సేద తీరుతున్న సంఘటన నాగులుప్పలపాడు మండలంలో జరుగుతుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఉపాధి కార్యాలయం అద్దె భవనంలో గత రెండు సంవత్సరాల నుండి పని చేస్తుంది. ప్రతి నెల 10వ తేదీన అద్దె చెల్లించాల్సి ఉంది. అయితే సంవత్సర కాలం నుండి అద్దె చెల్లించకుండా కరెంటు యొక్క ఇల్లు కట్టకుండా కాలం వెల్లదీస్తున్న సిబ్బందికి ఇంటి యజమాని షాక్ ఇచ్చారు. కార్యాలయానికి తాళం వేయడంతో పాటు పవర్ కట్ చేయించడంతో సిబ్బంది పైఅధికారులకు విన్నవించగా అంత డబ్బు ఇవ్వలేక ఏపీవో సిబ్బంది వివాదాలు దాకా వెళ్తున్నాయి.

### ఫీల్డ్ అసిస్టెంట్‌లు చందాలు ఇవ్వండిః

ఉపాధి కార్యాలయానికి అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యజమాని తాళాలు వేయడంతో సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా ఫీల్డ్ అసిస్టెంట్లనుఅద్దె చెల్లించాలని, ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు చందాలు రూపంలో అద్దె చెల్లించేందుకు విరాళాలు అందించినట్లు వినికిడి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఉపాధికి తాళాలు తొలగించి డబ్బులు వసూళ్లు చేస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు ఫీల్డ్ అసిస్టెంట్‌లు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన దామచర్ల సత్య

**టంగుటూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త**



విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును జోన్-1 ఇన్‌ఛార్జీ, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పం అందజేసి స్వాగతం పలికారు.

## అంతర్జాతీయ ఛాంపియన్ షిప్‌లో రాణించిన మాస్టర్ అబ్దుల్ రషీద్ కుంగ్ ఫూ విద్యార్థులు

**గిద్దలూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :**



హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఈనెల 24వ తేదీ ఆదివారం జరిగిన అంతర్జాతీయ ఛాంపియన్ షిప్‌లో గిద్దలూరులోని మాస్టర్ అబ్దుల్ రషీద్ కుంగ్ ఫూ విద్యార్థులు ప్రతిభ కనబరచి రాణించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 7బంగారు పతకాలు, 4 రజత పతకాలు, 2 బ్రౌన్ పతకాలను సాధించినట్లు మాస్టర్ అబ్దుల్ రషీద్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ అబ్దుల్ రషీద్, పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ బృందం

**సంతనూతలపాడు, ఆగష్టు 29, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని భూమాత ఫర్టిలైజర్స్ షాపు నందు ఉన్న ఎరువులు, పురుగు మందులను శుక్రవారం నాడు సంతనూతలపాడు మండల వ్యవసాయాధికారిణి పి.పావనితో కూడిన వ్యవసాయ బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా సరైన 6 ఫారం చూపించని కారణంగా ఎంఓపీ ఎరువు మూడు టన్నుల 88,800 రూపాయల విలువ కలిగినటువంటిసరుకును అమ్మకాలను నిలుపుదలచేశారు. నాణ్యత పరీక్షల కోసం ఎరువులు, పురుగు మందులను శాంపిల్స్ ని ల్యాబ్‌కి పంపించారు. యూరియా నిల్వలు భౌతికంగా ఉన్న స్టాక్‌కు, ఈపాస్ మిషన్ నందు ఉన్న స్టాక్‌కు వ్యత్యాసం ఉన్నదా లేదా అని పరిశీలించి, యూరియా ఎరువును అవసరమైన రైతులకు వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడునని మండల వ్యవసాయాధికారిణి పి.పావని హెచ్చరించారు.

## బాలల సమగ్ర అభివృద్దే బంగారు బాల్యం ప్రధాన లక్ష్యం

**- తహాశీల్దార్ రవిశంకర్**

**కనిగిరి, ఆగష్టు 29, ప్రభాతవార్త**




కనిగిరి మండలం ఎరువారిపల్లి గ్రామంలో బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, విద్య ప్రాధాన్యత, బాలికల రక్షణ వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ర్యాలీలో సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. తహాశీల్దార్ ఏవీ రవిశంకర్ మాట్లాడుతూ బాలల సమగ్ర అభివృద్దే బంగారు బాల్యం ప్రధాన లక్ష్యం. గత సంవత్సరం ఇదే రోజున మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, నోబెల్ అవార్డు గ్రహీత కైలాస సత్యార్థి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ఒక సంవత్సరం కాలంలో అనేక గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టబడి, బాలల హక్కులపై విస్తృతమైన చైతన్యం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఆర్ఐ సుధాకర్, వీఆర్ఓ ప్రసాద్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంబశివ ప్రసాద్, గ్రామ బంగారు బాల్యం కమిటీ సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, రిటైర్డ్ ఎంఈఓ నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, మహిళా సంఘాలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసం తవ్వకాలు

**- 6 మంది అరెస్టు - మరో నలుగురు పరారి**

**- వివరాలు వెల్లడించిన డీఎస్పీ**

**హనుమంతునిపాడు, ఆగష్టు 29, ప్రభాతవార్త**



గుప్తనిధుల తవ్వకాలు చేస్తున్న ముఠాను అరెస్టు చేయడం జరిగిందని హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు తెలిపారు. 6మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి గుప్తనిధుల తవ్వకాలకు వినియోగించే సామాగ్రి, ఒక వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకు సంబంధించిన వివరాలను కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావులతో కలిసి శుక్రవారం హనుమంతునిపాడు పోలీసు స్టేషన్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వెల్లడించారు. పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గిద్దా ఏడుకొండలు, కండే మధుబాబు, కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుంకిశాల రీగన్, కనిగిరి పాతూరు గ్రామానికి చెందిన పాలపర్తి రాజు, కనిగిరిటౌన్ దురువు బజారుకు చెందిన షేక్ పాచ్చావలి, పామూరు టౌన్‌కు చెందిన వేముల ఏడుకొండలు అను వీరిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వీరందరూ తమ దురాశతో జల్సాలు నిమిత్తం పాతబడిన దేవాలయాల యందు గల బంగారు నిధులను త్రవ్వి వచ్చిన డబ్బులతో విలాసాలు చేయాలనే ఉద్దేశంతో ఒక ముఠాగా ఏర్పడి హనుమంతునిపాడు మండలంలోని నందనవనం పంచాయతీలో గల మల్లప్ప శాల అడవిలో ఉన్న రంగనాయక స్వామి గుడి నందు ప్రవేశించి గత కొద్ది రోజులుగా బంగారు నిధుల కోసం తవ్వకాలు జరుపుతుండగా ఈనెల 22న ఉదయం సుమారు 05.30 గంటలకు ఫిర్యాదు మరో ఇంకొక వ్యక్తికి వచ్చిన సమాచారంతో సదరు ప్రదేశానికి వెళ్లి అడ్డుకోవడానికి ప్రయత్నించగా పైన తెల్పిన ముద్దాయిలు గడ్డపారలతో, చెలకపారలతో పిర్యాది, పిర్యాదితో పాటు వెళ్ళిన వ్యక్తిపైన చంపడానికి దాడి చేయపోగా వారు ఇద్దరు ఇక్కడ నుండి పారిపోయి నందనవనం గ్రామానికి వచ్చి మరికొంత మంది గ్రామస్తులను అక్కడికి తీసుకొని వెళ్ళగా, అక్కడ ఉన్న ముద్దాయిలు అందరూ గ్రామస్తుల రాకను గమనించి పారిపోయారని, తర్వాత ఫిర్యాది రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి ముద్దాయిలను కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ పర్యవేక్షణలో కనిగిరి సీఐ ఖాజా వలి ఆధ్వర్యంలో హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు వారి సిబ్బంది చాకచక్యంగా పట్టుకుని వారిని గురువారం రాత్రి 10.40గంటలకు కనిగిరిలోని సాధన రెస్టారెంట్ వద్ద అరెస్టు చేయడం జరిగిందని వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన సామాగ్రి, ఒక వాహనం స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎవరైనా గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

6_6.qxd 8/30/2025 12:16 AM Page 1



# ఘనంగా గణనాధులకు వీడ్కోలు

**సింగరాయకొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా గత మూడు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాధులను శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. మండల కేంద్రం సహ గ్రామాలలో ప్రతిష్టించిన గణనాధులను ప్రత్యేక అలంకరణతో వాహనాలపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ వీధులలో భక్తులకు దర్శనమిచ్చిన గణనాధులకు భక్తులు పూలు, పండ్లు, టెంకాయలు సమర్పించి దర్శించుకున్నారు. గణనాధుల ఊరేగింపులో యువత డీజే సౌండ్స్, బాణాసంచా, నృత్యాలు, కోలాటాలతో సందడి వాతావరణం నెలకొంది.అనంతరం విగ్రహాలను పాకల సముద్రతీరానికి తరలించి నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జనాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్.ఐ. బి.మహేంద్ర ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్వాన్ జ్యోతి చంద్రమోళికి తెలుగు కీర్తి పురస్కారం

**అద్దంకి , ఆగస్టు 29, ప్రభాతవార్త**



తెలుగు భాషకు ఎంతో సేవ చేసి, గ్రంధాలలో వుండే గ్రాంధికభాష మాకొద్దు అంటూ వ్యావహారిక భాష కోసం, ప్రజల భాష కోసం పోరాటం చేసి, మనం ఏదైతే మాట్లాడుతున్నామో అదే రాతగా కూడా వుండాలని పోరాడి విజయం సాధించిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి ఉత్సవాలను తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం మన అదృష్టం గా భావిస్తున్నామని పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి రాజా తెలుపుతూ భాష, సాహిత్యం, జానపద, చారిత్రక, శాసన పరిశోధనలో అత్యుత్తమ కృషి చేసిన విద్వాన్ జ్యోతి చంద్రమోళికి తెలుగుకీర్తి పురస్కారం ఇవ్వడం మాకెంతో గర్వకారణంగా వుందని తెలిపారు. హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం (పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం)లో జరిగిన ఈ కార్యక్రమంలో హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, కంచర్ల గోపన్న (రామదాసు) పదవ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు,గిడుగు వెంకట రామమూర్తి ముని మనుమడు గిడుగు వెంకట కృష్ణారావుల చేతుల మీదుగా విద్వాన్ జ్యోతి చంద్రమోళికి దుశ్శాలువా, ముత్యాల హారం,సర్టిఫికెట్, మెమెంటో ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా సత్కరించారు. వీరితో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి తెలుగు భాష కోసం కృషి చేసిన, చేస్తున్న మరికొంత మందికి ఈ పురస్కారం ప్రదానం చేశారు.

## మార్కెట్ యార్డు పరిధిలో అన్నగారి సంతలు నిర్వహణ

**- ఆదివారం అద్దంకిలో బుధవారం మేదరమెట్లలో, శుక్రవారం జె.పంగులూరు**

**అద్దంకి , ఆగస్టు 29 ప్రభాతవార్త**

అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు పాటు అన్నగారి సంతను నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ వి.పద్మావతి తెలిపారు. రైతులు పండించిన కూరగాయాలు, పండ్లు, తదితర పంటలను నేరుగా రైతులే ఈ సంతలలో విక్రయించుకోవచ్చునని, చైర్మన్ వివరించారు. ఆదివారం రోజు అద్దంకి మార్కెట్ యార్డు ఆవరణలోను, ప్రతి బుధవారం మేదరమెట్లలోను, ప్రతి శుక్రవారం జె.పంగులూరులోను మార్కెట్ కమిటీకి సంబంధించిన గోదాముల ఆవరణలో ఈ సంతలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. రైతులు నేరుగా ఆయా సంతలలో తమ పంటలను విక్రయించినందువలన కొనుగోలు దారులకు అనువైన రేట్లకు కూరగాయలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ఈ సంతలను నిర్వహిస్తుందని, రైతులు వినియోగదారులు, ఈ సంతల ద్వారా లబ్ధిపొందాలని ఆమె సూచించారు. పండించిన పంటకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే పాలకమండలి లక్ష్యమని ఆదే విధంగా వినియోగదారునికి కూడ నాణ్యమైన సరుకు సరసమైన ధరలకు అందించడం కూడ పాలకమండలి లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ నేపధ్యంలో అటు రైతులు, వినియోగదారులు ఈ అన్నగారి సంతను వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## తెలుగువారి ఆత్మగౌరవం, తెలుగు భాషా దినోత్సవం

**అద్దంకి , ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండలంలోని బొమ్మనంపాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తెలుగు భాషా దినోత్సవాన్ని, జాతీయక్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ అర్ధం గాని గ్రాంధిక భాష మాకు అవసరం లేదంటూ ప్రజలు మాట్లాడే వ్యావహారిక భాష కోసం పోరాడి, సాధించిన పిడుగు గిడుగు వారని, అటువంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని మన మాతృభాష కోసం మనం కృషి చేయాలని కోరారు. తెలుగు భాషోపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ తెలుగు భాష కోసం అవిరళ కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు , గురజాడ అప్పారావు బాల్యం నుండి మంచి స్నేహితులని, ఇద్దరూ వ్యావహారిక భాష కోసం పోరాడారని, గిడుగు వారు ఎంతో కష్టపడి సవర భాషా నిఘంటువు ను తయారు చేసారని తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయులు కె.సుబ్బారావు మాట్లాడుతూ 8 ఒలింపిక్స్ లో 7 సార్లు గోల్డ్ కప్ సాధించడంలో మేజర్ ధ్యాన్ చంద్ కృషి ఎంతో వుందని, హాకీ మాంత్రికుడుగా పేరుపొందిన ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కంచర్ల అనిత, ఉపాధ్యాయులు హజ్రత్ అలీ,డి.నాగేశ్వరరావు,చక్రపాణి యాదవ్,కే.ఎన్.జి.శ్రీను, మేదరమెట్ల శ్రీనివాసరావు, పి.వెంకటరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### కొరిశపాడు మండల వైఎస్ఆర్‌పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులుగా ఆశోక్

**కొరిశపాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త**



మండలంలోని దైవాలరావూరు గ్రామానికి నూకతోటి ఆశోక్‌ను కొరిశపాడు మండల వైఎస్ఆర్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షునిగా నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీచేశారు. ఆయన పార్టీ అవిర్భావం నుండి ఆశోక్ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి సమన్వయకర్త, పానెం చిన్న హనిమిరెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు వైవిభద్రారెడ్డిలు తనపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

## పంటల సాగులో సేంద్రీయ యాజమాన్య పద్ధతులు పాటించి రసాయనక ఎరువులు వాడకం తగ్గించాలి

**జె. పంగులూరు , ఆగస్టు 29 ,ప్రభాతవార్త**



సారవంతమైన నేలల కోసం సేంద్రియ ఎరువులు వాడకంతో రైతులకు మంచి లాభాలు చేకూరుతాయని వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోనికొండమూరు సచివాలయం ప్రాంగణం లో వ్యవసాయ అధికారి డి.సుబ్బా రెడ్డి అధ్యక్షతన ఆత్మ ప్రకాశం వారి సౌజన్యంతో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకంతో భూమిలో సమతుల్యత కోల్పోయి, పంటలపై చీడపీడలు ఆశిస్తున్నాయన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షల అనుగుణంగా పంటలు సాగు చేపెట్టాలన్నారు. సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతుల్లో భాగంగా రసాయనితోపాటు జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు వినియోగించాలని, పంటలపై ఆశించే పురుగులు నివారణకు పూర్తిగా పురుగుమందులపై ఆధారపడకుండా వివిధ రకాల కషాయాలను వాడటం వలన పంటలపై వచ్చి పురుగులు, తెగుళ్ల నివారించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి శిరీష మాట్లాడుతూ బీజామృతం, ఘన, ద్రవ బీజామృతాలు తయారీ, శాఖ బెల్లం కషాయం తయారీ విధానము, పి.ఎం.డి.ఎస్ విత్తన కిట్లు సాగు చేయడం వలన కలిగే ఉపయోగాలు గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ సమావేశంలో సర్పంచి శివమ్మ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు సూచనలు పాటిస్తూ ప్రతి రైతు రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లీ పురుగు మందుల అవశేషాలు లేని పంట ఉత్పత్తులు పండించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. సమావేశంలో నాయకులు కాటా అంజయ్య , మక్కెన శ్రీనివాసరావు, రైతు సేవ కేంద్ర అధికారులు మస్తాన్, సాయి కృష్ణ, మస్తానయ్య మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**మార్టూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మద్ది సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మార్టూరు నందు జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష విశిష్టత గురించి వ్యాయామ ఉపాధ్యాయులు పి.కోటేశ్వరరావు, కే.పాల్ మిల్టన్ తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమా దుర్గలు వివరించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు దాత మక్కెన వీరరాఘవులు 210 బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రూత్ మెర్సీ జాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జోత్సవాలు ప్రారంభం

**బల్లికురవ, ఆగస్టు 29, ప్రభాతవార్త**



గణేష్ నిమజ్జోత్సవాలు శుక్రవారం నుండి ఘనంగా ఆరంభమయ్యాయి. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు నుంచినిమజ్జన కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.శుక్రవారం మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలోని బలరాంకాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడు గ్రామోత్సవం నిర్వహించుకుంటూ నిమజ్జనానికి తరలివెళ్లాడు. ఈ సందర్భంగా నిమజ్జనంలోని పరమార్ధాన్ని వేద పండితులు ఇంకొల్లు సుధీర్‌శర్మ ఈ విధంగా వివరించారు. భారతీయ సనాతన ధర్మాన్ని అనుసరించి ప్రతి దేవత కార్యక్రమం వెనుక పరమార్ధం ఖచ్చితంగా ఉంటుంది. నీటిలో నుండి భూమి ఏర్పడింది. అదే విధంగా జడ పదార్ధమైన పుడలి నీటితో చేరినప్పుడు ప్రాణ శక్తి జనించి ఆహార పదార్ధాలను, ఔషధాలను అందిస్తుంది. జడ చైతన్య వస్తువులైన మట్టి, నీళ్ల కలయికతో వినాయక విగ్రహం ఏర్పడుతుంది. ఆరాధన అర్హతను పొందుతుంది.యోగ శాస్త్రం ప్రకారం మూలాధార చక్రానికి విఘ్నేశ్వరుడు అధిష్టాన దేవత, మూలధారం పృద్వితత్వం అందుకే లంభోదరని మట్టితోనే చేయాలని చెబుతారు. ఏ తత్వంతో ఏర్పడిన వస్తువు చివరికి మరలా అదే తత్వంలో కలిసిపోవడం సృష్టి ధర్మం. అంతే కాకుండా వినాయక విగ్రహాలు నీళ్లలో కలవటం వల్ల అందులోని పంచ తత్వాలు నీటిలో కలిసిపోతాయి.అదే విధంగా ఔషధ గుణాలు కలిగిన 21 రకాల పూజ పత్రాలు, విగ్రహంతో పాటు, వీటిలో కలయటం వల్ల ఆ నీటిలోని కాలుష్యం కరిగి పోతుంది. రోగకారక క్రిములు నశిస్తాయి అంటూ నిమజ్జనంలోని పరమార్ధాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు భద్రతా కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఈకార్యక్రమంలో తెలుగుయువతఅధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షులు దరిశి రామస్వామి, తెలుగు యువత కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవం

**బల్లికురవ, ఆగస్టు 29, ప్రభాతవార్త**



తెలుగు భాషా దినోత్సవం వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఘనంగా కొనసాగింది. వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రత్యేక సభలు నిర్వహించి పదో తరగతి, ఇంటర్, వార్షిక పరీక్షలలో తెలుగులో అత్యుత్తమ ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ప్రోత్సహకాలు, బహుమతులు, అందజేయడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు మాట్లాడుతూ మాతృభాష యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలోని విద్యార్థులు తెలుగు మాధ్యమంలో ఉన్న మాధుర్యాన్ని గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్‌చందు విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు భాషలోనే బోధన, ప్రజా పరిపాలన కొనసాగిన నాడు తెలుగు భాషకు పరిపూర్ణత చేకూరుతుందన్నారు. ఐక్యరాజ్య సమితి విద్యా సాంస్కృతిక సంస్థలోని 6000 భాషలలో మూడు వేల భాషలు కాలగర్భంలో కలిసిపోతాయని పేర్కొందన్నారు. తెలుగు భాషలోని కమ్మదనం, తీయదనం, ప్రపంచ చరిత్ర ఉన్నన్ని రోజులు కమనీయ పదాలతో చిరస్థాయిగా నిలిచిపోవాలని వక్తలు అభిలాషించారు. 8వ తరగతి విద్యార్థి గురుశ్యామ్ గిడుగురామ్మూర్తి పంతులు వేషధారణలో ప్రదర్శించిన ఏకపాత్రాభినయం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు కవయిత్రి గంగవరపు సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**- తహశీల్దార్, వ్యవసాయశాఖ ఏవో హెచ్చరిక**

**తాళ్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**



ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బచ్చుల వెంకట రమణారావు, మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదురావు హెచ్చరించారు. మండల కేంద్రంలోని తాళ్లూరులో శ్రీ లక్ష్మీ వెంకట రమణ, ట్రేడర్స్, శ్రీకృష్ణ ఎంటర్ ప్రైజెస్ ఎరువుల దుకాణాలను త్రిసభ్య కమిటీ తనిఖీ చేసింది. దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువులను, రికార్డులను పరిశీలించారు. అన్ని రకాల ఎరువులు 77.35 మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నట్లు తెలిపారు. రైతాంగానికి నిర్ణీత ధరలకు అందించాల్సిన ఎరువుల విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని దుకాణం యజమానులకు సూచించారు. అధిక ధరలకు విక్రయించినా, కావాలని ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. షాపులలోని రికార్డుల ఆధారంగా స్టాక్‌ను పరిశీలించారు. యూరియా బస్తాలు నిల్వలను పరిశీలించారు. బస్తాల బరువును పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై జి.మోహన్‌రావు, పాల్గొన్నారు.

## దోర్నాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**- హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి**

**పెద్దదోర్నాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుక, తెలుగు భాషా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, ఎస్.అనసూయదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామానాయక్, హెచ్ రామానాయక్, తదితరులు క్రీడా జ్యోతి ప్రజ్వలన, క్రీడా ప్రతిజ్ఞ చేసి, మేజర్ ధ్యాన్ చంద్, చిత్రపటానికి, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, ఉపాధ్యాయులు అనసూయదేవి మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ ముందంజలో ఉండాలని, ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు వి.నాగమూర్తి మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కోరారు. స్టాఫ్ సెక్రటరీ షేక్ రహమత్ మాట్లాడుతూ ఆటలు శారీరక దారుఢ్యానికి మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఫిజికల్ డైరక్టర్-1 పి.రామా నాయక్ మాట్లాడుతూ భారత క్రీడా రంగానికి వన్నె తెచ్చిన ఆణిముత్యం, మేజర్ ధ్యాన్ చంద్ అని, స్ఫూర్తిదాయక జీవితాన్ని, క్రీడల ఆవశ్యకతను, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఫిజికల్ డైరక్టర్-2 హెచ్ రామా నాయక్ మాట్లాడుతూ విశ్వ విజేతగా నిలిచిన హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్, అత్యంత క్రీడా నైపుణ్యత కలిగి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిన మెరుపు వీరుడు అని కొనియాడారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యాం ప్రసన్న తాంజలి, ఫిజికల్ డైరక్టర్ పి.రామానాయక్, హెచ్ రామానాయక్, ఉపాధ్యాయులు విజయ మానిక్యం, వి.నాగమూర్తి, ఎస్.అనసూయదేవి, షేక్ రహమత్, టి.వెంకట శివ, షేక్ అబ్దుల్ సలాం, డి.పోలయ్య, కే.కిరణ్ కుమార్, కే.శిరీష రాణి, షేక్ మహబూబ్ బి, ఎంకే మహాదేవి, కే.ఆవులయ్య, కే.ప్రసాద్, ఎం.అనిత, సయ్యద్ నాయబ్ రసూల్, టి.నరేష్, కార్తిక్, ఇతర సిబ్బంది రామసుబ్బారెడ్డి, శ్రీరామ్,డి.మధు,టి.సౌమ్య, జెడ్ సౌజన్య,ఎస్ఎంఎస్ చైర్మన్ షేక్ ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

**దొనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫోటో05

## చంద్రన్న పచ్చదనం కార్యక్రమం

**దొనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త**





దొనకొండ మండలం, ఇండ్ల చెరువు, గ్రామంలో చెంచయ్య, పత్తి వెంకటేశ్వర్లు, పనిధపు అనంత రాములు అధ్యక్షతన గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ గారి ఆదేశాలతో,గురువుఅచ్చెన్నాయుడు ఆసీసులతో,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు లకు,మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ మానవ వాలి మనుగడకు మొక్కలు లేకపోతే ప్రమాదం పొంచి ఉంది అని సురేష్ అన్నారు.ఓజోన్ పొరను రక్షించాలి అంటే మొక్కలు విరివిగా నాటాలి అని,అన్నారు.వాతావరణంలో సమతుల్యతగా ఉండాలి అంటే అందరూ మొక్కలు నాటి పెంచాలి అని, ఎండలు లేకుండా వాతావరణం బాగా ఉండాలి అన్న మొక్కలు పెంచాలిఅని అన్నారు.ఈ కార్యక్రమం,పత్తిసుబ్బయ్య,సుబ్బారావు, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.పి రేట్లకే ఎరువులు అమ్మాలి

**పొన్నలూరు, ఆగస్టు29,ప్రభాతవార్త**





రైతులకు ఎరువులను ఎం.ఆర్.పి రెట్లకే అమ్మాలని, రైతుకి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని వ్యవసాయాధికారి వి.రాము డీలర్లకు తెలిపారు. మండల కేంద్రమైన పొన్నలూరులోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో ఒంగోలు విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయధికారి ఆధ్వర్యంలోశుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వి.రాము మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేపట్టామన్నారు.ఆయా దుకాణాలలోనిల్వ పట్టికలో ఉన్న ఎరువుల నిల్వలను, ధరలను పరిశీలించి ,భౌతికంగా మరియు ఈ పాస్ మిషన్ లో ఉన్న స్టాక్ ను పరిశీలించామన్నారు.ఒక దుకాణంలో నిల్వ ఉన్న ఎరువులకు సరైన ఫారం (0)ఓ సర్టిఫికెట్ లేనందున తాత్కాలికంగా రూ 55,000 రూపాయల స్టాక్ ను,మరొక దుకాణంలో వచ్చిన స్టాక్ ను ఈ పాస్ మిషన్ లో నమోదు చేయనందున 2,27,571 రూపాయల విలువైన ఎరువుల నిల్వలను తాత్కాలికంగా అమ్మకాన్ని నిలుపదల చేస్తున్నట్లు తెలిపారు. డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డులో ఎప్పటికప్పుడు స్టాక్ నిల్వలను చూపిస్తూ, ఎం.ఆర్.పి రెట్లకే అమ్మాలని, రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ,అలాగే ఎరువులను సప్లయ్ చేసే వారి నుండి ఫారం (0)ఓ తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలలో ఇన్స్పెక్టర్ సి.హెచ్.రవిబాబు, తహశీల్దార్‌వి.ఎస్.పాల్,కానిస్టేబుల్స్ కృష్ణ,సురేష్,పొన్నలూరు వ్యవసాయ విస్తరణాధికారి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

## అనుమోలు సాంబయ్యకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**పొన్నలూరు, ఆగస్టు29,ప్రభాతవార్త**



పొన్నలూరుమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా రెండవసారి నియమితులైన అనుమోలు సాంబయ్యను పలువురు మండల నాయకులు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కె. అగ్రహారం సర్పంచ్ షేక్ చిన మస్తాన్, ఎంపిటిసి రామాంజనేయులు,పల్లపోతు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

### ఆరేళ్లపాడు పంచాయతీలోనీ బండారు నాగరాజు వడ్డెర సామాజికవర్గం సన్మానం

**దొనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త**



దొనకొండ మండలం ఆరేళ్లపాడు పంచాయతీ లోనీ మన పొదిలి కి చెందిన బండారు నాగరాజు వడ్డెర సామాజికవర్గం వారు సన్మాన సత్కారం చేయటం జరిగింది ఇటీవల ఆయనకీ సూర్యవంశం వడ్డెర సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను వడ్డెర సామాజిక వర్గం అభినందించింది సన్మానించారు ఈ కార్యక్రమం లో ఆరేళ్లపాడు సర్పంచు బాపన పల్లి శ్రీను గారు వడ్డెర సంఘం దొనకొండ మండల అధ్యక్షుల మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయం పాటించండి : సీఐ హసన్






**దొనకొండ,ఆగస్టు 29,ప్రభాతవార్త**

మండలంలోని గంగాదేవి పల్లె గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ హసన్, సబ్ ఇన్స్పెక్టర్ కె.త్యాగరాజు శుక్రవారం వినాయకుని పలు విగ్రహాలను సందర్శించారు. వినాయకుని నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విగ్రహం వద్ద ఎలాంటి మహిళలతో గాని హిజ్రాలతో గాని అశ్లీల నృత్యాలు చేయకుండా నియమం నిబంధనలను పాటిస్తూ వీలైనంత త్వరగా వినాయక నిమజ్జలను కార్యక్రమమును పూర్తి చేసుకోవాల్సిందిగా సిఐ సూచించడం అయినది. వినాయక చవితి సందర్భంగా గ్రామగ్రామాలలో పర్మిషన్స్ తెచ్చుకొన వినాయకుని పూజ కార్యక్రమాలు నిర్వహించే వారని తిప్పునంతపురం సిఐ జి హసన్ సందర్శించి వినాయక నిమర్ జ్జనం కార్యక్రమాలలో ఆయా కమిటీ సభ్యులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు బిగించాలని డిజె సౌండ్ సిస్టం ప్రజలకు ఇబ్బంది లేకుండా అసలీలమైన అసభ్యకరమైన పాటలు డాన్సులు లేకుండా ఆయా కమిటీ సభ్యులచే భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేయాలని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐ జి హసన్ మరియు దొనకొండ ఎస్సై టీత్యాగరాజు, పోలీస్‌శాఖ సిబ్బంది వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్కినేని అభిమాని వృద్ధాశ్రమంలో అన్నదానం

**మార్టూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**



అక్కినేని నాగార్జున జన్మదినం సందర్భంగా వారి అభిమాని నాగబైరుపాలెం వాస్తవ్యులు గుంటూరు నివాసులు చిన్నం చలమయ్య స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. ప్రతి సంవత్సరం అక్కినేని నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం జరిపిస్తున్న చలమయ్యకు ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## వినాయకుని లడ్డు వేలం పాట రూ.30 లక్షలు

**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండలంలోని అయ్యలూరివారిపల్లిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన మహాగణపతి లడ్డు, కలశం వేలం పాటలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భక్తులు పోటీపడి పాల్గొనగా వినాయకుడి ప్రసాదమైన లడ్డు 30లక్షల 116 రూపాయలకు గ్రామానికి చెందిన పాలుగుళ్ల మోహన్‌రెడ్డి కవితా దంపతులు కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారిని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వైసీపీ యువ నాయకులు

**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**





మండలంలోని పలువురు వైసీపీ యువ నాయకులు శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం చెన్నైకి వెళ్లారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన వ్యాపార రీత్యా చెన్నైలో ఉంటూ చెన్నైలో సైతం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు వైసీపీ యువ నాయకులు తనను కలిసేందుకు జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారు. జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన పులిరామచంద్రారెడ్డి, పులి చంద్రశేఖర్‌రెడ్డి, పులి మాల్యాద్రిరెడ్డి, డీజీపేటకు చెందిన మితికేల వరుణ్ కుమార్, ఆరవ శ్రీనివాసులు, కంభంపాడుకు చెందిన మర్రి రమేష్, సీఎస్‌పురంకు చెందిన డాన్ శ్రీను,తోట రమేష్, నల్లమడుగులకు చెందిన బసిరెడ్డి పుల్లారెడ్డిలు ఉన్నారు. తమ అభిమాన నాయకుడిని కలవడం తమకు చాలా ఆనందాన్ని కలిగించిందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన పర్యటన వివరాలను ఆయన క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు మార్టూరులో అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11గంటలకు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తారు. అనంతరం ఐసీడీఎస్ జాబ్ అపాయింటెమెంట్ లెటర్స్ అందజేస్తారు. ఉదయం 11.30గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో స్త్రీ శక్తి మహిళా సదస్సులో పాల్గొంటారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్, డైరక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరక్టర్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, రైతుల సమావేశంలో పాల్గొంటారు.

7_7.qxd 8/30/2025 12:17 AM Page 1



## నిమ్మతోటలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారిణి విష్ణుప్రియ



**హనుమంతునిపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలంలోని ముప్పళ్ళపాడు గ్రామంలో నిమ్మతోటలను ఉద్యాన శాఖ అధికారిణి విష్ణుప్రియ పరిశీలించడం జరిగింది. వర్షాలు పడటం వలన గజ్జి తెగులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉందని దాని నివారణకు గాను బ్లిటాక్స్ 30 గ్రాములు మరియు స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాములను లీటరు నీటితో కలిపి చెట్టు మొదలు, కొమ్మలు, చెట్టు అంతా తడిచేలా పిచికారి చేయాలని సూచించారు. నిమ్మ తోటలలో పులుసు పురుగు సమస్య ఎక్కువగా ఉందని గుర్తించడం జరిగింది. తెల్ల పులుసు పురుగు ఎక్కువగా ఆశించినప్పుడు నిమ్మ చెట్ల కాండంపై వేల సంఖ్యలో ఉండి సున్నం పూసినట్లుగా కనిపిస్తాయి. ఇవి రసం పీల్చడం వలన కొమ్మలు ఎండిపోయి వీటి ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు చెట్లు కూడా చనిపోవడం జరుగుతుంది. కాబట్టి వీటి నివారణకు పోలీసు పురుగు ఆశించిన కొమ్మలను ఉండాలని తరువాత డైమిథోఎట్ లీటరు నీటికి రెండు మిల్లీ మీటర్లు కలిపి కాండం, కొమ్మలపై పిచికారి చేయాలి. అలాగే నిమ్మతోటలో కొమ్మ ఎండు తెగులు సమస్య ఎక్కువగా ఉంటుందని దీని నివారణ కొరకు తోటలలో యాజమాన్య పద్ధతులు చక్కగా పాటించాలని వీటిలో భాగంగా ఎండిపోయిన కొమ్మలను కత్తిరించడం కొమ్మలను కత్తిరించిన తర్వాత బ్లిటాక్స్ మందును పిచికారి చేయాలని, తోటలలో కలుపును ఎక్కువగా ఉంచకూడదని, డ్రిప్ పద్ధతి ద్వారా నీటిని అందించాలని తెలియజేశారు. నిమ్మల ఎండు తెగులును కొత వరకు తగ్గించడం కోసం 1 కేజీ ట్రైకోడెర్మా విరిడిను 90 కేజీల పశువుల ఎరువుల్లో 10 కేజీల పిండిలో కలిపి ఏదైనా చెట్టు కింద లేదా నీడ ప్రదేశంలో గుట్టగా వేసి ఏడు నుంచి పది రోజుల తర్వాత ట్రైకోడెర్మా వీరిడి తెల్లబూజులాగా మారాక నిమ్మ మొక్కల పాదుల్లో భూమి ద్వారా వ్యాపించే సూక్ష్మ జీవులను నివారణ చేయవచ్చు అని తెలిపారు. అలాగే నిమ్మలో పల్లాకు తెగులు నివారణకు సూక్ష్మ ధాతువుల మిశ్రమాన్ని పిచికారి చేయాలని సూచించారు. మంగునల్లి నివారణకు నీటిలో కరిగే గంధకాన్ని 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే కొన్ని తోటల్లో నిమ్మకాయ పగుళ్ల గమనించడం జరిగిందని, ఈ కాయ పగుళ్ల ముఖ్యంగా నేలలో తడి లేకపోవడం వలన, బోరాన్ లోపం వలన వస్తాయని కాబట్టి నీటి లోపం లేకుండా సమతుల్యంగా నీటిని అందించాలని అలాగే బోరాన్ లోపాన్ని తగ్గించడానికి లీటరు నీటిలో రెండు గ్రాములు బోరాక్స్ మందులు కలిపి పూలు ఏర్పడిన తరువాత కాయ ఎదిగే సమయంలో 2–3 సార్లు పిచికారి చేయడం వలన ఈ కాయ పగుళ్ళ సమస్య తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వీహెచ్ఏ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### వినాయక కలశం వేలంపాటలో 19 లక్షలకు కైవసం చేసుకున్న ముత్యాల నారాయణరెడ్డి



**సీఎస్‌పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం గణపతి మండపం వద్ద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కలశం వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేలంలో కలశం అక్షరాల 19 లక్షల పది వేల రూపాయలకు గ్రామానికి చెందిన ప్రకాశం జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి గ్రామ సర్పంచ్ ముత్యాల భారతి దంపతులు పాట వెచ్చించి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కలశంను ఊరేగింపుగా మేళతాళాలతో ఇంటి వద్దకు తీసుకొని వెళ్లారు. మహిళలు సంప్రదాయబద్ధంగా హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని కలశం వేలంపాటలో కైవసం చేసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ వినాయకుని ఆశీర్వాదాలతో అందరికి సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి విశేష పూజలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. తదుపరి భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడు హైస్కూల్లో శుక్రవారం నాడు తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష కొరకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన విశేషకృషిని గురించి తెలుగు ఉపాధ్యాయు నులైన నారాయణమ్మ, ఇందిరమ్మలు విద్యార్థులకు వివరించారు. అదే విధంగా ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ హాకీలో ఒలింపిక్స్ లో 3 సార్లు భారతదేశంకు బంగారు పతకాలు సాధించి పెట్టారని, భారత దేశంలో క్రీడాభివృద్ధికి ధ్యాన్ చంద్ చేసిన విశేష కృషి పై పీడీ శ్రీనివాసులురెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు హైస్కూల్ హెచ్ఎం ఎం.ప్రమోద అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన, చిత్రలేఖనంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులు, రేషన్ షాపులు, గ్యాస్ గోడౌన్‌ను తనిఖీ చేసిన తహశీల్దార్ నారాయణరెడ్డి



**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలో శుక్రవారంనాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డి తదితరులు మండలంలోని పెట్రోల్ బంకులు, గ్యాస్ గూడెం రేషన్ షాపులను తనిఖీ చేశారు.మండలంలోని మైనంపాడు తదితర గ్రామాల్లో రేషన్ షాపులను, రైస్‌మిల్లును తహశీల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా తనిఖీ చేశారు. సంతనూతలపాడులోని అయ్యప్ప ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కేంద్రంను, గోడౌన్‌ను, గంగవరం, సంతనూతలపాడులో పెట్రోల్ బంకులను తహశీల్దార్ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. గ్యాస్‌కు సంబంధించి ప్రభుత్వ ధర కన్నా అధికంగా రవాణా ఛార్జీలు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని స్థానిక అయ్యప్ప గ్యాస్ ఏజెన్సీ వారిని తహశీల్దార్ నారాయణరెడ్డి హెచ్చరించారు. మున్ముందు ఇటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తహశీల్దార్ నారాయణరెడ్డి గ్యాస్ ఏజెన్సీ వారిని హెచ్చరించారు. అదే విధంగా రేషన్‌కు సంబంధించి కార్డు దారులు రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా ఏ రేషన్ షాపులో నైనా రేషన్‌ను పొందవచ్చునని, పలానా రేషన్ షాపులోనే రేషన్ తీసుకోవాలని ఎటువంటి నిబంధనలు లేవని సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సూర్యలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



**గిద్దలూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిద్దలూరు పట్టణంలోని సూర్య విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం గిడుగు వెంకట రామమూర్తి జయంతి సంస్కరణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు డిజి బ్రహ్మానందరెడ్డి, పాఠశాల డైరెక్టర్ పద్మావతి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన తన విలువైన సలహాలు, సూచనలు అందిస్తున్న విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ గాజుల శ్యామ్ సుందర్‌లు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా గాజుల శ్యామ్ సుందర్ మాట్లాడుతూ భాష అనేది అమ్మ ఒడి లాంటిదని విలువైన సంపద అని మాతృభాష చక్కగా నేర్చుకోవడం వలన ఇతర భాషలు ఎన్ని అయినా అనర్గళంగా నేర్చుకోవచ్చని తెలిపారు. పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయులు గ్రాంథిక భాషలో కఠినంగా ఉన్న తెలుగు వచనాన్ని వ్యవహారిక భాషలోకి తీసుకొని వచ్చి భాషలోని అందాన్ని వెసలుబాటును లోకానికి అందజేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని ఆయన అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన నాటికలు, నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి వద్ద వృద్ధులకు రేషన్ పంపిణీ చేసిన తహశీల్దార్ నారాయణరెడ్డి



**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో శుక్రవారంనాడు వృద్ధులకు వారిఇంటి వద్ద సంతనూతలపాడు తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి రేషన్‌ను పంపిణీ చేశారు.ఈ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు వృద్ధులు,వికలాంగులకు వారి ఇంటి వద్ద రేషన్ ను రేషన్ డీలర్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు.ఇందులో భాగంగా మైనంపాడు గ్రామంలో రేషన్ షాపులను తహశీల్దార్ నారాయణ రెడ్డి తనిఖీ చేసి తదుపరి వారి పరిధిలో వృద్ధులకు రేషన్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మైనంపాడు గ్రామాభివృద్ధి నాయకులు ఆళ్ల అవినాష్, మండల టీడీపీ నాయకులు నల్లూరి గోపి, రేషన్ డీలర్, షేక్ కరిష్మా, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# సుబాబుల్ ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ

**- నలుగురికి తీవ్ర గాయాలు**



**బల్లికురవ, ఆగస్టు 29, ప్రభాతవార్త**
బల్లికురవ, సంతమాగులూరు రహదారిలో స్థానిక గ్రానైట్ క్వారీల సమీపంలో వీటీసీ భవనానికి అత్యంత చేరువోల సుబాబుల్ ట్రాక్టర్‌ను ఖాళీ గ్రానైట్ లారీ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం రాత్రి కొత్త ముల్లాయపాలెం వ్యవసాయ భూముల్లో నుండి సుబాబుల్ కర్రల లోడుతో ప్రధాన రహదారిపైకి ట్రాక్టర్ ఎక్కిన వెంటనే వెనుక నుండి వేగంగా వస్తున్న గ్రానైట్ లారీ వేగంగా ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్లో కర్రపై కూర్చున్న మహిళలు ముందుకు పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో జొన్నలగడ్డ మేరమ్మ, కొత్తపల్లి ఏసుమ్మ, పందిరి సుబ్బయ్యలు, గంధం మేరమ్మ ఉన్నారు. రహదారిపై సుబాబుల్ కర్ర చెల్లాచెదురుగా పడిపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారింది. గాయపడిన వారిని బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు తన వాహనంలో నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై నాగరాజు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొనకనమిట్లలో వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం



**కొనకనమిట్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండల కేంద్రం కొనకనమిట్లతో పాటు పలు గ్రామాలలో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కొనకనమిట్ల హరిజనవాడ, స్టేషన్‌పల్లె, శివాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. గులామ్‌లు చల్లుకొని యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. డిజేల ధ్వనులతో హోరెత్తించారు. గణేష్ మహారాజ్‌కు జై అంటూ నిమజ్జన ఊరేగింపులో యువకులు పాల్గొన్నారు. అనంతరం దర్శి సమీపంలోని కాల్వల్లో విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి



**కొనకనమిట్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త**
గతంలో వివిధ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుని ఆరోగ్యం మెరుగుపడిన మండలంలోని 9 మంది లబ్ధిదారులకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి మండల టీడీపీ నాయకులతో కలిసి సీఎం సహాయనిధి కింద మంజూరైన నగదు చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఇరుసలగుండం, వాగుమడుగు, చిన్నారికట్ల, పెద్దారికట్ల, సిద్దవరం, చినమనగుండం, గార్లెదిన్నె, బసాపురం, గనివానిపాడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేశారు. మొత్తం రూ.10,36,429ల నగదు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ మాజీ ఛైర్మన్ కుందురు కాశిరెడ్డి, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు కనకం నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, నాయకులు ముప్వా కాటం రాజు, ఉడుముల లక్ష్మిరెడ్డి, చిన్నారికట్ల నీటి సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రమణయ్య, ఎం.బాలకోటయ్య, నారాయణ, ఆయా గ్రామాల తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టు క్రింద ట్రాక్టర్‌తో దమ్ము చేసి వరినాట్లు ప్రారంభం



**త్రిపురాంతకం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
త్రిపురాంతకం మండలంలోని గణపవరం గ్రామం మరియు ఆయా గ్రామాలలో నాగార్జున సాగర్ కాలువ ఆయకట్టు పరిధిలో వరినాట్లు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. వరి సాగు చేయాలంటే పెట్టుబడి అధికమైనప్పటికీ రైతాంగం కనీసం తిండిగింజలకైనా వరి సాగు చేయక తప్పడం లేదని గ్రామ రైతులు తెలిపారు. ఉన్న అరోకొరో భూమిని అవకాశం ఉన్నప్పుడైనా సాగు చేయక వరి పండించకపోతే జీవితమే అగమ్యగోచరంగా ఉంటుందని దానికి కారణం ప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యం తినలేక వాటిని తక్కువ ధరకే అమ్మడం, వాటినే రిసైకలింగ్ చేసిన బియ్యాన్ని మరలా మేమే అధిక ధరలకు తినే ధుస్థితి కంటే ఉన్నపొలాన్ని కష్టమో, నష్టమో అని భరించి కనీసం తిండి గింజలకయినా పండించుకునే దయనీయ పరిస్థితులలో రైతులు ఉండడం గమనార్హం. కారణం సరైన దిగుబడి రాకపోవడం, రెండవది పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం అందుకే కనీసం తిండిగింజలకైనా పండించుకునే దయనీయ స్థితిలో రైతులము ఉన్నామని కొందరు రైతులు తెలిపారు. ఈ క్రమంలో వరినారు పోసిన తర్వాత నాట్లు వేసేంతవరకు భూములు దుక్కులు దున్నేందుకు దమ్ము చేసేందుకు, కూలీలకు, మందులకు అధిక పెట్టుబడి అయినప్పటికీ వరి సాగుతో కొంత రైతులు సాగు చేస్తున్నారు. గత ఏడాది పండించిన పంటకు రైతుకు మద్దతు గిట్టుబాటు ధర నేటివరకు లేకున్నప్పటికీ పంటలు పండించి పదిమందికి పిడికెడు మెతుకులు పెట్టే రైతుకు ప్రభుత్వమే నాణ్యమైన మందులు, సబ్సిడీ ధరపై సరఫరా చేయాలని మండల రైతులు కోరుతున్నారు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను ఈ ప్రభుత్వం అనుసరించదని రైతుల నమ్మకం. ప్రస్తుతం వరి సాగు చేసునతన్న రైతాంగానికి సబ్సిడీపై యూరియా, డిఏపి, 28 –28 లాంటి పోషక విలువలు కలిగిన ఎరువులు రైతులకు అందే విధంగా ప్రభుత్వం జిల్లా వ్యవసాయ శాఖ, మండల వ్యవసాయ శాఖ తీసుకుని రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని వ్యవసాయదారులు, రైతు కూలీలు అందరూ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## 30లోపుగా పింఛన్‌దారులు అప్పీలు చేసుకోవచ్చు

**త్రిపురాంతకం, ఆగస్టు 29,ప్రభాతవార్త**
మండలంలో ఎవరికైతే హెల్త్, వికలాంగుల పెన్షన్లు తీసుకుంటూ రీ–అస్సెస్‌మెంట్‌లో భాగంగా పెన్షన్లు నిలుపుదల చేసిన వారు ఈనెల 30వ తేదీ లోపుగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు అప్పీలు చేసుకోవచ్చని మండల ఎంపిడిఓ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పీల్ దారుడు అర్జీతోపాటు పాతసదరం సర్టిఫికేట్,నోటీసు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు,సంబంధిత డాక్టర్ వారి సర్టిఫికేట్లు మొదలైనవాటిని ఎంపిడిఓ కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు.అప్పీల్ సమర్పించిన వారికి వచ్చేనెల పెన్షన్ వచ్చే అవకాశం ఉన్నందున ఎవరు నిర్లక్ష్యం వహించరాదని ఆయన తెలిపారు.

## ఏపిఎం పిచ్చయ్యను ఘనంగా సన్మానించిన సిబ్బంది



**మార్కాపురం రూరల్, ఆగస్టు 29 ,ప్రభాతవార్త**
స్థానిక ఎస్సీ,బిసి కాలనీలోని డ్వాక్రా బజార్‌లో గురువారం డిఆర్‌డిఏ వెలుగు మార్కాపురం మండల ఏపిఎం పిచ్చయ్యను సిసిలు నాగయ్య,స్వామి, గోపాల్‌రెడ్డి,మనోకుమారి,మండల సమాఖ్య అధ్యక్షురాలు బీబిలు, వివోఏలు కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆగస్టు 15వ తేదీన ఉత్తమ సేవలందించిన ఉద్యోగిగా మార్కాపురం మండల వెలుగు ఏపిఎం పిచ్చయ్య జిల్లా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఒంగోలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపిఎం పిచ్చయ్య మాట్లాడుతూ మండలంలోని సిసిలు, వివోఏలు కష్టపడి పనిచేసి ప్రభుత్వం ప్రాజెక్టు ద్వారా నిర్వహిస్తున్న పనులను సకాలంలో పూర్తిచేయడం వలన మార్కాపురం మండలాన్ని గుర్తించొ ఈ గౌరవాన్ని అందించారని తెలిపారు. ఈ గౌరవం మండలంలో పనిచేస్తున్న వెలుగు సిబ్బంది అందరికీ దక్కుతుందని అన్నారు.

## వాసవి స్కూల్‌లో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



**మార్కాపురం రూరల్, ఆగస్టు 29 ,ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని వాసవి విద్యానికేతన్ నందు తెలుగుభాషా దినోత్సవం,జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు, సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుందేపురంగయ్య, ఏఓ రంజిత్, ఇన్చార్జిలు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగుభాష మాట్లాడుతున్నాం అంటే మన అదృష్టం అని దేశ భాషలందు తెలుగు లెస్స అని కొనియాడారు. తెలుగు ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొని అందులో కాశయ్య మాట్లాడుతూ తెలుగు ప్రాచీన భాష అని నన్నయ్య ఆదికవి అని తెలుగుఅమ్మభాష అని వివరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిభాషను కాపాడుకోవాలని తెలిపారు. అంతరించిపోతున్న తెలుగును రక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష గొప్పదనం గురించి చిన్నారులు, స్కిట్లు మరియు డ్యాన్సులు, పద్యాలు, మొదలన వాటితో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో అందరు పాల్గొని జయప్రదం చేసినందుకు కె రంగమయ్య అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# నిమజ్జనాలలో అప్రమత్తంగా ఉండాలి



**సింగరాయకొండ,ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని పాకల గ్రామ సముద్ర తీరంలో గణనాధుని నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి,నిమజ్జనం సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.మహేంద్ర అన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు.భక్తులు సముద్రంలో విగ్రహనిమజ్జనం చేసే సమయం లో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సముద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ బౌండరీ వరకు మాత్రమే విగ్రహాలను నిమజ్జనం చేయాలని తెలిపారు. పోలీసులు ప్రత్యేక నిఘాతో పనిచేసి, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భక్తులు పోలీసులకు సహకరించి, పగలు మాత్రమే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవ్వరైనా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి.మహేంద్ర హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పోలీసులు,మేరైన్ పోలీసులు మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




**నాగులుప్పలపాడు,ఆగస్టు 29,ప్రభాతవార్త**
మాచవరం హైస్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవంను ఘనముగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాలలోనిర్వహించిన కొన్ని రకాల క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శివరామ ప్రసాద్ గారు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.సురేష్‌బాబు ,ఉపాధ్యాయ బృందమంతా పాల్గొనడం జరిగినది .

### ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్



**మార్కాపురం రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్‌లోగల లక్ష్మీ శ్రీనివాస ఎరువుల దుకాణాలను సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, వ్యవసాయ అధికారిణి బుజ్జిభాయ్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గోడౌన్‌లలో నిల్వ ఉన్న ఎరువులను సబ్ కలెక్టర్ తనిఖీ చేసి, ఎరువుల బస్తాల బరువులో తేడా ఏమైనా ఉందేమోనని, బస్తా యొకనక బరువును కూడా చూడడం జరిగింది. అంతేకాకుండా ఎంఆర్‌పిధరలపట్టికను,ఎరువులబస్తాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎరువుల కొరత ఏమీ లేదని తెలిపారు. ఎరువుల దుకాణాదారులతో మాట్లాడుతూ రైతులకు ఎంఆర్‌పి ధరలకే ఎరువులను అమ్మాలని సూచించారు. అధిక ధరలకు విక్రయించిన యెడల లైసెన్స్ రద్దు చేస్తామని, వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పరిపాలన అధికారిగా జాఫర్ అలీభేగ్‌కు పదోన్నతి



**పెద్దారవీడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మీర్జా జాఫర్ అలీభేగ్‌కు పరిపాలన అధికారి (ఏవో)గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ నుంచి జాఫర్ అలీభేగ్ పదోన్నతి పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా (గెజిటెడ్ హోదా) పదోన్నతి పొందిన జాఫర్ అలీభేగ్‌కు పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**- ఎమ్మెల్యే ముత్తుములకు వినతిని అందజేసిన భవన నిర్మాణ కార్మికులు**



**గిద్దలూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిలుపుదల చేస్తూ మెమో నెంబర్ 1214 తీసుకురావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు ఆగిపోయాయని ఆ మెమోను రద్దు చేసి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని వినతిపత్రం ద్వారా కోరారు. దీనిపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్పందిస్తూ ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కార్మిక శాఖ మంత్రిల దృష్టికి సమస్యను తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి ఆవులయ్య, నరసింహులు, ఎం నారాయణ, ఆబేల్, థామస్, ఎం భాస్కర్, సిహెచ్ రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### వినాయక లడ్డును రూ.40 వేలకు కైవసం చేసుకున్న పిడుగు లక్ష్మీ రంగారెడ్డి



**గిద్దలూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని గడికోట గ్రామంలో వినాయక చవితి పండుగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయంగా లడ్డు వేలంపాటను గ్రామపెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామ ప్రజలు పోటాపోటీగా పాల్గొనగా చివరికి పిడుగు లక్ష్మీ రంగారెడ్డి రూ.40వేలకు స్వామివారి లడ్డును దక్కించుకున్నారు. లడ్డు విజేతగా నిలిచిన రంగారెడ్డిని గ్రామస్తులు అభినందించారు. వేలంపాట సందర్భంగా గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. భక్తులు జై గణేషా జైజై గణేషా నినాదాలతో ఆలయ ప్రాంగాణాన్ని మార్మోగించారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

## క్షణికావేశంలో చేసిన తప్పిదాలే నేరాలుగా మారుతాయి

**- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె ఇబ్రహీం షరీఫ్**



**గిద్దలూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
క్షణికావేశంలో చేసిన తప్పిదాలే నేరాలుగా మారుతాయని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్‌కె ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గిద్దలూరు పట్టణంలోని సబ్‌జైల్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌జైల్‌లో ఉన్న ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఖైదీలతో మాట్లాడుతూ ఇక్కడి నుంచి బయటకు వెళ్ళిన తర్వాత పద్ధతి మార్చుకొని మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు. ఒక వ్యక్తి జైలు జీవితం గడుపుతున్న కారణంగా ఆ కుటుంబ సభ్యులు ఎంతో బాధకు గురవుతారని ఇక మీదట జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. సబ్ జైలులోని సౌకర్యాల గురించి వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల నాణ్యతలను మరియు స్టోర్‌రూమ్‌లోని ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ యు లింగారెడ్డి, ప్యానల్ న్యాయవాదులు ఎం పిచ్చయ్య, రైడర్ బాబు, పారాలీగల్ వలెంటీర్ అద్దంకి మధుసూధన్ రావు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

### రైతు బజార్ ఏర్పాటుకు స్థల సేకరణ విషయమై ఎమ్మెల్యేను కలిసిన ఏడిఎం



**గిద్దలూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
గిద్దలూరులో రైతు బజార్ ఏర్పాటుకు సంబంధించి స్థల సేకరణ విషయమై శుక్రవారం గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని ఒంగోలు సహాయ మార్కెటింగ్ సంచాలకులు వరలక్ష్మీ కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో రైతు బజార్ ఏర్పాటుకు తగిన స్థలం లభించడం కష్టంగా ఉన్నప్పటికీ, అవసరమైన స్థలాన్ని గుర్తించే దిశగా పరిశీలనలు జరిపిస్తామని ఏడిఎం వరలక్ష్మీకి తెలియజేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, మార్కెట్ కమిటీ కార్యదర్శి రామకృష్ణ, కంభం కార్యదర్శి సుజాత, మార్కాపురం కార్యదర్శి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

8_8.qxd 8/30/2025 12:20 AM Page 1



# కామ్రేడ్ బషీర్ వర్ధంతి సభ



**కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలో శుక్రవారం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ బషీర్ ఐదవ వర్ధంతి సందర్భంగా నివాళులర్పణ కార్యక్రమంజరిగింది. కనిగిరి ఎన్జీవో అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, తాలూకా ఎన్జీవో అసోసియేషన్ కార్యదర్శి షేక్ హజరత్ అలి, రాష్ట్ర నాయకులు సింగంపల్లి రాం ప్రసాద్, కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ల మల్లిఖార్జునరావు, సీపీఐ రాష్ట్ర నాయకులు రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, జ్ఞాన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు గయాజ్, గుడ్ హెల్ప్ సంస్థ అధ్యక్షులు రమేష్, మదర్ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఎన్జీవో నాయకులు కిరణ్, మున్సిపల్అసోసియేషన్ నాయకులు షేక్ నాజర్ తదితరులు నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ బషీర్ ఎన్జీవో ఉద్యమానికి, కార్మికుల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసి గుర్తింపు పొందారని ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## వినాయకుడి ఆశీర్వచనాలు పొందిన తాళ్లూరి ఆదినారాయణ కుటుంబం



**కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని ఉప్పు రోడ్డులోని వినాయక మండపం వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి మూడో రోజు సందర్భంగా తాళ్లూరి ఆదినారాయణ- శేషలక్ష్మీ దంపతులు వినాయకుడికి శ్రద్ధా భక్తులతో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా వారి కుమారుడు తాళ్లూరి నవీన్, కుమార్తె శ్వేత కూడా పాల్గొని పూజల్లో భాగమయ్యారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తి, ఆధ్యాత్మికతతో కొనసాగిన ఈ పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుమ్మరకుంట వారి పెళ్లిసందడిలో దద్దాల ఆశీర్వాదం



**కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
కనిగిరి మైత్రి ఫంక్షన్ హాల్లో గురవాజీపేటకు చెందిన కుమ్మరకుంట ఏసురత్నం-కుమారి కుమారుడు చిట్టిబాబు వివాహం సౌందర్యతో వైభవంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, వెంకయ్య, గాంఢ్లపర్తి ఆదినారాయణరెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, కనిగిరి నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, తాతపూడి నాని, వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరరావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, మల్లెల యాకోబు, రామచంద్రపు ఐజాక్, నవకుమార్, కుమ్మరకుంట దయానందం, కుమ్మరకుంట బాబు, భూతపాటి తపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటతిప్పలలో వైభవంగా గణేశ్ నిమజ్జనోత్సవం వేడుకలు



**కనిగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం కొండారెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని కోటతిప్పల గ్రామంలో శుక్రవారం గణేశ్ నిమజ్జనోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిలో పూజలు పూర్తి చేసుకున్న భక్తులు నిమజ్జన వేడుకలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామానికి చెందిన ఆంధ్ర వేమారావు- సౌభాగ్య దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన, గ్రామ ప్రజలు ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ హారతి చేసి నిమజ్జనోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా యువతీ యువకులు జై బోలో గణేశ్ మహారాజ్ అంటూ నినాదాలు చేస్తూ ఊరంతా ఊరేగింపుగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు ఉత్సాహం, భక్తి శ్రద్ధలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# గణేశుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం





**పామూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పామూరులోని కందుకూరు రోడ్డులోని గణేశుని మండపం వద్ద శుక్రవారం మధ్యాహ్నం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీఎస్‌పురం మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయల నారాయణరెడ్డి, గణేష్ ఉత్సవాలకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రూ.1,01116 రూపాయలు విరాళంగా ఇచ్చారు. వారికి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గణేశుని పూజా కార్యక్రమంలో మండల తహశీల్దార్ వాసుదేవరావు, సీఐ భీమానాయక్, ఎస్సై కిషోర్ బాబు, సీఎస్‌పురం మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయల నారాయణరెడ్డిని, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఆశీర్వదించారు. తదుపరి గణేష్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, రసూల్, పిడుగుశ్రీనివాసులు, వాయినేనిరాఘవ, గుత్తిమహేష్, షేక్ నాయబ్‌రసూల్, నరసింహులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకి రేషన్‌ను సక్రమంగా అందించాలి

**- తహశీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ**



**ముండ్లమూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని ప్రజలకి రేషన్ డీలర్లు బియ్యంని ప్రభుత్వం అందించే సరుకుల్ని సక్రమంగా అందించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని పెద్దరావిపాడు రేషన్ దుకాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రతి ఒక్కరు సంయమనం పాటించి ప్రజలకి సరుకుల్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు చోరీ





**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
దర్శి కురిచేడు రోడ్డులోని చందలూరు పంచాయతీ పరిధిలో దగ్గర ఎంఎస్ఎంఈ పార్కులోని 19 విద్యుత్ స్తంభాల తీగలు చోరీ చేసిన గుర్తు తెలియని దొంగలు. ముగ్గురు అనుమానితులను పట్టుకున్న పోలీసులు. వీటి విలువ రూ.4 లక్షల 50 వేలు విలువ చేసే విద్యుత్ వైర్ చోరీ అయినట్లు ఏఈ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా దర్శి ఎస్సై ఎం.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తపల్లి, జముకులదిన్నె గ్రామాల్లో బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
దర్శి మండలం కొత్తపల్లి, జముకులదిన్నె గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపాలిటీ వింగ్ ప్రధాన కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ సోముదుర్గారెడ్డి, ముస్లింమైనార్టీ అధ్యక్షులు మిల్లర్ బుజ్జి, యూత్ అధ్యక్షులు ఇరుగుల శ్రీనివాసరెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్, దర్శి నియోజకవర్గ మున్సిపాలిటీ విభాగం అధ్యక్షులు బాబురావు, 11వ వార్డు నాయకులు రవీంద్రారెడ్డి, 12వ వార్డు నాయకులు రవి, కుందురు నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సూరిశెట్టి



**హనుమంతునిపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని వాగిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి పూజ కార్యక్రమంలో నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి పాల్గొని గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆది దేవుడు అయినా గణపతి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.రాజా, గంగిరెడ్డి రామిరెడ్డి, కామనబోయిన తిరుపతయ్య,గగ్గుల సుబ్బారెడ్డి, బైనబోయిన సాయిబాబా, నగరికంటి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం వేడుకలు జరుపుకోవాలి

**- ఎస్సై ఎం.మురళి**



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
దర్శి మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో బీసీ కాలనీలో దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా దర్శి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దర్శి సబ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం జరుపుకోవాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సైని మారెళ్ళ వెంకటేశ్వర్లు దుశ్శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, బీసీ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పసుపుగల్లు సొసైటీ అధికారులపై స్పెషల్ టీం పరిశీలన

**- సక్రమంగా విధులకు హాజరు కావాలి**

**- రైతులకు సమాచారం ఇవ్వడంలో సొసైటీ అధికారులు లోపం**



**ముండ్లమూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని పసుపుగల్లు గ్రామంలో సాయి శ్రీనివాస ట్రేడర్స్ అదే విధంగా వ్యవసాయ సొసైటీని ముండ్లమూరు మండల ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయాధికారి తిరుమలరావు పాల్గొన్నారు. ఎరువులు డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువులు వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలి. అదే విధంగా రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వాలి. అదే విధంగా ఈ పాస్ యంత్రంలో ఉన్న స్టాక్ భౌతికంగా ఉన్న స్టాక్ సమానంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ అప్డేట్లో ఉంచుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ఎరువులు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే అట్లు డీలర్లపై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకోబడును అన్నారు. మండలంలో ఎరువులు కొరత సృష్టిస్తే అటువంటి డీలర్లపై తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు.

**రైతులకు సమాచారం ఇవ్వడంలో సొసైటీ అధికారులు లోపం :**
పసుపుగల్లు సొసైటీ పరిధిలోని గ్రామాలకు, రైతులకు రైతులు సంబంధించిన వివరాలను రైతులకు అందించడంలో పసుపుగల్లు సొసైటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సక్రమంగా సమాచారం ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. పై అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తుంటే ఆ సమాచారం కిందికి రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎంతో కష్టపడి రైతులు పండించుకున్న పంటలకి క్వాలిటీ ఉన్నా కానీ లేనట్టు ఎంత మంది రైతులకు ఎంత క్వానిటీ అందిస్తున్నారో అందించడంలో పూర్తిగా సొసైటీ అధికారులు లోపం చెందారు. ఇప్పటికైనా రైతులు పండించుకున్న పంటలకే అదే విధంగా ఎప్పటికప్పుడు సమాచారాన్ని రైతులకు అందించాలని పసుపుగల్లు సొసైటీ ప్రజలు పసుపుగల్లు సొసైటీ అధికారులను కోరుతున్నారు.

## రూ.23,501లతో లడ్డు పాట దక్కించుకున్న నాగభూషణాచారి



**దర్శి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
దర్శి పట్టణ బుల్లెన్ మర్చంట్ అసోసియేషన్ సంఘం, స్వర్ణకర సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించి భజన కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం నిమజ్జన కార్యక్రమం సందర్భంగా లడ్డు పాట 23,501 దక్కించుకున్న కే.నాగభూషణాచారి. ఈ కార్యక్రమంలో జి.వాసు, కే.రమేష్, ఎన్.మురళి, కే.ప్రవీణ్, ఎం.బాలు, యు.రవి, యు.సుధా, బి.హర్షద్, అంజి, ఎం.బాల, కే.విజయ్, ఎం.జోషిని, ఎస్‌కే చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలి

**- గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి - మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు**



**తాళ్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలని బీసీ కార్పొరేషన్‌ఈడీ, మండల ప్రత్యేకాధికారి ఎం. వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని నాగంబొట్లపాలెం, అయ్యాల పాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిష్పక్షపాతంగా కొలతలు తీసుకొని తప్పులు లేకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. 36 అంశాలలో అన్ని వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గృహాలువద్ద నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఇంకుడు గుంతలను నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెంపొందుతాయని అన్నారు. ఒక్కో ఇంకుడు గుంత నిర్మాణానికి రూ.6వేలు అందిస్తామన్నారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో మండల స్థాయి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వర్షాలు పడుతున్నాయి, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని చెప్పారు. అలాగే తాళ్లూరులోని లేఅవుట్‌లో పక్క గృహ నిర్మాణాలను మండల ప్రత్యేకాధికారి సందర్శించారు. నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలను పరిశీలించి లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయా కార్యక్రమాలలో తహసీల్దార్ బచ్చులవెంకట రమణారావు, ఎంపీడీఓ సానికొమ్ముసత్యం, హౌసింగ్ ఏఈ హనుమంతరావు, ఏపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వి.సుబ్బారెడ్డి, మండలస్థాయి అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేయాలి

**- ఎంపీడీఓ రవికుమార్**



**నాగులుప్పలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
సచివాలయ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎంపీడీఓ రవికుమార్ సూచించారు. నాగులుప్పలపాడు మండలంలోని మహిళా పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెక్ట్ సమయానికి సిబ్బంది అందరూ సచివాలయానికి, విధులకు హాజరు కావాలని, బయోమెట్రిక్/ ఫేషియల్ అటెండెన్స్ సబ్మిట్ చేయాలన్నారు. కౌశలం(వర్క్‌ఫ్రం హోమ్), వాహన మిత్ర, తల్లికి వందనం పెండెన్సి ఉంటే, సిటిజన్ ఈకేవైసీ, కర్మయోగి, ఈపీటీఎస్ సైట్ నందు డాక్యుమెంట్ అప్లోడ్ చేయాలన్నారు. ఇంకా పెండింగ్ సర్వేలన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. స్వమిత్వ సర్వే చేసే విషయంలో సిబ్బంది ఎవరికి ఎలాంటి మినహాయింపు లేదు. సకాలంలో పూర్తి చేయాలన్నారు. బంగారు బాల్యం యాప్ నందు సామాజిక ఆర్థిక, శారీరక దుర్బలత్వం గల బాలల వివరాలు నమోదు చేయాలన్నారు. గృహ నిర్మాణం వారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. నిర్ణీత సమయాలలో క్లోరినైజేషన్ చేయడం, సురక్షిత తాగునీరు అందజేయాలన్నారు. గ్రామాలలో అన్ని సామాజిక నిర్మాణ పనులు సకాలంలో గుణాత్మకంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మండల అసిస్టెంట్ ఇంజనీర్ ఇన్‌ఛార్జీ షేక్ అబ్దుల్ లతీఫ్, మండల అసిస్టెంట్ ఇంజనీర్ ఇన్‌ఛార్జీగా ఎనుబరి శిరీష బాధ్యతలు తీసుకున్నవారిని పరిచయం చేయడం జరిగింది.

## నేలు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట, ఎండ్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు కారణంగా సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్ట, ఎండ్లూరు, మైనంపాడు, చల్లపాలెం తదితర గ్రామాల్లో ఈనెల 30వ తేదీన శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడనున్నట్లు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ టి.సంతోష్ శుక్రవాం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# ఘనంగా పలువాడల్లో గణపతి వేడుకలు





**సంతనూతలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలోని పలువాడల్లో గణపతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మండలకేంద్రమైన సంతనూతలపాడులో పలు ప్రాంతాల్లో 25కి పైగా వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్నారు. సంతనూతలపాడు వడ్డెరపాలెం ట్యాంక్ మిడిల్, జాలయ్య హోటల్ సెంటర్ నందు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో 12 అడుగుల భారీ వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసివేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అదే విధంగా రెడ్డి బజార్ నందు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గణపతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఆర్యవైశ కళ్యాణ మండప కమిటీఆధ్వర్యంలో జరుగుతున్న వినాయకుడు వేడుకలలో శుక్రవారం రాత్రి కమిటీ కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు సుజాత దంపతులు పూజల్లో కూర్చున్నారు. అర్చకులు నేలబట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నారు. సంతనూతలపాడులోని పెద్దబజార్, గానుగపాలెం, తూనుగుంట వారిబజార్, అంకమ్మగుడి సెంటర్, ఆవులు వారి బజార్, అంబేద్కర్ నగర్, వడ్డెరపాలెం కమ్యూనిటీ హాల్, ట్యాంకు సెంటర్, ఆశ్రమం సెంటర్, ఎన్నెస్పీ కాలనీ, బస్టాండ్ సెంటర్, నాయి బ్రాహ్మణ బజార్, పోలీసు స్టేషన్ సెంటర్, రెడ్ల బజార్, తదితర వాడల్లో ఘనంగా గణపతి వేడుకలు జరుగుతున్నాయి. మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పాలకేంద్రం సెంటర్ వద్ద వినాయకుని ఆలయంలో పొగాకు బోర్డు సెంటర్, పేర్నమిట్ట సమతానగర్, విరాట్‌నగర్, గణపతి నగర్, మైనంపాడు, ఎండ్లూరు, చిలకపాడు, మద్దులూరు, రుద్రవరం, మంగమూరు, గురువారెడ్డిపాలెం, లక్ష్మీపురం, గుడిపాడు, బోడపాలెం, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో ఘనంగా వినాయకుని వేడుకలు జరుగుతున్నాయి.

# పందిళ్ళపల్లి హైస్కూల్‌కు పూర్వ విద్యార్థిని వితరణ



**వేటపాలెం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
పందిళ్ళపల్లి హైస్కూల్లో విద్యార్థులు రాగి జావ త్రాగడానికి ఇబ్బంది పడుతుండగా శుక్రవారం పూర్వ విద్యార్థిని గుత్తి మేఘన 250 గ్లాసులు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి మాట్లాడుతూ 2017-18 విద్యా సంవత్సరంలో 10 జీపీఏ సాధించి నూజివీడిలో ఐఐఐటీ పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్‌గా పని చేస్తూ చిన్న వయసులోనే దాతృత్వం ప్రదర్శించడం గొప్ప విషయమని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారి మేఘనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లలిత పరమేశ్వరి, కే.శ్రీనివాసరావు, సూర్య నారాయణ, సీహెచ్ భవాని, పి.చైతన్య, ప్రసన్నాంజనేయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ద్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తిలకు ఘనంగా నివాళులు



**వేటపాలెం, ఆగస్టు 29, ప్రభాతవార్త**
వేటపాలెం జడ్పీ హైస్కూల్లో శుక్రవారం జాతీయ క్రీడా తెలుగు భాషా దినోత్సవాల సందర్భంగా హాకీ మాంత్రికుడు ద్యాన్‌చంద్, వ్యవహారిక తెలుగు భాషకు విశేషంగా కృషి చేసిన గిడుగు రామ్మూర్తికి ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి వేనుగోపాల్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ హెచ్ఎం మాట్లాడుతూ 1928,32,36 ఒలంపిక్స్ పోటీలలో హాకీలో మన దేశానికి వరుసగా మూడు సార్లు స్వర్ణ పతకాలు సాధించడంలో ద్యాన్ చంద్ కీలక పాత్ర వహించారని, అదే విధంగా క్లిష్టమైన గ్రాంధిక తెలుగును సామాన్య ప్రజలు కూడా మాట్లాడే విధంగా ఆధునిక వ్యవహారిక తెలుగును ప్రోత్సహించడంలో గిడుగురామ్మూర్తి కృషి అమోఘనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం



**చీరాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**
చీరాలఎన్ఆర్ అండ్‌పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు , తెలుగును గ్రాంధిక భాష నుండి ప్రజల వాడక భాషలోకి తీసుకురావడానికి కృషిచేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి 162వ జయంతిని పురస్కరించుకుని గ్రౌండ్ నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధిగా చీరాల బీఆర్ హైస్కూల్ తెలుగు అధ్యాపకులు బందా వెంకట కృష్ణ శక్తిధర్‌ని ఆహ్వానించి శాలువాతో సత్కరించి, రూ.1001 లు బహుకరించారు. వారు మాట్లాడుతూ రామ్మూర్తి ఒక భాషా వేత్త, ఉపాధ్యాయుడు, విద్యావేత్త, చరిత్రకారుడు, రచయిత, విప్లవకారుడు, హేతువాది అని వారి గొప్పతనాన్ని తెలుగు భాషా కమ్మదనాన్ని విశదీకరించి చెబుతూ రామ్మూర్తి 40 సంవత్సరాలు చేసిన కృషికి 1913లో బ్రిటీషన ప్రభుత్వం రావ్ బహుదూర్ బిరుదును 1938లో ఆంధ్ర విశ్వకళాపరిషత్ కళా ప్రపూర్ణ బిరుదును ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, నారాయణమూర్తి, రాధాకృష్ణ, నాగవీరభద్రాచారి, వీరాంజనేయులు, వలివేటిమురళీకృష్ణ, డీవీసురేష్, ఎంఎస్‌చలపతి, పూర్ణచంద్రరరావు, మధుసూదనరావు, నాగేశ్వరరావు, గుద్దంటి రమేష్, కాటమరాజు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏజీపీగా నియమితులైన బత్తుల రామకోటయ్యకు అభినందనల వెల్లువ



**సంతమాగులూరు , ఆగస్టు 29, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది బత్తుల రామకోటయ్యకు అద్దంకి నియోజకవర్గంలోని అనినన మండలాలతో పాటు రామకోటయ్య జన్మస్థలమైన సంతమాగులూరు మండలం నుండి అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. రామకోటయ్యను కలిసి దుశ్శాలువాలు జ్ఞాపికలతో అభినందించిన వారు టీడీప ఈరాష్ట్ర కార్యదర్శి దూపాటి ఏసోబు, లక్ష్మయ్య, సుబ్బారావు, పత్తేపురం నుండి మాజీ సర్పంచ్ గుమ్మా హరికృష్ణ, జమ్ముల రాంబాబు, ఏల్చూరు నుండి మాజీ ఎంపీటీసీ నక్కా సాంబయ్య, సీనియరన నాయకులు తాత్కాలికం జేసింగరాజు, నక్కా వెంకటేవ్వర్లు, రామకోటయ్య స్వనరగామం నుండి పదుల సంఖ్యలో వచ్చి అభినందనలు తెలియ జేశారు. అభిమానుల అభినందనలకు రామకోటయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకర్షణగా నిలిచిన మట్టి విగ్రహం

**- మక్కెనవారిపాలెంలో ప్రతి సంవత్సరం మట్టి విగ్రహమే ఏర్పాటు**



**సంతమాగులూరు ,ఆగస్టు 29, ప్రభాతవార్త**
వినాయక చవితి వస్తుందంటే చాలు మండలంలోని మక్కెనవారి పాలెం గ్రామంలో దక్షిణ బజారులో ఉన్నటువంటి విఘ్నేశ్వర ఉత్సవ కమిటి యువత గత నాలుగు సంవత్సరాల నుంచి మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పకృతిలో కాలుష్యంలేకుండా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయటం చాలా సంతోషకరంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. విధులలో భాగంగా గ్రామంలోకి వచ్చినటువంటి సంతమాగులూరు ఎస్సై ఎం.పట్టాభిరామయ్య ఈ విగ్రహాన్ని చూసి ప్రతి ఒక్కరూ ఇలాగే మట్టి విగ్రహం ఏర్పాటు చేస్తే ప్రకృతిని కాపాడుకోవచ్చునని సూచించారు. అలాగే మక్కెనవారిపాలెంలో బొడ్డు సెంటర్లో ఏర్పాటు చేసిన విగ్రహం కూడా అందరిని ఆకర్షిస్తుంది ప్రతి రోజు పూజా కార్యక్రమాలు నిర్వహిసూనత పెద్దలు అనుమతి పొందిన రీతిగా నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని కమిటి సభ్యులు తెలిపారు

## పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన తహశీల్దార్ ప్రవీణ్ కుమార్



**నాగులుప్పలపాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగులుప్పలపాడు గ్రామంలోని పెట్రోల్ బంకును శుక్రవారం తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పెట్రోల్ బంకులతో పాటు వాటర్ ప్లాంట్‌లు తనిఖీ నిర్వహిస్తామని అన్ని అనుమతులు ఉంటేనే వాటర్ ప్లాంట్ నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భవాని, సుబ్బ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బాటలోనే జపాన్

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం మరింత ఆలస్యం!



శుక్రవారం టోక్యోలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న జపాన్ అధికారులు

**టోక్యో, ఆగస్టు 29:** అధిక టారిఫ్‌లతో అమెరికా భయపెడుతున్నా.. అగ్రరాజ్యం ఒత్తిడికి భారత్ తలొగ్గట్లేదు. ఇప్పుడు జపాన్ కూడా అదే బాట పట్టినట్లు తెలుస్తోంది. వాణిజ్య చర్చల్లో భాగంగా టోక్యోతో పెట్టుబడుల ఒప్పందం చేసుకునేందుకు అమెరికా సిద్ధమైంది. అయితే, ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే అది కుదిరే సంకేతాలు కన్పించట్లేదు. ఈ ఒప్పందం నిమిత్తం చేపట్టాల్సిన యుఎస్ పర్యటనను చివరి నిమిషంలో జపాన్ మంత్రి రద్దు చేసుకోవడమే ఇందుక్కారణం. పైగా భారత ప్రధాని మోడీ టోక్యో పర్యటన వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం మరింత చర్చనీయాంశంగా మారింది.

రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్రమోడీ జపాన్ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన టోక్యోలో దిగారు. ఈ పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం జపాన్ ప్రధాని ఇషిబాతో మోడీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు. మరోవైపు, ఈ పర్యటన వేళ జపాన్ వాణిజ్య మంత్రి ర్యోసీ అకజవా అమెరికా టూర్‌ను రద్దు చేసుకున్నారు. దీంతో ఈ రెండు దేశాల మధ్య జరగాల్సిన 550 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్యాకేజీ ఒప్పందం ఆలస్యం కానుంది. అమెరికా టారిఫ్‌ల వేళ.. అగ్రరాజ్యంలో పెట్టుబడులు పెట్టేందుకు టోక్యో సిద్ధమైంది. దీంతో జపాన్‌పై టారిఫ్‌లను 25 శాతం నుంచి 15 శాతానికి తగ్గించాలని అగ్రరాజ్యం నిర్ణయించింది. ఇందుకోసం వాణిజ్య మంత్రి గురువారం అమెరికా వెళ్లాల్సి ఉంది. ఈ పర్యటనలో అధికారికంగా ఒప్పందం కుదరాల్సి ఉండగా ప్రస్తుతం అది రద్దయ్యింది. ఈ పెట్టుబడులకు సంబంధించి అడ్మినిస్ట్రేషన్ స్థాయిలో ఇంకా కొన్ని అంశాలను చర్చించాల్సి ఉన్నందున.. ర్యోసీ తన పర్యటనను రద్దు చేసుకున్నారని జపాన్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఈ ఒప్పందంలో భాగంగా లాభాల్లో అత్యధిక వాటా అమెరికాతీసుకోవాలని భావిస్తోంది. దీనిపై టోక్యో అంగీకారానికి రాలేకపోతోందని తెలుస్తోంది. జపాన్‌లో ఈ నెల 29, 30 తేదీల్లో పర్యటిస్తారు. ఇరుదేశాల 15వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. అనంతరం జపాన్ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఎఐ, సెమీకండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోడీ నేరుగా చైనా వెళ్లనున్నారు. ఈ నెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల తర్వాత ప్రధాని మోడీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఆ దేశంలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఆపరేషన్ సిందూర్

# ఉగ్రపోరులో సువర్ణాధ్యాయం

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థల సహకారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. భారత్‌పాకిస్తాన్ మధ్య సైనిక వివాదంలో ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ కీలకపాత్ర పోషించింది. స్కోప్ ఎమినెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర గురించి మాట్లాడారు. ఆదాయం, లాభం వంటి కీలకమైన ఆర్థిక పారామితులలో ప్రభుత్వ రంగ సంస్థలు బాగా పనిచేశాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో మూడింట ఒక వంతు లాభాలను ఆర్జిస్తున్నాయని, గత దశాబ్దంలో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సుపరిపాలన, పారదర్శకత రంగంలో ప్రమాణాలను నిర్దేశించాయని ముర్ము తెలిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రాముఖ్యతపై స్పందిస్తూ స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ రక్షణ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని భారతదేశంపై దాడి చేసే ప్రయత్నాలు విఫలమయ్యాయి. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ తన సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ వ్యవస్థ సృష్టికి ప్రభుత్వ రంగ సంస్థలు దోహదం చేశాయని ఇది వారికి చాలా గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ఆవిష్కరణలు, పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యం ద్వారా జాతీయ భద్రతలో స్వావలంబన సాధించడంలో పీఎస్‌యూలు ప్రధాన పాత్ర పోషించాయని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. వ్యవసాయం, మైనింగ్, అన్వేషణ, తయారీ, ప్రాసెసింగ్, సేవలు వంటి అనేక రంగాల్లో పీఎస్‌యూలు కీలకపాత్ర పోషించాయని మహిళల నేతృత్వంలోని అభివృద్ధి ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యతల్లో ఒకటని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# బ్రిక్స్‌కూటమిని బలోపేతం చేస్తున్న ట్రంప్ టారిఫ్‌లు

### అమెరికన్ ఆర్థికవేత్త రిచర్డ్ వోల్ఫ్



**వాషింగ్టన్, ఆగస్టు 29:** భారత్ విషయంలో అమెరికా ప్రపంచానికే పెద్దన్నలా వ్యవహరిస్తోందని, కానీ ఈ చర్యలతో తన కాలిపై తానే గొడ్డలివేటు వేసుకుంటోందని ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త రిచర్డ్ వోల్ఫ్ వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా విధించిన భారీ సుంకాలను ఆయన తప్పుబట్టారు. అమెరికా తీరు ఒక ఎలుక వెళ్లి ఏనుగును గుద్దినట్టుగా ఉందని ఆయన అభివర్ణించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని నిరసిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌కు చెందిన పలు ఉత్పత్తులపై టారిఫ్‌లను 50 శాతానికి పెంచారు. ఈ నిర్ణయం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు ఆర్థికంగా నష్టం కలిగించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా చెబుతోంది. రష్యా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిచర్డ్ వోల్ఫ్ మాట్లాడుతూ అమెరికా చర్యల వల్ల భారత్‌కు ఎలాంటి నష్టం జరగదని స్పష్టం చేశారు. అమెరికా మార్కెట్ మూసుకుపోతే, భారత్ తన ఉత్పత్తులను బ్రిక్స్ దేశాలకు అమ్ముకుంటుంది. గతంలో రష్యా తన ఇంధనాన్ని ఇతర దేశాలకు అమ్ముకున్నట్లే, భారత్ కూడా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటుందని ఆయన విశ్లేషించారు. అమెరికా చర్యలు పాశ్చాత్య దేశాలకు ఆర్థిక ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బ్రిక్స్ కూటమిని మరింత బలోపేతం చేస్తాయని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ప్రపంచ ఉత్పత్తిలో బ్రిక్స్ దేశాల (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యూఏఈ) వాటా 35 శాతానికి చేరిందని, అదే సమయంలో జీ7 దేశాల (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా) వాటా 28 శాతానికి పడిపోయిందని వోల్ఫ్ గుర్తుచేశారు. ఇది ఒక చారిత్రక ఘట్టం. పశ్చిమ దేశాలకు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ కూటమిని అమెరికాయే దగ్గరుండి పెంచి పోషిస్తోంది" అని ఆయన అన్నారు. గతంలో ట్రంప్ పలు సందర్భాల్లో బ్రిక్స్‌ను ఒక చిన్న బృందం అని, త్వరలో కనుమరుగైపోతుందని కొట్టిపారేశారు. ఉమ్మడి కరెన్సీని తీసుకొస్తే 100 శాతం టారిఫ్‌లు విధిస్తామని కూడా హెచ్చరించారు. అయితే, వోల్ఫ్ మాత్రం సోవియట్ కాలం నుంచి భారత్, రష్యాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని, అమెరికా ఇప్పుడు చాలా భిన్నమైన ప్రత్యర్థితో ఆడుతోందని హెచ్చరించారు.

## నేతాజీ అస్థికలను భారత్‌కు రప్పించాలి..

### టోక్యో పర్యటనలో ఉన్న ప్రధాని మోడీకి బోస్ కుమార్తె వినతి

**బెర్లిన్, ఆగస్టు 29:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారత దేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఈరోజు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారిందని ఆమె భావోద్వేగంగా అన్నారు. ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

# ప్రధాని మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అరెస్టు

**పాట్నా, ఆగస్టు 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిపై అసభ్య పదజాలంతో దూషణలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు బీహార్ పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితుడు సింగ్వారాలోని బాపుర గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. దీనిపై విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. దర్భంగాలో ఇండియా కూటమి నిర్వహించిన రాజకీయ సభలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. మోదీ, ఆయన తల్లిపై చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఖండించారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఇది 140 కోట్ల మంది భారతీయులను అవమానించడమేనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు ప్రధాని మోదీ. ఇండియా కూటమి వేదికపై నుంచి ఇలాంటి అగౌరవకరమైన భాష వాడటం సిగ్గుచేటు. దీనికి బీహార్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. ఇందుకు కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఉన్న వేదికపై నుంచి ప్రధాని తల్లిని అవమానించడం దేశంలోని మహిళలందరినీ కించపరచడమేనని అన్నారు. ఇండియా కూటమి భావజాలం ఎలాంటిదో ఈ ఘటన తెలియజేస్తోంది. భారత ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి చోటు లేదు. దేశం దీన్ని సహించదని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్, ఆర్జేడీ ఇలాంటి నీచస్థాయి వ్యక్తులను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఈ ఘటన జరిగింది. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో రంగంలోకి దిగిన పోలీసులు, నిందితుడిని అరెస్ట్ చేసినట్లు దర్భంగా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శుక్రవారం వెల్లడించారు.

# ఊహించని పరిస్థితే వస్తే నేనే అమెరికా అధ్యక్షుడిని

### ఉపాధ్యక్షుడు జెడివాన్స్ సంచలన ప్రకటన



**వాషింగ్టన్, ఆగస్టు 29:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ సంచలన కామెంట్స్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. యూఎస్‌ఏ టుడేతో మాట్లాడిన జేడీ వాన్స్‌ట్రంప్ ఆరోగ్యంపై మాట్లాడారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే వచ్చిన కథనాలు అమెరికా ప్రజల్లో ఆందోళన రేకెత్తించాయి. అందులో వాస్తవం లేదు. ట్రంప్ ప్రస్తుతం ఆరోగ్యంగా, చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు భయంకరమైన విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ, వాటన్నింటినీ దాటుకొని తన పదవీ కాలాన్ని ట్రంప్ పూర్తి చేస్తారని ఆశిస్తున్నా. అమెరికా ప్రజలకు ఇంకా గొప్ప పనులు చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. ఒకవేళ ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జేడీ వాన్స్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవెల్ ఆఫీస్‌లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్‌తో భేటీ సందర్భంగా ట్రంప్ చేతిపై కమిలిన గాయాలు కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక భాగంలో ఇలాంటి గాయాలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## రష్యాకు మద్దతివ్వడంవల్లే భారత్‌కు ఈ గతి..

### అమెరికా సెనెటర్ గ్రాహమ్ లిండ్సే వెటకారం

**వాషింగ్టన్, ఆగస్టు 29:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అమెరికా రిపబ్లికన్ పార్టీకి చెందిన సీనియర్ సెనెటర్ లిండ్సే గ్రాహం మరోసారి తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ దేశాల చర్యల వల్లే ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధ యంత్రాంగం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మద్దతు ఇస్తున్నందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటోందని, ఇతర దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఉక్రెయిన్‌లోని కీవ్ నగరంపై రష్యా జరిపిన భీకర దాడిలో 23 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జరిగిన వెంటనే లిండ్సే గ్రాహం సామాజిక మాధ్యమం వేదికగా స్పందించారు. "రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తూ పుతిన్ యుద్ధానికి ఊతమిస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలకు ఇప్పుడెలా అనిపిస్తోంది? మీ కొనుగోళ్ల వల్లే పిల్లలతో సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. పుతిన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లిస్తోంది. మిగతా దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. పుతిన్‌కు మద్దతివ్వడం వల్లే భారత్ ఇలాంటి పరిణామాలను ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న ఇతర దేశాలు కూడా ఇలాంటి పర్యవసానాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. లిండ్సే గ్రాహం చాలాకాలంగా రష్యా చమురు ఆదాయంపై విమర్శలు చేస్తున్నారు. "చమురు, గ్యాస్ ఆదాయం లేకపోతే రష్యా కుప్పకూలిపోతుంది. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దాని వినియోగదారులను దెబ్బతీయడమే మా ప్రధాన లక్ష్యమని ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇతర దేశాల నుంచి వస్తున్న ఆదాయంతోనే రష్యా యుద్ధాన్ని కొనసాగిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పాట్నాలో బిజెపి, కాంగ్రెస్ బాహా బాహీ



**పాట్నా, ఆగస్టు 29:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. పార్టీ జెండాలతో బీహార్‌లోని పాట్నాలో ఒకర్ని ఒకరు కొట్టు కున్నారు. నిరసన ర్యాలీ భారీ విధ్వంసానికి దారి తీసింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఓట్ అధికార్ యాత్ర నిర్వహించారు. ఆ ర్యాలీలో ఓ వ్యక్తి ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీనికి నిరసన ఇవాళ బీజేపీ ర్యాలీ చేపట్టింది. అయితే ర్యాలీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కూడా ర్యాలీ నిర్వహించారు. ఆ రెండు పార్టీలకు చెందిన నేతలు ఎదురుపడిన సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసు కున్నట్లు తెలుస్తోంది. భారీ సంఖ్యలో కార్యకర్తలు పార్టీ జెండాలు ఉన్న కర్రలతో దాడి చేసుకున్నారు. ఓ దశలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద కూడా దాడి జరిగింది. కాంగ్రెస్‌కు గట్టి బదులిస్తామని బీజేపీ నేత నితిన్ నాబిన్ అన్నారు. తల్లిని దూషించిన కాంగ్రెస్ పార్టీకి బీహారీలు గుణపాఠం చెబుతారని అన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ పాలన సరిగా లేదని, ఇదంతా ప్రభుత్వ జోక్యంతోనే జరుగుతోందని కాంగ్రెస్ నేత డాక్టర్ ఆశుతోష్ ఆరోపించారు. దర్భంగా జిల్లాలో జరిగిన ర్యాలీలో రఫీక్ అలియాస్ రాజా అనే వ్యక్తి అకస్మాత్తుగా మైక్‌ను అందుకుని ప్రధాని మోదీతో పాటు ఆయన తల్లిపై దుర్భాషలాడాడు. రఫీక్ అలియాస్‌ను భోపురా గ్రామస్థుడిగా గుర్తించారు. సిమ్రి పోలీసు స్టేషన్‌లో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బితౌలీ వద్ద ర్యాలీ జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. చాలా తీవ్రమైన పదజాలంతో మోదీ, ఆయన తల్లిని తిట్టాడు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అనుకూలంగా ఆ వ్యక్తి నినాదాలు చేశాడు. ప్రధాని మోదీపై దుర్భాషలాడిన వ్యక్తి రఫీక్ ను పోలీసులు అరెస్టు చేశారు.

# థాయ్‌మాజీ ప్రధాని షినవత్రాను తొలగించిన సుప్రీం కోర్టు



**బ్యాంకాక్, ఆగస్టు 29:** థాయ్‌ల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రాకు గట్టి షాక్ తగిలింది. పొరుగుదేశమైన కాంబోడియా ప్రధానితో జరిపిన ఫోన్ సంభాషణపై షినవత్రాపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన ఆ దేశరాజ్యాంగ కోర్టు ఆమెను సస్పెండ్ చేస్తూ ఇటీవలే తీర్పు వెలువరించి తాజాచర్యల్లో భాగంగా ఆమెను పదవి నుంచి తొలగిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. ఆమె నియమాలను ఉల్లంఘించారని, రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి పదవికి అనర్హురాలని పేర్కొంది. ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను 'అంకుల్' అని సంబోధించిన పెటంగటార్న్ షినవత్రా తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. దీనిపై గత నెల విచారణ చేపట్టిన కోర్టు కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారనిచెప్పడానికి తగిన ఆధారాలున్నా యని పేర్కొన్నది. ప్రధాన మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెపై చర్యలు తీసుకుంది. పదవినుంచితొలగిస్తూ తీర్పు చెప్పింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టాథావిసిన్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండోవ్యక్తిగా షినవత్రా నిలిచారు.

# ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా డ్రోన్ దెబ్బ: సముద్రంలో మునిగిన భారీ నౌక

**మాస్కో, ఆగస్టు 29:** ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ఆపేందుకు ఓ వైపు చర్చలు జరుగుతున్నా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మాత్రం రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. తాజాగా కీవ్‌పై మాస్కో మరోసారి విరుచుకుపడింది. రష్యా జరిపిన సముద్ర డ్రోన్ దాడి కారణంగా ఉక్రెయిన్‌కు చెందిన అతిపెద్ద నౌక ధ్వంసమై మునిగిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలుసామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఉక్రెయిన్‌లోని ఒడెస్సా ప్రాంతంలో గత దనుబె నదిలో నిఘా నౌక సింఫెరోపోల్ మోహరించి ఉండగా రష్యా దానిపై దాడి చేసింది. సముద్ర డ్రోన్‌ను ప్రయోగించింది. ఈ దాడితో నౌక భారీగా ధ్వంసమై నీట మునిగినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# సంక్షిప్తంగా..

## కేరళ మంత్రి బంధువుల దారుణ హత్య



**కన్నూరు, ఆగస్టు 29:** కేరళలోని కన్నూర్ జిల్లా అలవిల్ లో దారుణం చోటుచేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధ దంపతులను దుండగులు దారుణంగా హతమార్చారు. పదునైన వస్తువుతో కొట్టి చంపి ఆపై మృతదేహాలను కాల్చేశారు. మృతులను కేరళ అటవీశాఖ మంత్రి ఏకే శశీంద్రన్ బంధువులుగా పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే మంత్రి ఏకే శశీంద్రన్ మేనకోడలు ఏకే శ్రీలేఖ (68), ఆమె భర్త ప్రేమరాజన్ (75) లు కన్నూర్ జిల్లాలోని అలవిల్ ప్రాంతంలో నివ సిస్తున్నారు. ఇద్దరు పిల్లలు విదేశాల్లో స్థిరప డడంతో ఒంటరిగానే కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలో తల్లి దండ్రులను చూసేందుకు వస్తున్నట్లు ప్రేమ రాజన్ కుమారుడు కబురు చేశాడు. ఆయనను ఎయిర్ పోర్ట్ నుంచి తీసుకువచ్చేందుకు కారు కోసం గురువారం సాయంత్రం డ్రైవర్ ఇంటికి వచ్చాడు. డోర్ కొట్టినా, ఎంత పిలిచినా స్పందించకపోవడంతో డ్రైవర్ పక్కింటి వారిని ఆశ్రయించాడు. బుధవారం తర్వాత ఆ దంపతులను తాము చూడలేదని వారు వెల్లడించారు. దీంతో ఇరుగుపొరుగు సాయంతో డోర్ బద్దలు కొట్టి లోపలకు వెళ్లిన డ్రైవర్‌కు కాలిన స్థితిలో శ్రీలేఖ, ప్రేమరాజన్‌ల మృతదేహాలు కనిపించాయి.

## మలేసియా వీసా ఫ్రీ ఎంట్రీతో భారతీయుల ఇక్కట్లు

**కౌలాలంపూర్, ఆగస్టు 29:** మలేషియా ప్రభుత్వం భారతీయులకు 30 రోజుల వీసా ఫ్రీ ఎంట్రీ సౌకర్యాన్ని కల్పించింది. అయితే, ఈ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది భారతీయ పౌరులు మలేషియా విమానాశ్రయాల్లో అడుగుపెట్టకుండానే వెనక్కి తిరిగి రావలసి వస్తోంది. అక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు వారిని 'నాట్ టు ల్యాండ్' కేటగిరీ కింద చేర్చి, దేశంలోకి ప్రవేశాన్ని నిరాకరిస్తున్న ఘటనలు ఇటీవల పెరిగాయని భారత్‌లోని మలేషియా హైకమిషన్ వెల్లడించింది. భారతీయ ప్రయాణికులను వెనక్కి పంపడానికి గల ప్రధాన కారణాలను కూడా హైకమిషన్ స్పష్టంగా వివరించింది. ప్రయాణానికి సరిపడా డబ్బు లేకపోవడం, బస చేసేందుకు సరైన ఆధారాలు (హోటల్ బుకింగ్ వంటివి) చూపించకపోవడం, తిరుగు ప్రయాణానికి కచ్చితమైన విమాన టికెట్ లేకపోవడం వంటి కారణాలతో ఎంట్రీని నిరాకరిస్తున్నట్లు పేర్కొంది.

అంతేకాకుండా ఈ వీసా ఫ్రీ పదకాన్ని అడ్డం పెట్టుకుని ఉద్యోగాల కోసం వస్తున్నారని అనుమానం వచ్చినా కూడా వారిని అనుమతించడం లేదని తెలిపింది.

## ఇరాన్ ప్రయాణికులు విధిగా అనుమతులు పొందాలి

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఇరాన్‌కు ప్రయాణించే భారత పౌరులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎమిగ్రేషన్ క్లియరెన్స్ (వలస అనుమతి) తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఇరాన్ ప్రయాణానికి ఈ క్లియరెన్స్ నుంచి మినహాయింపు ఉండేది. అయితే, ఆ మినహాయింపును రద్దు చేస్తూ భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. భారత పౌరుల భద్రత, వారి ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది.

ఎమిగ్రేషన్ చట్టం, 1983లోని సెక్షన్ 41(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు వివరించింది. ఈ తాజా ఉత్తర్వులతో, 2006 డిసెంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఇరాన్ ప్రయాణానికి కల్పించిన మినహాయింపు పూర్తిగా రద్దయింది.

## పరువు హత్యల కట్టడికి సుప్రీంలో విజయ్ పిటిషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** తమిళస్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఒకీలక సామాజిక అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రంలో పెరిగిపోతున్న పరువు హత్యలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవల తమిళనాడులో ఓ దళిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్యకు గురైన నేపథ్యంలో టీవీకే ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జులై 27న తిరునల్వేలిలో ఐటీ ఉద్యోగి కవిన్ సెల్వగణేషన్ పరువు హత్యకు గురయ్యారు. వేరొక సామాజిక వర్గానికి చెందిన యువతిని ప్రేమించడమే ఆయన హత్యకు దారితీసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, యువతి సోదరుడు సుర్జిత్, తండ్రి శరవణన్‌ను అరెస్టు చేశారు. ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో బాధితుడికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాలని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

# తిరుపతి ఐఐటిలో ఇండస్ట్రీ స్పాన్సర్డ్ ఎం టెక్ ప్రారంభం

## ఇంధన ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త : తిరుపతి** ఐఐటిలో మరో కొత్త డిగ్రీ కోర్సుకు శ్రీకారం చుట్టారు. తిరుపతి ఐఐటిలో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సారథ్యంలో ఒక్కొక్క అడుగు ముందుకు నడుస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ ఇండస్ట్రీ-స్పాన్సర్ ఎంటెక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ఐఐటికి చెందిన అరుణ్‌కుమార్ తంగిరాల, శశిధర్ గుమ్మాలు ప్రారంభించారు. తిరుపతి ఐఐటిలో అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీలో మార్గదర్శక ఎంటెక్ ప్రోగ్రామ్‌లో తన మార్గదర్శక ఎంటెక్ ప్రోగ్రాం అధికారికంగా ప్రారంభించారు. ఇది స్థిరమైన మరియు తదుపరి తరం ఇంధన పరిష్కారాల వైపు ప్రపంచ ధోరణులకు అనుగుణంగా ఉండే ఒక ప్రధాన విద్యా కార్యక్రమం అని వక్తలు వివరించారు.

రెండు రోజులు ఓరియంటేషన్ కార్యక్రమాలు: తిరుపతి ఐఐటిలో రెండు రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రాం కెరీర్ డెవలప్‌మెంట్ అండ్ ఔట్రీచ్ డీన్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ తంగిరాల కార్పొరేట్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ శశిధర్ గుమ్మ ప్రారంభం వ్యాఖ్యలతో ప్రారంభించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కె.యస్ సత్యనారాయణ కొత్తగా వచ్చిన విద్యార్థులకు సంస్థ లక్ష్యాలను, విలువలు, విజయాల గురించి వివరించారు. విద్యానైపుణ్యాలు పరిశ్రమల ఔచిత్యం గురించి అంచనాలు నిర్దేశించారు. ఈ కార్యక్రమాల్లో ఒక ప్రత్యేక ఎహైలెట్ పరిశ్రమ నాయకుల చురుకైన భాగస్వామ్యం వారు ఇందన నిల్వ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు డిమాండ్లపై విభిన్న దృక్కోణాలను అందించారు. గ్రూప్ అపరేషన్స్ జేయస్‌డబ్ల్యు అధిపతి అశ్విన్ బజాజ్ మాట్లాడుతూ భారత దేశ పునరుత్పాదక ఇంధన పరివర్తనలో అధునాతన ఇంధన నిల్వఅత్యవసర అవసరానిన వివరించారు. అమర్‌రాజా ఎనర్జీ మరియు మొబిలిటి లిమిటెడ్ విజయానంద్ ఎస్ మాట్లాడుతూ వేగవంతమైన సాంకేతిక మార్పులు, బ్యాటరీలు, హైబ్రిడ్ వ్యవస్థలపై దృష్టి సారించటం కార్యాచరణ, పర్యావరణ లక్ష్మాలను చేరుకోవటానికి అవిష్కరణ లక్ష్యాలను చేరుకోవటానికి అవిష్కరణ ప్రాముఖ్యత గురించి చర్చించారు. జేయస్‌డబ్ల్యు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యశోధన్ ప్రమోద్ మాట్లాడుతూ ప్రపంచ ఉత్తమ పద్ధతులను తాజా సాంకేతిక, నియంత్ర ప్రమాణాలతో పాఠ్యాంశాలను సమలేఖనం చేయవలసిన అవసరాన్ని పంచుకున్నారు.

# తడిపొడిచెత్త విభజన లేకుండా ఘనవ్యర్థాల నిర్వహణపై ప్రణాళికలు

## - తడిచెత్తతో టిటిడి బయోగ్యాస్, ఎరువులు తయారీ

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు ప్రతిరోజూ లక్షమందివరకు వస్తున్న భక్తులు, భారీగా ప్రోగవుతున్న చెత్తను తడి,పొడిగా విభజించే అవసరం లేకుండా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలుచేసే పద్దతులపై టిటిడి వినూత్న ఆలోచన చేస్తోంది. ఇందుకోసం శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్‌ఖలేతో కలసి శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,సిఇ సత్యనారాయణ, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఒ సోమన్నారాయణతో సమావేశమయ్యారు. తిరుమలను పర్యావరణ హిత ప్రాంతంగా, కాలుష్యరహితంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించిన విషయం విదితమే. భక్తులు తమ వెంట తెచ్చుకున్న పదార్థాల వ్యర్థాలను తడి,పొడిగా వేరుచేసి సేకరించడం టిటిడి పారిశుధ్యవిభాగం, ఆరోగ్యశాఖకు కొంత ఇబ్బందికరంగా మారింది. ఇదే సమయంలో తడి,పొడి చెత్త విభజన లేకుండా ఘనవ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలుచేసేందుకు ప్రణాళికలను అన్వేషించాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. తిరుమలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఉపయోగించి బయో గ్యాస్ ,ఎరువులు తయారుచేయడం కోసం టిటిడి-ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ భాగస్వామ్యంతో బయో గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారం అని శాస్త్రవేత్త ఖలే పేర్కొన్నారు. త్వరలో టిటిడికి అనువైన ప్రణాళికను అందజేస్తానని హామీ ఇచ్చారు. కూరగాయల వ్యర్థాలతో ఇళ్లలోనే సేంద్రీయ ఎరువులు తయారీ విధానాన్ని ఇఒ,అదనపు ఇఒల ముందు ప్రదర్శించారు.



# విశాఖలో ఆర్టీసి బస్సు దగ్ధం షార్ట్ సర్క్యూట్‌తో జాతీయ రహదారిపై ప్రమాదం

**విశాఖ క్రైమ్ ప్రభాత వార్త :** విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శాంతి పురం వద్ద గల జాతీయ రహదారి వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టిసి బస్సు శాంతిపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ జాతీయ రహదారి వద్దకు రాగానే బస్సు నుండి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేసి ప్రయాణికులను కిందకు దింపేశారు. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. తామంతా పెను ప్రమాదం నుంచి బయట పడ్డామని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన జాతీయ రహదారి వద్ద గల స్థానిక పెట్రోల్ బంకు పక్కనే జరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బస్సులోని ఇంజిన్ నుంచి పొగలు వచ్చి తర్వాత మంటలు రావడం గుర్తించి ప్రయాణికులను అప్రమత్తం చేసి కిందకి దింపేసామని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తీసుకున్నారు.

# పుల్లేటి కట్ట డ్రైన్‌పై ఆక్రమణలను తొలగింపచేసిన టిపిఒ 'వసీం బేగ్'

## - కమిషనర్ ఆదేశాల మేరకు వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు - దశాబ్దాల సమస్యకు పరిష్కారం

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త** విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఆక్రమణలకు గురై తన అసలు రూపాన్ని కోల్పోయిన పుల్లేటి కట్ట డ్రైన్‌పై ఉన్న ఆక్రమణలను టిపిఓ వసీం బేగ్ శుక్రవారం తొలగించారు. భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడ నగరం ముంపుకు గురి కాకుండా నగరపాలక సంస్థ అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా తూర్పు నియోజక వర్గం,3వ డివిన్ లోని కీలకమైన పుల్లేటి కట్ట డ్రైన్‌పై దృష్టి సారించారు. దశాబ్దాలుగా ఆక్రమణలు గురై,అసలు రూపాన్ని కోల్పోయిన ఈ డ్రైన్,వర్షపు నీరు సజావుగా ప్రవహించకుండా అడ్డుకుంటోంది. దీని ఫలితంగా డ్రైన్ పరిసర ప్రాంతాలైన లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై ప్రజా జీవనం అస్తవ్యస్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యపై తీవ్రంగా స్పందించిన కమీషనర్ ధ్యానచంద్ర ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, యుద్ధప్రాతికన ఆక్రమణలు తొలగించి డ్రైన్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని ఆదేశించారు. ఈ మేరకు వీఎంసి ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,హార్టికల్చర్ విభాగాల సమన్వయంతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. ఈ తొలగింపు కార్యక్రమంలో సిపి సంజయ్‌కుమార్,ఏసిపి మోహన్‌బాబు,టిపిఓ వసీం బేగ్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలను కట్టడాలను,చెత్తా చెదారాన్ని యంత్రాల సహాయంతో తొలగించి,డ్రైన్ ప్రవాహానికి మార్గాన్ని సుగమం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ముంపు నివారణకు శాశ్వత పరిష్కారాలను అమలు చేస్తామని వీఎంసి అధికారులు తెలిపారు.



# ఎల్‌హెచ్‌బి రైలు బోగీల బ్రేకింగ్‌పై మార్గదర్శకాలు

## - జారీ చేసిన రైల్వే జాతీయ ఆర్‌డిఎస్‌ఒ సంస్థ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** గత నాలుగు రోజులుగా రైల్వే యంత్రాంగానికి కునుకు, విశ్రాంతి లేకుండా చేస్తున్న, మొరాయిస్తున్న బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేక్ ప్రెషర్ డ్రాప్ సమస్యపై,రైలు యాంత్రిక, సాంకేతిక లోపాలపై లక్నోలోని రైల్వే జాతీయ పరిశోధన సంస్థ రీసెర్చ్ డిజైన్డ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఆర్‌డిఎస్‌ఓ)ప్రత్యేకంగా మార్గదర్శకాలను రూపొందించింది. రాయలసీమ జిల్లాల మీదుగా మైసూరు-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే 17307/08బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక, సాంకేతిక సమస్యలతో గత నాలుగు వారాలుగా ఈ నెల 5నుండి రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని సమస్యగా తయారైంది. బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన బ్రేకింగ్ లోపంతో ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ డివిజన్ కోచింగ్ డిపోకు తరలించిన విషయం పాఠకులకు విధితమే. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్‌ఎచ్‌బి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో 50కి.మీల వేగానికి తేరుకునేలోగా బ్రేక్ ప్రెషర్ తగ్గిపవడంతో రైలు మొరాయించి ఆగిపోవడం వంటి సమస్యలతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడ్డ అవస్థలు, ఇబ్బందులు వర్ణణాతీతం. రైల్వే అధికార యంత్రాంగం ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోర్డు ఆదేశాల మేరకు లక్నోలోని ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ డైరెక్టర్, డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించి ఈ తరహా సమస్యలను ఉత్పన్నం అయిన సమయంలో రైల్వే లోకోపైలట్‌లు, గార్డులు, సిఅండ్‌డబ్ల్యూ సిబ్బంది,రైల్వే కోచింగ్ నిర్వహణ విభాగం సిబ్బందికి మార్గదర్శకాలను, సూచనలను చేసింది. ఎల్‌హెచ్‌బీ బోగీల ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్,పైప్‌లైన్లు, బ్రేకింగ్ ప్రెషర్,ఎఫ్‌పి, బ్రేకింగ్ డిస్క్‌లు ఎఫ్‌ఎస్‌డిఎస్,ఇబిఏవి, పిఇఏవి,మిస్‌క్రియేంట్‌ల అలారం చైన్ పుల్లింగ్(ఏసిపి ),ఫేయిలూర్ ఇండక్షన్ బ్రేక్ అప్లికేషన్ (ఫిబా),ఫైర్ డిడక్షన్ యూనిట్ (ఎఫ్‌డియు),బ్రేక్ అగ్గిలేటర్ యూనిట్(బిఏసి)లలో బ్రేకింగ్ సమస్యలు ఏర్పడిన సమయంలో ఏఎల్‌సి/టిఎంఆర్ ఎమర్జెన్సీ,ఎయిర్ సప్లై యూనియన్(ఏఎస్‌పి)వంటి కీలక అంశాల పనితీరుపై ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ సింగ్,డైరెక్టరేట్ బృందం,రైల్వే బోర్డు మెకానికల్ కోచింగ్ విభాగం ఇడీలకు దిశానిర్దేశం చేస్తూ మార్గదర్శకాలు జారీచేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

## డిఆర్ఎం సిఎస్ గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి, ప్రశాంతతను ఉల్లాసాన్ని కలిగిస్తాయని డిఆర్ఎం చంద్రశేఖర గుప్తా అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే క్రీడామైదానంలో జాతీయ క్రీడా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఎం గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,సీనియర్ డిఎంఇ మణికుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు అయిన మేజర్ ధ్యాన్‌చంద్ 1925ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించారన్నారు. పంజాబ్ రేంజిమెంట్‌లో మేజర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారన్నారు. ఆయన క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడల ప్రోత్సాహానికి రైల్వే అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. క్రీడలు వ్యక్తిలోని ఆత్మవిశ్వాసాన్ని,స్వాతంత్ర్య భావాలను,నాయకత్వ లక్షణాలను,క్రీడాస్ఫూర్తి ద్వారా స్నేహ సహకారాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా క్రికెట్,వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్ఎం సిఎస్ గుప్తా

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పరుచూరి రాజేంద్ర బాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ బలోపేతం కొరకు పనిచేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సరైన గుర్తింపు వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పరుచూరి రాజేంద్ర బాబు అన్నారు. ఇటీవల ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల్లో ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నిక ద్వారా తమకు సముచిత స్థానం అందించిన పార్టీ అధిష్టానానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. దివంగత నేత సూర్యదేవర నాగేశ్వరరావు ప్రోత్సాహంతో విద్యార్థి నాయకునిగా ఏఐఎస్ఎఫ్ లో జాయిన్ అయి నియోజకవర్గ కార్యదర్శిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా . రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసి అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా,ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా పలు విద్యార్థి యువజన సమస్యలపై గొంతెత్తి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించి పనిచేసిన పరుచూరి రాజేంద్ర బాబు నేడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ నాయకత్వం ఎన్నిక చేసిందని తెలిపారు.

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా వినాయకచవితి పూర్ణాహుతి

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలకు శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించి శ్రీ స్వామివారిని ఆలయం నుండి ఊరేగింపుగా మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో తొడ్కొని వచ్చి పవిత్ర కృష్ణానదిలో నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్, వేదపండితులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో శుద్ధ షష్టిసందర్భంగా శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కనకదుర్గానగర్ నుండి మహామండపం వరకు వున్న బిటి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇఒ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా నిర్మాణం చేసేలా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే విఐపిలు, సిఫార్సు లెటర్లున్న విఐపి లు శుక్రవారం తమ సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులను పెద్ద ఎత్తున డిపాజిట్ చేసి దర్శనానికి వెళ్ళారు.



ఫోన్ల డిపాజిట్‌కౌంటర్లో డిపాజిట్ చేస్తున్న విఐపిలు

# అన్నమయ్య కీర్తనలపై రాష్ట్రస్థాయి పోటీలు : టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమయ్య కీర్తనలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలని ,ఇందుకు ముందుగా అడిషన్లు చేపట్టాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సూచించారు. హరికథకు పూర్వవైభవం తీసుకురావడానికి 31వతేదీ ఆదివారం నిర్వహించనున్న 'హరికథవైభవం"కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. శుక్రవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ వీరబ్రహ్మం, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్, ఆకెళ్లవిభీషణశర్మ, డిప్యూటీ ఇఒ గోవిందరాజు తదితరులుతో కలసి ఇఒ సమీక్షించారు. టిటిడి ఆధ్వర్యంలోని అన్ని ధార్మిక ప్రాజెక్టుల పనితీరు మెరుగుపడాలని, అన్నమయ్య సాహిత్యాన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో పరిశోధనలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు, యువత అన్నమయ్య కీర్తనల పట్ల మక్కువ పెంచేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కొత్త కార్యక్రమాలను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు ఈవెంట్స్‌తో రూపొందించిన క్యాలండర్ సిద్ధంచేయాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. ఎస్వీరికార్డింగ్ ప్రాజెక్టు ద్వారా అన్నమయ్యకీర్తనలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేసి యువతకు చేరువచేయాలని సూచించారు.



# వరల్డ్ లీడర్స్ సమ్మిట్‌లో ఎపి శాట్ ఎం.డి శ్రీకాంత్‌కు పురస్కారం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ప్రకటించిన పురస్కారాల్లో పబ్లిక్ ట్రాన్స్‌ఫరెన్సీ, గవర్నెన్సీ లీడర్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంటబిలిటి అండ్ ట్రాన్స్‌ఫరెన్సీ (ఎపి శాట్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ గొన్నాబత్తుల ఎంపికయ్యారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఈ నెల 31న ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఎపి శాట్ ఎమ్‌డిగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో ఆయన కృషి చేశారని ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రపంచంలో వ్యవస్థలను నడిపే నాయకుల్లో సమర్థత, ప్రతిభ, సరికొత్త విధానాలు, సాంకేతికత వినియోగం, పారదర్శకత, సామాజిక ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ఈ అవార్డులు ప్రకటించినట్లు పేర్కొంది. ఉపాధి హామీ పథకంలో జీవన భద్రత కల్పించేందుకు వినియోగించే రూ.వేలకోట్ల నిధులు దుర్వినియోగం కాకుండా చూసేలా సోషల్ ఆడిట్ వ్యవస్థ పనిచేస్తోందని వెల్లడించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో రాష్ట్రాన్ని సోషల్ ఆడిట్‌లో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిపారని పేర్కొంది.

# అమ్మ భాషకు మించిన కమ్మదనం మరొకటి లేదు

## - ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ.ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించి, తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పండంలో తొలి భాషా విజ్ఞాని గిడుగు రామ్మూర్తి పంతులు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దేశ భాషలో గొప్పదైన కమ్మనైదన తెలుగు భాషకు మించిన భాష మరొకటి లేదని అందుకే దేశభాషలందు తెలుగలెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించిన భాషా విజ్ఞాని కీర్తి శేషులు గిడుగు రామ్మూర్తి పంతులు అని తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. గిడుగు రామ్మూర్తి జన్మదినమైన ఆగస్టు 29 న రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. తెలుగు వ్యవహారిక భాషకు పితామహుడుగా గిడుగు రామ్మూర్తి పరిగణించబడతారన్నారు. అభినవ వాగమశాసనుడుని బిరుదు పొందిన గిడుగు రామ్మూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని వాడుక భాషలోకి తీసుకువచ్చిన మహనీయుడన్నారు. తెలుగు భాష గొప్పదనాన్ని కమ్మదనాన్ని చాటి చొప్పిన గిడుగు రామ్మూర్తి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్మరనీయులుగా నిలుస్తారన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాలతో కలిపి దాదాపు 15 కోట్ల మంది ప్రజలు తెలుగు భాషను మాట్లాడుతూ భాషలోని మాదుర్యాన్ని ఆశ్వాధిస్తున్నారన్నారు.

# గత ప్రభుత్వ అవకతవకలపై నివేదిక ఇవ్వండి

## - పలు శాఖల విభాగాధిపతులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి నారాయణ

**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎమ్మెల్యేలు, నుడా, కార్పొరేషన్ ,జిల్లా అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పలు శాఖల విభాగాధిపతులతో కీలక అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ చేసిన అక్రమాలను మంత్రికి ఎమ్మెల్యేలు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి నివేదిక సిద్ధం చేయమని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నివ్యవస్థలను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీలని నిర్వీర్యం చేసిందని, ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండానే డబ్బులు డ్రా చేసేసిందని దుయ్యబట్టారు. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేలు కోరారగా త్వరలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎవరూ నష్టపోకూడదని ఎల్ ఆర్ ఎస్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు. సెట్ బ్యాక్స్, లేఔట్లు, బిల్డింగ్స్ కి అనేక అనుమతులు, అవకాశాలు ఇచ్చామని తెలిపారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన మొత్తాన్ని ఆ నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. కొత్త లేఔట్స్ లో 10 శాతం స్థలం పార్క్, దేవాలయాలకు వదిలేయాలని స్పష్టం చేశారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు, నూడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు.



# ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్

**విశాఖపట్నం, ఆగస్టు 29:** అవినాశ్ జోషి, కార్యదర్శి ఫుడ్ ప్రాసెసింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా."మన దేశంలో ఆహార ప్రాసెసింగ్ రంగం ఉత్సాహభరితంగా ఉంది. అయితే దాని సామర్థ్యం అపరిమితం. ఎందుకంటే ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులలో కేవలం 12!! మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయి. వియత్నాం, థాయిలాండ్ వంటి దేశాల్లో ఈ సంఖ్య 40-45!! వరకు ఉంది. అంటే, మనం కనీసం నాలుగు రెట్లు వృద్ధి సాధించగలం. మన ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే !!4 ట్రిలియన్ దాటింది. ఈ నేపథ్యంలో ముందున్న అవకాశాలను ఊహించవచ్చు. ఆహార ప్రాసెసింగ్ రైతుల జీవితాలపై ప్రభావం చూపుతుంది. డిమాండ్‌లో ఖచ్చితత్వాన్ని సృష్టిస్తుంది. వృథాను తగ్గిస్తుంది. మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. విలువను జోడించడమే కాకుండా, వ్యవస్థీకృత రంగంలో అతిపెద్ద ఉపాధి దాతలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ పలు పథకాలను అమలు చేస్తోంది.

వాటిలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (శిలి), ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన (శిలీరిళీ్త్ర), ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ లాంఛనీకరణ పథకం (శిలీనీలీని) ఉన్నాయి. ఇవి పెద్ద పరిశ్రమల నుండి గ్రామీణ స్థాయి స్వయం సహాయక బృందాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల వరకు అందరికి ఉపయోగపడతాయి." "ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ముందంజలో ఉంది. శిలీరిళీ్త్ర కింద దాదాపు రూ.3,500 కోట్ల విలువైన 77 ప్రాజెక్టులు ఆమోదం పొందాయి. శిలీనీలీని కింద 7,000 పైగా సూక్ష్మ సంస్థలు, రూ.150 కోట్లకు పైగా సబ్సిడీ ద్వారా లబ్ధి పొందాయి. ఇవి పెట్టుబడి మాత్రమే కాకుండా, గ్రామీణ స్థాయిలో సాధికారతకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ వ్యాపార సౌలభ్యంలో కూడా ఆదర్శంగా నిలుస్తోంది. అనేక రాష్ట్రాల్లో ఇది కేవలం పత్రాలపైనే ఉంటే, ఇక్కడ వాస్తవంగా కనిపిస్తుంది. రెడ్ టేప్ లేకుండా పరిశ్రమలకు రెడ్ కార్పెట్ స్వాగతం లభిస్తోంది. సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు న్యూఢిల్లీలో జరగనున్న వరల్డ్ ఫుడ్ ఇండియా 2025ను నిర్వహిస్తున్నాం.

# భారత కోచ్ నుంచి అంతర్జాతీయ విజేతగా చెయ్యనూరు సాయికుమార్ విజయయాత్ర

**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త** భారత బ్యాడ్మింటన్‌లో కోచ్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చెయ్యనూరు సాయికుమార్, ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై క్రీడాకారుడిగా కూడా విజయాలు సాధిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన సాయికుమార్, చిన్న వయసులోనే బ్యాడ్మింటన్‌పై ఆసక్తి పెంచుకుని, ఆ ఆసక్తిని వృత్తిగా మార్చుకున్నారు. కోచ్‌గా ఆయనకు ఉన్న గుర్తింపు వెనుక బాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ లెవల్ 1 కోచింగ్ సర్టిఫికేషన్, నేషనల్ అడ్మినిస్ట్రేషన్ కోర్స్ వంటి అర్హతలు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ అందించే స్థాయికి చేర్చాయి. సాయికుమార్ శిక్షణలో ఉన్న క్రీడాకారులు స్టేట్ ఛాంపియన్ల నుంచి నేషనల్ మెడలిస్టుల వరకు ఎదగడం విశేషం. ఆయన శిష్యుల్లో కొందరు ఇప్పటికే భారతదేశానికి అంతర్జాతీయ వేదికపై ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులను ప్రోత్సహించడం జరిగింది.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం వచ్చే జూన్25 నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:వచ్చే ఏడాది జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనాకేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. ఈప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ళ స్థానే స్టెయిన్ లెస్ స్టీల్,గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం 3వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభించారు. ఒక సారి వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్)ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్ / గాజు సీసాల్లోనే మంచినీటిని తాగాలని సీఎస్ అన్నారు. ఉద్యోగులు అందరికీ ఉచితంగా స్టెయిన్ లెస్ స్టీల్ మంచినీటి బాటిళ్ళను పంపిణీ చేయడం జరిగింది. బయటి నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు,ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సిఆర్డిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8ఆర్వో(రివర్సు ఆస్మోసిస్)ప్లాంట్లను ఏర్పాటు చేయమన్నారు.



30-8P□g7exHMNWJQE 11pg_30-8P□g7exHMNWJQE.qxd 8/30/2025 12:23 AM Page 1



# ధర్నాలు, ఆందోళనలు జరగనివ్వకండి

## అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఉభయ సభలు సజావుగా సాగేలా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలి

### అధికారులతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా నియంత్రించాలని ఉభయ సభలు సజావుగా జరిగేలా పోలీసు డిపార్ట్ మెంట్ చర్యలు తీసుకోవాలని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యం లో సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శుక్రవారం తన చాంబర్లో పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎదుట ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలని సూచించారు. తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయని చెప్పారు. ఈ మీటింగ్ లో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మా ట్లాడిన గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ గత సమావేశాలు సజావుగా జరగడానికి సకరించినట్లుగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించా లన్నారు. సభ్యులు అడిగిన సమాచా రాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరిం చాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు భారీ వర్షాల వల్ల రోడ్లు దెబ్బ తిన్న మార్గాల్లో ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని సిఎస్ కె. రామ కృష్ణారావు చెప్పారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతామని సభా నిర్వాహణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగేలా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరం అందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఎక్స టెన్షన్ పొందిన చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావుకు స్పీకర్, ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు.

**పెండింగ్ ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలి: గుత్తా**

కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలన్నారు.

అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమిం చాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలని సూచించారు. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంతమైనదని మంచి పేరు ఉన్నదని చెప్పారు. మీ ఆధ్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగేలా సహకరిం చాలన్నారు. ఈ మీటింగ్‌కు డిఎజి సెక్రటరీ రఘునందన్‌రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్) రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్) శివలింగయ్య, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, రాష్ట్ర డీజీపీ డా.జితేందర్, ఏడీజీ, లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సిపి లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# బండారం బయటపడుతోందని బిఆర్ఎస్ నేతల్లో వణుకు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాళేశ్వరం నివేదికపై పిసి ఘోష్ కమిషన్ పైన అసెంబ్లీలో చర్చ జరిగితే తమ బండారం బయటపడుతుందనే భయంతో బిఆర్ఎస్ నేతలకు వణుకు పుట్టిందని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పిలో శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో కాళేశ్వరం పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ అడుగుతోందని అన్నారు. కాళేశ్వరానికి కర్త,కర్మ, క్రియ నేనే అని అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి కెసిఆర్ గొప్పలు చెప్పుకున్నాడని ఆది గుర్తుచేశారు. ఆ నాడు అసెంబ్లీలో తమకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ శాసనసభా పక్షం అడిగితే పట్టించుకోలేదని ఆవేదన చెందారు. కాళేశ్వరంలో కెసిఆర్ హయంలోనే కట్టారు,వారి సమయంలోనే కూలిపోయింది పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రజల ముందు ఉంచడానికి అసెంబ్లీలో చర్చకు పెడుతున్నామని ఆయన చెప్పారు. పిసి ఘోష్ కమిషన్ నివేదిక ను ఆపాలని హైకోర్టుకు వెళ్లి బిఆర్ఎస్ భంగపడిందని మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడంతో తెలంగాణ ప్రతిష్ట గంగలో కలిసిపోయిందని అన్నారు. మామ, అల్లుడు నీటిపారుదల శాఖ మంత్రి గాఉండి ఏం సాధించారని ఆయన నిలదీశారు మీ తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే జనం పట్టించుకోలేదని అన్నారు. గతంలో అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టుల పైన కెసిఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి గొప్పలు పోయినా జనం ఓడించారని చెప్పారు.కాళేశ్వరం విషయంలో కెసిఆర్ బండారం ఇప్పటికే బయటపడిందని అన్నారు. అందుకే వాళ్లకు వణుకుకాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజనీర్ల దగ్గర ఎసిబి వందల కోట్లు పట్టుకుం టోందని తెలిపారు. ప్రజలు అన్ని విషయాలను గమినిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య యుతంగా మా ప్రభుత్వం అసెంబ్లీలో సమావేశాలు నిర్వహిస్తోందని బిఆర్ఎస్ అసెంబ్లీలో అన్ని విషయాలు చెప్పుకోవచ్చుని సూచించారు.

# హరీశ్‌రావువి రెచ్చగొట్టుడు రాజకీయాలు

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హరీశ్‌రావు రాజకీయాలే పరమావధిగా విన్యాసాలు చేస్తూ ప్రతి విషయాన్ని రాజకీయం చేసి బాధితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోపించారు. సిఎల్‌పిలో శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి ఏకంగా 40 సెంటిమీటర్ల వర్షం కురిసింది ఇలాంటి పరిస్థితిలో ప్రకృతి కన్నెర్రచేస్తేదానిని కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తగా రెడ్ అలర్ట్ ప్రకటించిదరి అంచనా వేసినదానికంటే భారీ వర్షం నమోదైంది అయినా ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన చెప్పారు. మంత్రులు, కలెక్టర్లు, అధికారులు, పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో అందరూ బాధితులకు అండగా నిలబడాలి, కాని హరీశ్‌రావు మాత్రం వక్రబుద్ధితో విమర్శలు మొదలు పెట్టారని విమర్శించారు. హెలికాప్టర్ వాడటం లేదని హరీశ్‌రావు అనవసర ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వాతావరణం సహకరించకపోవడం వల్లనే హెలికాప్టర్ వాడలేదు ఆర్మీ హెలికాప్టర్ ఇప్పటికే రంగంలోకి దిగింది అని చెప్పారు. పదేళ్ల మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుకు హెలికాప్టర్‌ను ఎప్పుడు ఎలా వాడతారో తెలియదా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని హరీశ్‌రావుకు చేతనైతే బాధితులకు అండగా నిలబడాలి, లేకుండా నోరుమూసుకుని కూర్చోవాలి అని సూచించారు.

# గత కెసిఆర్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అబద్ధాలు

## ప్రతి నెలా రూ.7,000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నారనడం అసత్యం

### 'ఎక్స్' వేదికగా మాజీమంత్రి కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బయటపెడుతూ పలు విషయాలను ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక దుష్ప్రచారానికి పాల్పడుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కేటీఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. రూ. 3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ. 1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ఆయన ట్వీట్ చేశారు.కేటీఆర్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు.

# వరదలకు హారతి పట్టడం సిఎం రేవంత్‌రెడ్డి వింతధోరణి

### మీడియా పాయింట్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధోరణి వింతగా ఉందని వరదలకు హారతి పడుతున్నారనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద విమర్శించారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వివేకానంద విలేఖరులతో శుక్రవారం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలు విప్పేందుకు సిద్ధంగా ఉన్నామనిస్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకైనా బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తేల్చిచెప్పారు..ఉత్తర తెలంగాణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బురద రాజకీయం చేస్తున్నారని దుయ్యబ్టారు. బిఆర్ఎస్ పార్టీ పైన బురదచల్లడానికి రేవంత్ రెడ్డి అసెంబ్లీని రాజకీయ వేదికగా వాడుకుంటున్నారు. అకాల వర్షాలు, వరదలతో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ప్రజలను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. బిఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేందుకు పిసి ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి అడ్డం పెట్టుకున్నారు. రాష్ట్రంలో వరదలు వస్తే సీఎం బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. తెలంగాణ హెలికాప్టర్‌ను రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డి పంపించారు. రేవంత్ రెడ్డికి అధిష్టానం మాత్రమే ముఖ్యం, ప్రజలు ముఖ్యం కాదు. అసెంబ్లీ సమావేశాలతో ప్రభుత్వం సాధించేది ఏంటి..? అని వివేకానంద నిలదీశారు.ఏరియల్ వ్యూను సిఎం రేవంత్ రెడ్డి రాజకీయాలకు వాడుకుంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి వింతగా ఉంది. వరదలకు రేవంత్‌రెడ్డి హారతి పడుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడానికి వెళ్లిన రేవంత్‌రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై బురదజల్లే ప్రయత్నం చేశారు. ఉస్మానియా పర్యటనలోను కెసిఆర్ రేవంత్ రెడ్డి బురదచల్లారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకు అయినా బిఆర్ఎస్ సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంశంలో కమిషన్ వేసి తోక ముడుచుకుంది. ఫార్ములా ఈ కార్ రేస్‌పై అసెంబ్లీలో చర్చ చేయాలని బిఆర్ ఎస్ డిమాండ్ చేస్తే ప్రభుత్వం పారిపోయింది. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేయకుండా అవకాశం ఇవ్వాలి. అసెంబ్లీలో ప్రభుత్వం బట్టలు విప్పేందుకు బిఆర్ఎస్ సిద్ధంగా ఉంది. యూరియాతో రైతులు, వరదలతో ప్రజలు రోడ్డు మీద ఉన్నారు. ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటాం. ప్రభుత్వానికి కోర్టుల్లో చివాట్లు ఎదురవుతున్నాయి అని వివేకానంద తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఐదుగురు సభ్యులతో కమిటీ

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా పార్టీ అభ్యర్థి ఎంపికపై బిజెపి అధిష్టానం దృష్టిసారించింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఐదుగురు సభ్యులతో కూడిన మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. బిజెపి శాసనసభ పక్ష ఉప నాయకులు పాయల్ శంకర్, పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ కార్యదర్శి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు తదితరులతో కమిటీని ఏర్పాటు చేశారు.

# హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

## సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలం

## మంత్రులను క్షేత్రస్థాయికి పంపించి నష్టాన్ని అంచనా వేయాలి

### బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్న అంశాలను ప్రస్తావించినట్లు బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి శాసనసభ, శాసనమండలి సభ్యుల సమావేశం జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న అనేక అంశాలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించే విషయాలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 420 తప్పుడు హామీలతో పాటు దాదాపు 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన ప్రకటనను పూర్తిగా విస్మరించారని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల అంశం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షకోట్ల అవినీతి జరిగిందని పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు, ఇవన్నీ ప్రజల ను మభ్యపెట్టడానికి మాత్రమే అన్నారు. లక్ష కోట్ల అవినీతి కక్కిస్తా, ఆ డబ్బులతో సంక్షేమ కార్యక్రమాలు చేపడతా నని రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్పటికీ, 2 సంవత్సరాల పాలన గడిచినా ఇప్పటివరకు అవినీతి పరులపై కేసులు నమోదు చేయలేదు. ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదన్నారు. 100 రోజుల్లో హామీలను నెరవేర్చుతాం, 100 రోజుల్లో అవినీతి సొమ్మును రికవరీ చేస్తాం, 100 రోజుల్లో సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి దాదాపు 20 నెలలు గడిచినా ఇప్పటివరకు అవినీతి సొమ్ము బయట పెట్టలేదన్నారు.

ప్రజాసమస్యలను, అభివృద్ధి అంశాలను విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వాన్ని బిజెపి పక్షాన ఖచ్చితంగా నిలదీస్తామన్నారు. మరోవైపు భారీ వర్షాల వల్ల రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించి పంట నష్టం జరిగిందని, ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు కావడంతో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించి హెలికాప్టర్లతోపాటు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సహాయక చర్యల్లో పూర్తిగా విఫలమైందన్నారు. మంత్రులను క్షేత్రస్థాయికి పంపించి నష్టాన్ని అంచనా వేయాలని, తక్షణమే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు. బిజెపి ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీ లతో కూడిన బృందం ఈ విషయాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ అసత్యప్రచారం

### స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు శుక్రవారం కలిశారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ద్వారా వివరించే అవకాశాన్ని బిఆర్ఎస్ ఎల్‌పి కల్పించాలని స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో అసెంబ్లీలో బిఆర్ఎస్ విప్ కెపి వివేకానంద, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ఎల్‌పి కార్యాలయ కార్యదర్శి ఎం రమేష్ కుమార్ రెడ్డి ఉన్నారు అనంతరంఅసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కలిసి సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల దోపిడీ అంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రభుత్వం సోషల్ మీడియాలో లీక్ చేసింది.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాంశేఖర్ బాధ్యతల స్వీకారం



బిఎస్‌పి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఇబ్రాం శేఖర్‌ను సన్మానిస్తున్న నేతలు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే బిఎస్పీ అంతిమ లక్ష్యమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ అథర్‌సింగ్‌రావుతో కలిసి ఆయన అధికారికంగా రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు.

చిన్నరాష్ట్రాల ఏర్పాటుతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బలంగా నమ్మి, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు 36 మంది బిఎస్పీ ఎంపిలతో మద్దతు తెలిపిందని గుర్తుచేశారు. కాన్షీరామ్ బహుజనులకు జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఉత్తరప్రదేశ్‌లో బిఎస్పీని బలమైన రాజకీయ శక్తిగా మార్చి, మాయావతిని నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం అగ్ర వర్ణాలు చేసిన పోరాటంగా అభివర్ణించారు. ఇప్పుడు తెలంగాణ సంపద ఎక్కువ మొత్తం అగ్రకుల చేతుల్లోనే కేంద్రీకృతమైందని విమర్శించారు. ఆధిపత్య పాలకులు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు బహుజనుల బతుకులు మార్చవన్న ఆయన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడి, రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని సాధించాలన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

## కామారెడ్డి వరద బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సాయమందించాలి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గత మూడు, నాలుగు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలోని వరద బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సాయమందించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాలను సిపిఎం రాష్ట్ర బృందం శుక్రవారం సందర్శించింది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, ఆర్ వెంకట్రాములు, శోభన్ నాయక్‌లు ముంపు ప్రాంతాలను పర్యటించారు. సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అదే సందర్భంలో అక్క డికి వచ్చిన కలెక్టర్‌ను నిలదీశారు. కనీసం ప్రజలకు త్రాగడానికి మంచి నీళ్లు, ఆహారం, కరెంటు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ను కోరారు. వరదలో కొట్టుకొచ్చిన రాళ్లు, చెత్తాచెదారం ఇంట్లో చేరి బురదమయం అయ్యిందన్నారు. ఇంట్లోకి పాములు కూడా వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. కామారెడ్డి పట్టణంలో వరదను అంచనా వేయడంలో అధికారులు విఫలమయ్యారని జాన్‌వెస్లీ విమర్శించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణంగా భోజన సౌకర్యాలు, నీటి సౌకర్యాలు కల్పించి.. వారికి నష్టపరిహారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి, జిల్లావ్యాప్తంగా కూడా వరదల వల్ల అనేకగ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు లేక త్రాగునీరు లేక ఎటు వెళ్లలేని పరిస్థితిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జాన్ వెస్లీ అన్నారు.



శుక్రవారం సచివాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో మళ్లీ చట్టం చేయండి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై శనివారం నుండి జరిగే అసెంబ్లీలో మరోసారి చట్టం చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సచివాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఈసారి చట్టం చేస్తే తప్పనిసరిగా గవర్నర్ పాస్ చేస్తారు. జిఒ తీసి ఎన్నికలు జరపవచ్చు. మంత్రివర్గ కమిటీ చేసిన మూడు ప్రతిపాదనలో ఒకటి జిఒ తీసి ఎన్నికలు జరపాలని చేసిన సిఫార్సు పూర్తిగా సమర్థిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో 42 శాతం పెట్టడానికి ఇష్టంలేక ప్రభుత్వం అనేక డైవర్షన్ పాలిటిక్స్ ఆడుతుందన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్లు పెంచడానికి ఇష్టంలేక కేంద్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. గవర్నర్ చేత ఆర్డినెన్స్ ఆమోదింపచేసి జిఒ జారీ చేయాలి. లేదా అసెంబ్లీలో మరోసారి బీసీ బిల్లు పాస్ చేసి గవర్నర్‌కు పంపితే ఆటోమేటిక్‌గా పాస్ చేస్తారని ఆర్.కృష్ణయ్య అన్నారు. చివరి అస్త్రంగా 30వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశంలో చట్టం చేయాలనీ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిఎస్ పదవీకాలం పొడిగింపుపై జెఎసి నేతల హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామకృష్ణారావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సిఎస్‌ని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్, సచివాలయం అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ తదితరులు ముఖ్య కార్యదర్శిని కలిసి అభినందనలు తెలియజేశారు.అధికార వ్యవస్థకు మార్గనిర్దేశకులుగా వ్యవహరిస్తూ, పాలనాపరమైన నైపుణ్యంతో రాష్ట్ర అభివృద్ధికి సిఎస్ రామకృష్ణారావు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. పదవీకాలం పొడిగింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# బిసిలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలి

## పార్టీపరమైనవి వద్దు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలని.. పార్టీపరమైన రిజర్వేషన్ వద్దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా బిసిలకు 42 శాతం కేటాయిస్తామంటే ఊరుకునేది లేదని.. పార్టీపరంగా టికెట్లు ఇచ్చే దానికి అయితే 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎందుకు ఆపినట్టని ప్రశ్నించారు. శనివారం జరిగే క్యాబినెట్ సమావేశంలో చట్టబద్ధంగా బిసిలకు రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రి మండలి మొత్తం రాష్ట్ర గవర్నర్‌ని కలిసి బిసి రిజర్వేషన్లపై వత్తిడి పెంచాలని.. మంత్రివర్గ ఉప సంఘం కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం బిసిలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని.. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడానికి అసెంబ్లీ సమావేశాల్లో బిసి రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేయాలన్నారు. బిసి రిజర్వేషన్లపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలు, బిసి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు న్యాయపోరాటం.. మరొకవైపు రాజకీయ పోరాటం చేయాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. బిసి రిజర్వేషన్ల పెంపుపై చట్టబద్ధంగా సాధ్యం కాకపోతే.. చివరి అవకాశంగా మాత్రమే పార్టీ పరంగా బిసిలకు టికెట్లు కేటాయింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచకపోతే బిసి కులగణనకు అర్థం లేదన్నారు. దేశంలో రోల్ మోడల్ అని చెప్పి .. ఇప్పుడు తీరా పార్టీ పరంగా టికెట్లు ఇస్తామంటే, ఇది ఓల్డ్ మోడల్ అవుతుందన్నారు. బీహార్ లో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావాలంటే ..తెలంగాణలో బిసి రిజర్వేషన్లను పెంచి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తేనే బీహార్‌లో బిసిలు కాంగ్రెస్‌ను విశ్వసిస్తారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బిజెపి బిసిలకు చేస్తున్న మోసంపై దేశవ్యాప్తంగా పోరాడడానికి కాంగ్రెస్ పార్టీ బిసిలతో కలిసి రావాలన్నారు. నేటి జరిగనున్న అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ సమయాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

29-08pg10 ONG 12_29-08pg10.qxd 8/29/2025 11:07 PM Page 1



# మాంచెస్టర్ ఒరిజినల్స్ అద్భుత విజయం



**న్యూఢిల్లీ:** ది హండ్రెడ్ మెన్స్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్‌కు చెందిన నార్తర్న్ సూపర్ చార్జర్స్‌కు షాక్ తగిలింది. ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ది హండ్రెడ్ లీగ్‌లో సూపర్ జెయింట్స్ గ్రూప్‌కు చెందిన మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టు అద్భుతమైన విజయం సాధించింది. ఈ సీజన్‌లో 8 మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టుకు ఇది మూడవ విజయం మాత్రమే. 30వ లీగ్ మ్యాచ్‌లో సూపర్ చార్జర్స్‌పై మాంచెస్టర్ 6 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

## ది హండ్రెడ్ మెన్స్ లీగ్‌లో సూపర్‌చార్జర్స్ ఓటమి

దీనికి కారణం వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ జోస్ బట్లర్, న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్రల అద్భుతమైన పార్ట్‌నర్‌షిప్. వీరిద్దరూ కేవలం 48 బంతుల్లోనే మ్యాచ్‌ను తిప్పేశారు. 140 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన మాంచెస్టర్‌కు శుభారంభం దక్కలేదు. కేవలం 31 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో జోస్ బట్లర్, రచిన్‌రవీంద్రలుకలిసి మూడో వికెట్‌కు 48 బంతుల్లో 99 పరుగుల మెరుపు భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ మ్యాచ్‌లో బట్లర్ కేవలం 37 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 70 పరుగులు చేసి జట్టు విజయాన్ని సులభం చేశాడు. రచిన్ రవీంద్ర 23 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 47 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ ఫిల్ సాల్ట్ కేవలం 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. చివరికి మాంచెస్టర్ 16 బంతులు మిగిలి ఉండగానే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సూపర్‌చార్జర్స్ బౌలర్లలో జాకబ్ డఫీ, రషీద్ ఖాన్, టామ్ లాడ్జ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక బ్యాటింగ్ చేసిన నార్తర్న్ సూపర్‌చార్జర్స్ కూడా ఆరంభంలో తడబడింది.

73 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమ యంలో డేవిడ్ మిల్లర్ (30), సమిత్ పటేల్ (42) ఆరో వికెట్‌కు 27 బంతుల్లో 59పరుగులు జోడించి జట్టు స్కోరును గౌరవప్రదమైన స్థితికి చేర్చారు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ 20పరుగులు మాత్రమే చేయ గలిగాడు. చివరికి సూపర్‌చార్జర్స్ నిర్ణీత 100 బంతుల్లో 8 వికెట్లకు 139 పరుగులు చేసింది. మాంచెస్టర్ బౌలర్లలో టామ్ ఆస్పిన్‌వాల్ 3 వికెట్లు పడగొట్టగా, జేమ్స్ ఆండర్సన్, జోష్ టంగ్యూ చెరో 2 వికెట్లు తీసుకున్నారు. ఈమ్యాచ్‌లో ఓడిపోయి నప్పటికీ సూపర్‌చార్జర్స్ 8 మ్యాచ్‌లలో 5 గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలోఉంది. మాంచెస్టర్ ఒరిజినల్స్ ఈ విజయంతో ఆరో స్థానానికి చేరుకుంది.



## ఆసియా కప్ హాకీలో.. భారత్ గెలుపు

### 4-3 తేడాతో చైనా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ హాకీలో భారత్ చైనాపై 4-3 తేడాతో విజయం సాధించింది. మూడు పాయింట్లతో తమ ప్రచారాన్ని ప్రారంభించిన భారత పురుషుల హాకీ జట్టు శుక్రవారం చైనాపై హ్యాట్రిక్ సాధించింది. భారత జట్టు తరఫున కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (20 నిముషం, 33 నిముషం, 47 నిముషం) అద్భుతమైన ప్రదర్శన చేసి హ్యాట్రిక్ సాధించాడు. జుగ్‌రాజ్ సింగ్ (18) స్కోరు షీట్‌లోకి ఎక్కిన మరో భారత ఆటగాడు కాగా, చైనా జట్టుకు షిహావో డు (12), బెన్‌హాయ్ చెన్ (35), మరియు జీషెంగ్ గావో (41) గోల్స్ చేశారు. చివరికి చైనా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నారు. తరువాత షిహావో డు (12) ద్వారా గోల్‌ను గోల్‌గా మార్చడంతో గోల్ సాధించారు. భారత్ మొదటి క్వార్టర్‌ను ఆధిక్యంలో ముగించింది. అయితే, చైనా 1-0తో ఆధిక్యంలోఉంది. రెండవ క్వార్టర్‌ను భారత్ దూకుడుగా ప్రారంభించి చైనాపై ఒత్తిడి పెంచడంలో రాణించింది. మూడు 9నిమిషాల వ్యవధిలో, భారతదేశం పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. మరియు జుగ్‌రాజ్ సింగ్ (18) దానిని గోల్‌గా చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. కొద్దిసేపటికే, భారత్‌కు మరో పెనాల్టీ కార్నర్ లభించింది, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (20) గోల్ చేసి స్కోరును 2-1తో సమం చేశాడు. హాఫ్ టైం బ్రేక్ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (33) క్వార్టర్‌లోని మొదటి పెనాల్టీ కార్నర్‌ద్వారా 3-1తో స్కోరును సాధించాడు. చైనా స్పందించింది మూడవ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. మరియు బెన్‌హై చెన్(35) గోల్‌గా మార్చుకుని 3-2తో స్కోరును సాధించింది. ఆట ముగియడానికి 20 నిమిషాలు మిగిలిఉండగా, చైనా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. క్వార్టర్ ముగిసేసమయానికి, 2 జట్లు 3-3తో సమంగా ఉన్నాయి. అయితే హర్మన్‌ప్రీత్ సింగ్ (47) ధైర్యంగా తన హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు, ఆతిథ్య జట్టుకు 4-3 ఆధిక్యాన్ని అందించాడు.

## ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో.. ముగిసిన ధ్రువ్-తనీషా ప్రచారం



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ధ్రువ్-తనీషా ప్రచారం క్వార్టర్ ఫైనల్స్‌లో ముగిసింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో శుక్రవారం ఇక్కడ మలేషియా ద్వయం చెన్ టాంగ్ జీ-తో ఈ వీ చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయింది. ధ్రువ్-తనీషా మలేషియన్లతో జరిగిన మ్యాచ్‌లో 15-21, 13-21 తేడాతో పరాజయం చెందారు. తొలి రౌండ్‌లో బై పొందిన 16వ సీడ్ భారత ద్వయం, ఐరిష్ ద్వయం జాషువా మాగీ- మోయా ర్యాన్‌పై విజయంతో తమ బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత వారు ఐదవ సీడ్ టాంగ్ చున్ మాన్ మరియు చైనాలోని హాంకాంగ్‌కు చెందిన త్సే యింగ్ సూట్‌పై ఓటమి పాలయ్యారు. ప్రారంభ గేమ్‌లో ఓడిపోయిన తర్వాత వెనుకబడిన భారత జోడీ 19-21, 21-12, 21-15 తేడాతో టైను ముగించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.

కానీ మలేషియన్లను ఓడించిన తర్వాత చివరి 16 దశలో తమ ప్రచారం ముగించింది. మరోవైపు, పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌చిరాగ్ జంట మలేషియా రెండో సీడ్ ఆరోన్ చియా సోహ్ వూయియిక్‌తో తలపడనుంది. అంతకు ముందు జరిగిన మ్యాచ్‌లో భారత పురుషుల జంట ఆరో సీడ్ వాంగ్ చాంగ్/లియాంగ్ వీ కెంగ్‌పై 19-21, 21-15, 21-17 తేడాతో విజయం సాధించి, చైనాతో వరుసగా నాలుగు పరాజయాలను ఎదుర్కొని క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్

# అంకుర్‌కు స్వర్ణం



**న్యూఢిల్లీ**: ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ డబుల్ ట్రాప్‌లో కొత్త కాంటినెంటల్ రికార్డుతో అంకుర్ మిట్టల్ స్వర్ణం సాధించాడు. శుక్రవారం కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో మాజీ ప్రపంచ నంబర్ 1, 2018 చాంగ్‌వాన్ ప్రపంచ ఛాంపియన్ అంకుర్ మిట్టల్ కొత్త ఆసియా ఛాంపియన్‌షిప్ రికార్డును సృష్టించాడు. ఈ స్వర్ణంతో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 52 స్వర్ణాలు, 26 రజతాలు, 25 కాంస్య పతకాలతో భారత్ మొత్తం 103కి చేరింది. డబుల్ ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో భాను ప్రతాప్ సింగ్ మరియు హర్షవర్ధన్ కవియాతో కలిసి అంకుర్ మిట్టల్ జట్టు కాంస్యం గెలుచుకున్నాడు. అంకుర్ 107 హిట్‌లతో నాలుగు రౌండ్లలో 30 చొప్పున ఆధిక్యంలో నిలిచి 26, 28, 26, మరియు 27 స్కోర్‌లతో బంగారు పతకాన్ని సాధించాడు. కజకిస్తాన్‌కు చెందిన స్థానిక షూటర్ ఆర్టియోమ్ చికులాయేవ్ 98 పాయింట్లతో రజతం గెలుచుకోగా, కువైట్‌కు చెందిన అహ్మద్ అలఫాసి షూట్ ఆఫ్‌లో 96 మరియు +2 పాయింట్లతో కాంస్యం సాధించాడు. డబుల్ ట్రాప్ జూనియర్ విభాగంలో, హాతీమ్ ఖాన్ మొహమ్మద్ 89 హిట్స్‌తో రజతం గెలుచుకోగా, మానవ్‌రాజ్‌సిన్హ్ చుడాసమా 87 హిట్స్‌తో కాంస్యం సాధించాడు. వారిద్దరూ వినయ్ ప్రతాప్ సింగ్ చంద్రవత్ (81)తో కలిసి ఈ ఈవెంట్‌లో టీమ్ స్వర్ణం గెలుచుకున్నారు. డబుల్ ట్రాప్ మహిళల విభాగంలో అనుష్క సింగ్ భాటి (93), రాజ్‌కువర్ ప్రణిల్ ఇంగ్లే (89), మరియు యేషాయ హాఫీజ్ కాంట్రాక్టర్ (87) వరుసగా స్వర్ణం, రజతం మరియు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ ఈవెంట్‌లో ఈ ముగ్గురూ టీమ్ స్వర్ణం కూడా గెలుచుకున్నారు.

## ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో సింధు పరాజయం



**న్యూఢిల్లీ:** ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025లో వార్దానీ చేతిలో పివి సింధు పరాజయం పాలైంది. దీంతో భారత పతక ఆశలు సాత్విక్‌చిరాగ్‌పై ఆధారపడి ఉన్నాయి. శుక్రవారం ఇండోనేషియా 9వ సీడ్ పుత్రి కుసుమ వార్దానీ చేతిలో క్వార్టర్ ఫైనల్ ఓటమితో చారిత్రాత్మక ఆరో బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాన్ని సాధించాలనే సింధు ఆశలు ముగిశాయి. రౌండ్ ఆఫ్ 16 పోరులో ప్రపంచ నంబర్ 2, చైనాకు చెందిన వాంగ్ ఝీ యినిపై ఆధిపత్యం సాధించిన సింధు ఒక గంటా నాలుగు నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో వర్దానీ చేతిలో 14-21, 21-13, 16-21 తేడాతో ఓడిపోయింది. ఆట మధ్యలో ఆట విరామ సమయానికి 117 ఆధిక్యంలోకి వెళ్లేందుకు స్కోరు 6-6తో సమమైన తర్వాత వార్దానీ విరమించుకోవడంతో సింధు ఆటను ప్రారంభించినా 21-14తో వెనుకబడింది. అయితే, రెండవ గేమ్‌లో 4-3తో ఆధిక్యంలో ఉన్న తర్వాత, సింధు వరుసగా ఆరు పాయింట్లు సాధించి నియంత్రణ సాధించింది. వార్దానీ మూడు పాయింట్లు వెనక్కి తీసుకోగలిగినా కానీ సింధు తన ఆధిపత్యాన్ని కొనసాగించి విరామంవరకు 11-6 ఆధిక్యంతో కొనసాగింది. నిర్ణయాత్మక గేమ్‌లో వార్దానీ ముందంజలో నిలిచినా 17-16 వద్ద, ఇండోనేషియా క్రీడాకారిణి నాలుగు వరుస పాయింట్లు సాధించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది.



## స్టాక్ సూచీలపై అమ్మకాల ఒత్తిడి

### నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి,ఆ గస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, ట్యారిఫ్ కలవరం సూచీల సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. శుక్రవారం ట్రేడింగ్‌లోకూడా మార్కెట్లు ఊగిసలాడుతూ చివరకు నష్టాలతోనే ముగిసాయి. సెన్సెక్స్ 80 వేల మార్కును నష్టపోయింది. నిఫ్టీ 24,500 దిగువకు పడిపోయింది. సెన్సెక్స్ 80,010 వద్ద లాభాలతో ప్రారంభం అయి ఒకదశలో 80,300కి కూడా వెళ్లింది. అయితే ఆజోరుకొనసాగలేదు.

దిగ్గజ రంగాల షేర్లలో అమ్మకాల సూచీలు ఒత్తిడిపెరిగింది. దీనితో 79,741.76 పాయింట్ల వద్ద సెన్సెక్స్ ట్రేడింగ్ నిలిపివేసింది. 270.92 పాయింట్లనష్టంతో 79,809.65 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 74.005 పాయింట్లు తగ్గి 24,426.85వద్ద స్థిరపడింది.నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఐటిసి, భెల్, ట్రెంట్ ఏసియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. మహీంద్ర అండ్ మహీంద్ర ఇన్ఫో సిస్, అపోలో హాస్పిటల్స్, ఆదాని ఎంటర్‌ప్రైజెస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఇక భారత్ రూపాయి సుంకాల భారంతో భారీగా పతనం అయింది. 88 మార్క్‌దాటి మరీక్షీణించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 61 పైసలు క్షీణించి 88.19 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రూపాయి విలువలు 3శాతం పడిపోయాయి.

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా ఉర్జిత్‌పటేల్!



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ డాక్టర్ ఉర్జిత్ పటేల్ అంతర్జాతీయ స్థాయిలో మరో కీలక పదవికి నామినేట్ అయ్యారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆయన నియమితులయ్యారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో ఈ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల్లో భారత్ వాణిని మరింత బలంగా వినిపించేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

ఈ నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ (ఎసిసి) ఆమోదం తెలిపినట్లు సిబ్బంది, శిక్షణ విభాగం (డిఒపిటీ) అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఉర్జిత్ పటేల్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఉర్జిత్ పటేల్‌కు ఐఎంఎఫ్‌తో పనిచేసిన అనుభవం ఉంది. 1992లో ఆయన న్యూఢిల్లీలో ఐఎంఎఫ్ డిప్యూటీ రెసిడెంట్ రిప్రజెంటేటివ్‌గా పనిచేశారు. ఆ తర్వాత ఆర్‌బీఐలో డిప్యూటీ గవర్నర్‌గా సేవలు అందించి, 2016లో 24వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలో ద్రవ్య విధానం, ఆర్థిక పరిశోధన, గణాంకాలు, సమాచార నిర్వహణ వంటి కీలక విభాగాలను పర్యవేక్షించారు.

భారతదేశంలో ద్రవ్యోల్బణాన్ని లక్ష్యంగా చేసుకునే విధాన రూపకల్పనలో ఉర్జిత్ పటేల్ కీలక పాత్ర పోషించారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు కన్సల్టెంట్‌గా కూడా పనిచేశారు. ప్రభుత్వ పదవులతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐడీఎఫ్‌సీ, ఎంసీఎక్స్ వంటి ప్రైవేట్ సంస్థల్లోనూ ఉన్నత హోదాల్లో పనిచేశారు. ప్రతిష్ఠాత్మక యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పట్టా పొందారు.

## ఆల్‌టైమ్ కనిష్టానికి భారత్ రూపాయి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భారతదేశ ఆర్థిక వృద్ధి, కార్పొరేట్ ఆదాయాలపై 50 శాతం అమెరికా సుంకాల ప్రభావంపై ఉద్రిక్తత మధ్య భారత రూపాయి యూఎస్ డాలర్‌తో పోలిస్తే 87.97కి పడిపోయింది. ఇది ఆల్‌టైమ్ కనిష్టం. ఈ వారం నుండి అమలు చేయనున్న కొత్త సుంకాల కారణంగా భారత కరెన్సీ ఒత్తిడిలో ఉంది. అయితే ఫిబ్రవరిలో గత స్థాయికంటేఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 87.9563 ను అధిగమించి, డాలర్‌తో పోలిస్తే కరెన్సీ 0.4 శాతం తగ్గి 87.9763 కు చేరుకుంది. ఈ సంవత్సరం స్థానిక ఈక్విటీల నుండి నిరంతరం విదేశీ ఉపసంహరణల కారణంగా రూపాయి ఆసియాలో అత్యంత చెత్త పనితీరు కనబరిచిన కరెన్సీగా నిలిచింది. వస్త్రాలు, పాదరక్షలు, ఆభరణాలు వంటి ఎగుమతి ఆధారిత పరిశ్రమలను లక్ష్యంగా చేసుకుని యూఎస్ సుంకాలను ప్రధానంగా పెంచారు. అయితే అమెరికా సుంకాలను తట్టుకొని నిలబడుతూ తమ రైతుల, వ్యాపారాలను రక్షించుకుంటామని ఇప్పటికే ప్రధాని మోడీ ప్రకటించారు. కాగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతోనే భారత్‌పై భారీ సుంకాలు విధించినట్లు అమెరికా చెబుతోంది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేయడం ఆపితేనే సుంకాలు తొలగిస్తామని ఇప్పటికే ట్రంప్ భారత్‌ను హెచ్చరించారు. ట్రంప్ వార్నింగ్‌ను ఏ మాత్రం లెక్కచేయని ప్రధాని మోదీ, రష్యాతో వాణిజ్యం కొనసాగుతుందని ప్రకటించారు. మరి ఈ క్రమంలో రుపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోయింది.

## సెప్టెంబరులో బ్యాంకు సెలవులు ఇవే!

**ముంబయి, ఆగస్టు 29:** బ్యాంకు పనుల కోసం తరచూ బ్రాంచీలకు వెళ్లేవారికి ఇది ముఖ్య గమనిక. సెప్టెంబర్ నెలలో దేశవ్యాప్తంగా బ్యాంకులకు భారీగా సెలవులు రానున్నాయి. పండుగలు, వారాంతాలతో కలిపి మొత్తం 14 రోజుల పాటు వివిధ రాష్ట్రాల్లో బ్యాంకులు మూసి ఉండనున్నాయి. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన సెలవుల క్యాలెండర్‌లో వెల్లడించింది. అయితే, ఈ సెలవులన్నీ అన్ని రాష్ట్రాలకు వర్తించవు. సెప్టెంబర్ నెలలో పండుగలు, ఇతర ప్రత్యేక రోజుల కారణంగా మొత్తం 9 రోజులను ఆర్బీఐ సెలవులుగా ప్రకటించింది. వీటికి అదనంగా ఐదు వారాంతపు సెలవులు (ఆదివారాలు, రెండు, నాలుగో శనివారాలు) ఉన్నాయి. దీంతో మొత్తం సెలవుల సంఖ్య 14కు చేరింది. ఈ సెలవులు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటాయి. కేరళలో ఓనం పండుగకు ఇచ్చే సెలవు ఇతర రాష్ట్రాల్లో ఉండదు. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సెప్టెంబర్ 5న (శుక్రవారం) మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా బ్యాంకులకు సెలవు ప్రకటించారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో కర్మ పూజ (జార్ఖండ్), ఇంద్రజాత్ర (సిక్కిం), నవరాత్రి స్థాపన (రాజస్థాన్), దుర్గా పూజ (బెంగాల్, అసోం, త్రిపుర) వంటి పండుగల సందర్భంగా బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. వారాంతపు సెలవులు ఇవే సెప్టెంబర్ 7, 14, 21, 28 తేదీల్లో ఆదివారాలు. సెప్టెంబర్ 13 (రెండో శనివారం), సెప్టెంబర్ 27 (నాలుగో శనివారం). బ్యాంకు శాఖలు మూసి ఉన్నప్పటికీ ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు యథావిధిగా 24 గంటలూ అందుబాటులో ఉంటాయి.

## వచ్చే యేడాదే జియో ఐపిఒ

వాణిజ్యం

### ఎజిఎంలో ముకేష్ అంబానీ వెల్లడి




**ముంబయి, ఆగస్టు 29:** జియో పబ్లిక్ ష్యూ 2026 తొలి అర్థభాగంలో రానున్నట్లు ఆ కంపెనీ ఛైర్మన్ ముకేష్ అంబానీ వెల్లడించారు. ఈ మేరకు 48వ వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం)లో శుక్రవారం ప్రకటించారు. రిలయన్స్ జియో 500 మిలియన్ల వినియోగదారుల మైలురాయిని దాటిందని తెలిపారు. రిలయన్స్ గత 3 సంవత్సరాలలో రూ. 5.6 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టిందని చెప్పారు. వార్షిక ఆదాయంలో 125 బిలియన్లను దాటిన భారతదేశంలో మొట్టమొదటి సంస్థగా అవతరించిందని పేర్కొన్నారు. జియో ఐపిఒ దాఖలు చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయ్. ఈ విషయాన్ని ప్రకటించడం నాకు గర్వకారణం. 2026 మొదటి అర్థభాగం నాటికి జియోను స్టాక్‌మార్కెట్లో లిస్ట్ చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. గ్లోబల్ కాంపిటీటర్స్‌కు మించిన విలువను మన జియో సృష్టించగలదని నేను మీకు హామీ ఇస్తున్నానని ముకేష్ అంబాని భరోసా ఇచ్చారు. ఎజిఎంలో ముకేష్ అంబానీ జియో భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించారు. జియో భవిష్యత్ కోసం గొప్ప ఆశయాలతో కూడిన ప్రణాళికలు ఉన్నాయి. ఇవి ఐదు హామీలపై ఆధారపడి ఉన్నాయి. అవి ఏమిటంటే, 1. జియో ప్రతి భారతీయుడిని మొబైల్, హోమ్ బ్రాడ్‌బ్యాండ్‌తో కనెక్ట్ చేస్తుంది. జియో ప్రతి భారతీయ గృహాన్ని జియో స్మార్ట్ హోమ్, జియో టీవీ ప్లస్, జియో టీవీ ఓఎస్, సీమ్‌లెస్ ఆటోమేషన్ లాంటి డిజిటల్ సేవలతో శక్తిమంతం చేస్తుంది.

జియో ప్రతి భారతీయ వ్యాపారాన్ని డిజిటలైజ్ చేస్తుంది. సరళమైన, సురక్షితమైన, స్కేలబుల్ ప్లాట్ ఫామ్‌లతో ఇండియన్ బిజినెస్‌లను అనుసంధానం చేస్తుంది. జియో భారత్‌లో ఎఐ విప్లవాన్ని సృష్టిస్తుంది. మా నినాదం అందరికీ ప్రతిచోటా ఎఐ. జియో తన సొంత టెక్నాలజీతో భారత్ వెలుపల కూడా తన కార్యకలాపాలను నిర్వహిస్తుంది. అంటే ప్రపంచ వ్యాప్తంగా జియో సేవలను విస్తరిస్తుంది. జియో ఇప్పటి వరకు చేసిన ప్రయాణం కంటే, ఇక ముందు పయనించాల్సిన మార్గం మరింత ప్రకాశవంతంగా ఉంటుందని ముకేష్ అంబానీ అన్నారు. జియోకు 500 మిలియన్ల కస్టమర్లు రిలయన్స్ జియో మరో వారంలో 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది.

ఈ సమయంలో జియో కుటుంబం 500 మిలియన్ కస్టవర్లను దాటిందని చెప్పడానికి నేను గర్వపడు తున్నట్లు ముకేష్ అంబానీ అన్నారు. అంతేకాదు భారత్‌లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఆధార్, జియో వంటి ఇనీషియేటివ్‌లతో జియో పునాది వేసిందని ముకేశ్ అంబానీ పేర్కొన్నారు భారత్‌లో ఎక్కడి నుంచైనా ఉచితంగా వాయిస్ కాల్స్ చేసేందుకు జియో వీలు కల్పించింది. కోట్లాది మంది భారతీయులకు మొబైల్ ఫోన్‌లో విడియోలను చూడడం అలవాటుగా మార్చింది. ఆధార్, యూపిఐ లాంటి వాటితో సహా భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్‌కు జియో పునాది వేసింది. భారత డిజిటల్ ఎకో సిస్టమ్‌ను సృష్టించడానికి జియో వీలుకల్పిస్తుంది. 100 కంటే ఎక్కు యూనికార్న్‌లకు మద్దతు ఇస్తూ భారతదేశంలో, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంలో జియో సహాయపడింని ముకేష్ అంబానీ పేర్కొన్నారు.

## రాష్ట్రాల రాబడికి జిఎస్టీ సవరణల గండి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** జిఎస్టీ మండలి ఈసారి నిర్వహించిప సమావేశం అత్యంత కీలకంగా మారనుంది. మంత్రుల బృందం అందించిన సర్వే నివేదికలు ఆమోదించడంతోపాటు రెండే రెండు శ్లాబులుగా నిర్ణయంచి ఆమోదించడం కూడా కీలకమే. అయితే ఈ శ్లాబులవల్ల రాష్ట్రాల ఆదాయాలకు గండిపడుతుందేమోనని కలవరం వ్యక్తం అవుతోంది. కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఇకపై ఉంటాయని ప్రధాని మోడీ ఇప్పటికే ప్రకటించారు. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రతిపాదనను కౌన్సిల్‌కు పంపినట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానం వల్ల రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందేమోనని కొన్ని రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒకవేళ ఆదాయం తగ్గితే, దాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గం ఉండాలని రాష్ట్రాలు కోరుతున్నాయని కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ చెప్పారు. 8నెలల తర్వాత జిఎస్టీ మండలి సమావేశాలు జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం జిఎస్టీ కౌన్సిల్ కనీసం మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలి. కానీ డిసెంబర్ 2024లో జరిగిన చివరి సమావేశం తర్వాత, ఇప్పుడు సుమారు ఎనిమిది నెలల తర్వాత ఈ కొత్త సమావేశం జరుగుతోంది. ప్రస్తుతం రేట్లు సవరించడం వల్ల సిమెంట్‌పై ప్రస్తుతం ఉన్న 28శాతం జిఎస్టీ రేటును 18శాతానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ తగ్గింపు నిర్మాణ రంగానికి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఊతమిస్తుంది. వ్యక్తులు కొనుగోలు చేసే టర్మ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీని పూర్తిగా రద్దుచేసే ప్రతిపాదన కూడా కౌన్సిల్ ా+ముందుకు రానుంది. సెలూన్‌లపై విధించే 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించవచ్చని అంచనా. ఆహార, వస్త్ర వస్తువులన్నింటినీ 5శాతం పన్ను శ్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఇది ఆహార, వస్త్ర పరిశ్రమలలో వర్గీకరణ సమస్యలను తొలగించి, పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps